


website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు : ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
2015 పేజీలు : 40
గోవర్ధన మఠం
శ్రీ శ్రీ శ్రీ నిశ్చలానంద
సరస్వతి జీ స్వామివారు
ద్వారకామఠం
శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద
సరస్వతి స్వాముల వారు
శారదా పీఠం
శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ
స్వాములవారు
జ్యోతిర్మఠ పీఠం
స్వాముల వారు
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON
అందరికీ అందుబాటు ధరలో కేవలం రు. 2/- లకే పౌచ్ ప్యాక్.

# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం

ప.గో. జిల్లా. ఫోన్ : 08816-245341



ది. 27-4-2015 నుండి
6-5-2015 వరకు వార్షిక
బ్రహ్మోత్సవములు జరుగును.

ది. 27-4-2015 అంకురార్పణ
ది. 29-4-2015 కళ్యాణోత్సవము

ది. 2-5-2015

ది. 4-5-2015 రథోత్సవము
ది. 6-5-2015 శ్రీ పుష్పయాగం

దేవాలయము తెరచు సమయములు :
ఉదయం గం॥ 4-30 ని॥ల నుండి మధ్యాహ్నం గం॥ 12-00ల వరకు
సాయంత్రం గం॥ 4-00 ల నుండి రాత్రి గం॥ 8-00 ల వరకు
శనివారం పర్వదినములలో అవసరం వెంబడి తెరచి ఉంచబడును.

# శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం

దేవాదాయ ధర్మాదాయ శాఖ



అగ్రహారం,
ఉండి మండలం, ప.గో. జిల్లా

శ్రీ పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి వారిని దర్శించి తరించండి.
ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ ఏకాదశి మొదలు బహుళ పాడ్యమి వరకు
5 రోజులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగును.



మేనేజర్
మరియు సిబ్బంది

# శ్రీ శ్రీ శ్రీ వీర పేరంటాలు అమ్మవారి దేవస్థానం



దేవాదాయ ధర్మాదాయ శాఖ

గ్రామం, ఉండి మండలం, ప.గో. జిల్లా.

ప్రతి సంవత్సరం ఉగాది నుండి 9 రోజుల పాటు
జాతర మహోత్సవములు అత్యంత వైభవముగా జరుగును.



కార్యనిర్వహణాధికారి
మరియు సిబ్బంది

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.**

---

యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

<u>గమనిక:</u>- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం** పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,



ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.




**<u>గాయత్రి మంత్రం</u>**

ఓం భూర్భువ స్సువ:। ఓం త థ్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్


సంపుటి : 13 (8) ఏప్రెల్ 2015 సంచిక : 1


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| ఏప్రిల్,మే,జూన్‌జులై నెలల సెలవులు, | | |
| పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| హిందూమతాన్ని,బ్రాహ్మణుడ్ని దూషించినా స్పందించేవారేలేరా? | : | 7 |
| రాజకీయ సమాచారం | : | 8,9 |
| ప్రకటన | : | 10 |
| ఆదిశంకరుడు ప్రారంభించిన నాలుగు పీఠాల గురించి . . . | : | 11,12 |
| ఆది శంకరాచార్యులు - ప్రత్యేక వ్యాసం | : | 13,14,15,16 |
| *ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం -* | : | 17,18 |
| వేదమంత్రముల స్వరముల ప్రభావము-బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాధశర్మ | : | 19 |
| *ధారావాహికం:* మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 20 |
| అసలు మీకు అల్లా అంటే తెలుసా? | : | 21 |
| పురాణ మీమాంస- శ్రీకప్పగంన్తుల సుబ్బరామ సోమయాజుల సిద్ధాంతి | : | 22 |
| *ధారావాహికం:* బ్రాహ్మణ ఆణిముత్యాలు-లోకమాన్య తిలక్ | : | 23 |
| *అర్చకులకు ఆంధ్రప్రదేశ్ సర్కారు వరాలు* | : | 24 |
| వార్తలు | : | 25,26 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 27 |
| వార్తలు | : | 28 |
| జ్యోతిర్మార్గదర్శిని- శ్రీఅమరా సురేష్‌కుమార్ | : | 29 |
| హనుమంతుని తోకను ఎందుకు పూజించాలి?- శ్రీలక్కరాజు | : | 30,31 |
| *ధారావాహికం:* విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 32 |
| *ధారావాహికం:*చిన్నారుల పేజి | : | 33 |
| ఏఫ్రిల్ నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37,38 |


**మా పాఠకులకు,చందాదారులకు మరియు ప్రకటనకర్తలకు శంకరజయంతి శుభాకాంక్షలు !**

**- యజ్ఞోపవీతం యాజమాన్యం.**


email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా,సెల్7842691270.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవలెను.

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే 9966250595 కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### మార్చి నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా వెంకటగిరి ఆత్మీములు డా॥ బి.సూర్యనారాయణ, - ముగ్గురిని
మా హిందూపూర్ ఆత్మీయులు శ్రీ వి.యన్.బాబు -ఒకరిని.
మా హైదరాబాద్ ఆత్మీయులు శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ-ఒకరిని.
మాహైదకాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు- ఇద్దరిని.
త్రిపురాంతకం అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు-ముగ్గురిని.
మా కడప ఆత్మీయులు శ్రీకైలాస్‌సాగర్- ఒకరిని.
మా ఖమ్మం ఆత్మీయులు శ్రీ యస్.నరసింహారావు- ఒకరిని.


వధువుల వరుల జాబితా

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

విడుదల య్యింది

**500 మంది అమ్మాయిలు+ 300మంది అబ్బాయిల జాబిత,**

**వివరాలకు: 9966250595.**

**వెల రూ.200/- యం.ఓ లేదా డి.డి లేదా ఆన్‌లైన్‌లో పంపిన కొరియర్‌లో పంపబడును.**


## చేజేతులా చెడ్డ పేరు తెచ్చుకుంటున్నాం



"మనం సరైన దారిలో పయనించడం లేదు, ముస్లిం లంటే ఉగ్రవాదికి ప్రతిరూపమన్న భావన సృష్టించింది మనలోని ఒక వర్గమే. ముస్లిం సమాజం మొత్తానికి చెడ్డ తెస్తూ ఇస్లాం ప్రతిష్టను మంటగలుపుతున్నది ముస్లింలే. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే భావితరానికి చక్కటి విద్యపై మనం దృష్టి సారించాలి. రానున్న 20 ఏళ్లలో తినడానికి తిండి లేకపోయినా సరే, పిల్లలకు చక్కటి విద్యనందిస్తామని ముస్లింలంతా ప్రతినబూనాలి. అప్పుడు, ముస్లింలు, ఇస్లాంపైన దురభిప్రాయాన్ని మార్చుకోక తప్పదన్నది తిరగులేని సత్యం"


– మౌలానా మహమూద్ మదానీ,
"జమైత్ ఉలేమా - ఎ - హింద్" ప్రధాన కార్యదర్శి.

### త్రిపురాంతకం మహాశివరాత్రికి విరాళాలు వసూలు చేసిన వారికి సూచన:-

మాకు డబ్బు పంపి,రసీదు పుస్తకాలు పంపనివారు వెంటనే పంపండి. అలాగే రసీదు బుక్కు పంపి,డబ్బు పంపనివారు వెంటనే డబ్బు పంపగలరు.ఆడిట్‌కు అవసరం.ఇప్పటికీ డబ్బు,రసీదు బుక్కు పంపినవారికి ఏప్రిల్ నెలలోగా స్వామి వారిఫోటో,ప్రసాదం,కుంకుమ, విబూది పంపబడుతుంది. *వివరాలకోసం:* 9440458966కు ఫోన్ చేయవచ్చు.

- యజ్ఞోపవీతం డస్క్

గాయత్రి యంత్రం







# సంపాదకీయం

## ఐలయ్య అనుచిత వ్యాఖ్యలకు యజ్ఞోపవీతం సమాధానం

**భా**రతదేశంలో వాక్స్వాతంత్ర్యం ఎక్కువ. అందుకే ఎవరైనా ఎవరిపైనైనానోరుపారేసుకోవడం చాలా సులభం. విచక్షణారహితంగా మాట్లాడితే తమను పబ్లిక్ గుర్తిస్తారని వారి నమ్మకం.ఐలయ్య తానొక్కడే తెలివిమంతుడ్ననే అహంభావం వుంది. ఐలయ్య ఇలా నోరు పారేసుకోవడం కొత్తకాదు.ఆయనకు ధీటుగా సమాధానం చెప్పే హిందూ నాయకులు,బ్రాహ్మణ నాయకులు ఒకర్లూ ఆయనకు తటస్థపడలేదు. అందుకే ఆయన మరీమరీ పెట్రేగి అగ్రవర్ణాలమీద,బ్రాహ్మణుల మీద విమర్శలు చేస్తున్నారు.

ఐలయ్యగారు దళితుడననే **అహంభావం ఉంది.** ఇపుడు అగ్రవర్ణాలవారికి **అహంకారం లేదు. అదిఏనాడో పోయింది.** అంబేద్కర్‌ను **దళిత నాయకుడని** వారు సంబోధిస్తారు. కానీ మేము **రాజ్యాంగనిర్మాతగా ఆయనకు ఎనలేని గౌరవాన్ని ఇస్తునే వున్నాం.** అంబేద్కర్‌ను చిన్నతనంలోనే అక్కునకు చేర్చుకొన్నది బ్రాహ్మణులే. ఆవిషయాన్ని తెలుసుకుకోండి. అలాగే జేసుదాసు కూడా బ్రాహ్మణుల సంరక్షణలోనే పెరిగారు.సమాజం దేవాలయమని,సమాజంలోని ప్రతిమనిషిలో పరమాత్మ ఉన్నాడని బోధించేవారు బ్రాహ్మణులు. బ్రాహ్మణులు రాజ్యాలు పరిపాలించారు.మంత్రులు,సేనాధిపతులుగా రాజ్యాలను,ప్రజలను సంరక్షించారు. బ్రాహ్మణులు వ్యవసాయం చేసి ఇతరులకంటే రెట్టింపు ఫలసాయం పండించారు.ఇదంతా మేము నోటితో మీమాదిరిగా చెబుతున్నది కాదు.చరిత్ర చెబుతున్నదే తెలుపుతున్నాం.**"అట్టడుగున ఉన్న కులాలవారు పనిచేస్తే, బ్రాహ్మణులు మంత్రాలు,తంత్రాలు అని వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తారని,బ్రాహ్మణులతో పది సంవత్సరాలు చెప్పుల తయారీ,పొలం దున్నడం వంటి అణగారిన వర్గాల పనులు చేయించాలని,అప్పుడే సమాజంలో బుద్దుడు తెలిపిన సమానత్వం వస్తుందని"** ఐలయ్య **"మహాబుద్ద వందనం"**అను కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని పై విధంగా అన్నారు. సామాజిక వేత్త సమాజశ్రేయస్సును ఆకాంక్షించాలి. సమాజంలో అగ్రవర్ణాలవారు అని,అణగారినవారు అని మీరే భాష్యం చెప్పకూడదు.మీరు సమాజంలో చిన్నప్పటినుండి మమేకం అవుతున్నది అగ్రవర్ణాల సహాయ సహకారం లేకుండా జరుగగలదా? అలాగే అగ్రవర్ణాలవారు మీరంటున్న అణగారినవారి సహాయ సహకారంలేక సమాజంలో జీవించగలరా? చెప్పండి.మీరు ఇంత ఉన్నత చదువుకు అగ్రవర్ణాలవారు గానీ,బ్రాహ్మణుల సహకారం లేకుండా మమ్ములను విమ్మించే స్థాయికి ఎదగగలరా?

గతంలో మీరంటున్న అణగారినవారు పూర్వం చదువుకు వారికి వారే దూరంగా ఉండేవారు. వారిని ఎవరూ చదువుకోవద్దు అనలేదు.ఇపుడు చదువుకుంటున్న మీరంటున్న అణగారినవారు చదువుకుంటూ ఉన్నత ఉద్యోగాలకు,ఉన్నతస్థితిని కోరుకుంటున్నారు.ఈరోజు వారిని మీకులవృత్తి చేసుకోమంటే చేసుకుంటారా?కానీ బ్రాహ్మణులు ఇప్పటకీ కులవృత్తిని గౌరవిస్తూ,నాలుగు ముద్దలు నోటిలోకి వెళ్ళకపోయినా చేస్తున్నారు..మీరన్న అణగారినవారు అన్నవారికే నేటి ప్రభుత్వాలు ఓటుబ్యాంకు ద్వారా అంబేద్కర్ నిర్దేశించయిన రిజర్వేషన్ విధానం సమయానికంటే మరో యాభై ఏళ్ళగా కొనసాగబడుతూనేవుంది.బ్రాహ్మణులు మంత్రాలు,తంత్రాలు అని చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని మీరు అన్నారు.ఈరోజు బ్రాహ్మణులకంటే ఎక్కువమంది అన్యకులస్థులు, అన్య మతస్థులు మంత్ర,తంత్రాలమీద దండుకుంటున్నారు.మీరన్న **మరో విషయం మీరు మీకులవృత్తిని నీచవృత్తిఅని భావిస్తున్నారు.కానీ మేము మీరన్నట్లు చెప్పుల తయారీ,పొలందున్నడం వంటివి మేమే చేస్తే ఆ వృత్తిచేసేవారికి ఆవృత్తే మిగలదు. బ్రాహ్మణుడు చిత్తశుద్ధి,ఏకాగ్రత,విశ్వాసంతో తన సామర్థ్యాన్ని చూపుతారు. అపుడు మిగతావారు ఆవృత్తుల్లో రాణించలేరు గమనించండి ఐలయ్యగారు.అపుడు భంగపడేది మీరే సుమా!**



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham@gmail.com

# మార్చి ,ఏప్రెల్,మే,జూన్,జులై నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

## ఏప్రిల్‌నెల పండుగలు-సెలవులు

3 గుడ్‌ఫ్రైడే
4 మహాచైత్రీ, ఇంద్రపూజ, చంద్రగ్రహణం
5 యీష్టరు దినము
14 మేష సంక్రమణము ప 3.27, సౌరవత్సరాది
15 మతత్రయ ఏకాదశీ
17 మాసశివరాత్రి,
18 సర్వ అమావాస్య
20 చంద్రదర్శనం
21 పరశురామజయంతి, అక్షయతృతీయ, సింహాచల చందనోత్సవము రజ్జబ్‌నెల ప్రా॥
23 శ్రీశంకరాచార్య జయంతి
28 వాసవీ జయంతి
29సర్వ ఏకాదశి, అన్నవరం, కాళ్ళ కూరు, అన్నపరప్పాడు, అత్తిలి, స్వామివార్ల కళ్యాణం.

## మే-2015

1 మేడే, శ్రీనృసింహ ద్వాదశి
3 బుద్ధ పూర్ణిమ
4 వ్యాస పూర్ణిమ
7 సంకటహర చతుర్థి
11 కృత్తిక కార్తె, నిజ కార్తరీ
13 హనుమజ్జయంతి
16 మాస శివరాత్రి, శని త్రయోదశి
19 బుద్ధ జయంతి
25 రోహిణీ కార్తె
29 నిర్జల ఏకాదశి, కార్తరీ త్యాగము
30 కూర్మ ద్వాదశి.

## జూన్ పండుగలు

1. ఏరువాక పూర్ణిమ, వటసావిత్రి వ్రతం
6. సంకటహర చతుర్థి
8. మృగశిర కార్తె
14. మాస శివరాత్రి
15. మిథున సంక్రమణం
17. అధిక ఆషాఢం
18. రంజాన్ నెల ప్రారంభం
22. ఆరుద్ర కార్తె
28. మతత్రయ ఏకాదశి

## జూలై నెల పండుగలు

1.కుసుమహార జయంతి
5.సంకటహర చతుర్థి
6.పునర్వసు కార్తె
14.మాసశివరాత్రి, గోదావరీ నది పుష్కర ప్రారంభం
17.దక్షిణాయనం ప్రారంభం, నిజ ఆషాఢ మాసము
18.రంజాన్, పూరీజగన్నాథ రథోత్సవం
20.పుష్యమి కార్తె
21.స్కంధపంచమి
23.బాలగంగాధర తిలక్ జయంతి
25.గోదావరి పుష్కరములు పూర్తి
27.తొలిఏకాదశి, చాతుర్మాస్య ప్రారంభం
31.గురుపూర్ణిమ

## ఎప్రిల్ నెల:2015శుభముహూర్తాలు

6 సోమ బ విదియ స్వాతి డోలారోహణ క్రయవిక్రయాదీనాం మిథునం రాజా ఉ 10.59 (సవాంశ)
7 మంగళ తదియ అనూరాధ గృహారంభ ప్రవేశాదీనాం కుంభో ర తె.4.22
8 బుధ చవితి అనూరాధ డోలారోహణ క్రయవిక్రయాదీవాం సింహో ర ప 3.53
10 శుక్రషష్టి మూల డోలారోహణ ఉపనయన వివాహ క్రయవిక్రయాదీనాం మిథునం (నవాంశ ఉ10.16) సింహో రప 3.45 డోలారోహణస్య
11 శని సప్తమి ఉ.షా గృహప్రవేశస్య కుంభోర తె 4.06
12 ఆది అష్టమి ఉ.షా డోలారోహణస్య సింహో మతాం ర సా 3.36 శ్రవణం గృహారంభ ప్రవేశాదీనాం కుంభో నమ:తె4.02 (రి:ఫ చంద్ర:)
21 మంగళ శు తదియ రోహిణి (వివాహస్య) కుంభో ర తె 3.26
22 బుధ చవితి రోహిణి అన్నన్రపాశనోపనయ నాక్షరస్వీకార వివాహ క్రవిక్రయాదీనాం మిథునం చోర: ఉ 10.48 (రి:ఫ చంద్ర)
మృగశిర డోలారోహణ క్రవిక్రయాదీనాం సింహో ర ప 2.56 వివాహస్య మకరో ర రా 1.03 వివాహగృహారంభప్రేశాదీనాం కుంభో వసు: రా 3.22
24 శుక్ర షష్టి అర్ద్ర అశ్వలాయనోపనయనస్య మిథునం ర ఉ 10.40 (దు.స్పర్శ) పునర్వసు గృహారంభస్య కుంభో ర తె 3.13
25 శని సప్తమి పునర్వసు అన్న రపాశనోపనయనన నాక్షర స్వీకార క్రయవిక్రయ గృహారంభాదీనాం మిథునం మతాం ర ఉ 10.35 డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.33 సింహో వసు: ప 2.43
26 ఆది అష్టమి పుష్యమి డోలారోహణ క్రయవిక్రయాదీనాం కర్కాటకో ర ప 11.28
29 బుధ ఏకాదశి ఉ.ఫ.వివాహ గృహారంభవ్రేశాదీనాం కుంభో రాజా రా 2.37 (7 చంద్ర:)

## మేనెల శుభముహూర్తాలు:

మే 1 శుక్రవారం వైశాఖ శుద్ధ త్రయోదశి, హస్త నక్షత్రం, కర్కాటక ట్నం ఉ.11.45 నిముషములకు వివాహం, నూతన క్రయ విక్రయములకు.
మే 3 ఆదివారం వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రం,కరాటక ట్నం, మ.11.48 నిముషములకు డోలారోహణం, క్రయ విక్రయాదులు, విద్యారంభం, హస్త నక్షత్రం, మకరలగ్నం, తె.4.07 ని॥లకు గృహప్రవేశము
మే 4 సోమవారం వైశాఖ బహుళ పాడ్యమి, విశాఖ నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.10 ని॥లకు డోలారోహణం, క్రవిక్రయాదులకు. విద్యారంభం
మే 6 బుధవారం వైశాఖ బహుళ తదియ, అనూరాధ నక్షత్రం, కర్కాట లగ్నం ఉ.10.46 ని॥లకు అన్నప్రాశన, ఉవయనం, వివాహం
మే 8 శుక్రవారం వైశాఖ బహుళ పంచమి, మూలా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ10.51 ని॥లకు అన్నప్రాశనక్రయ, విక్రయాదులకు, విద్యారంభం.
మే 10 ఆదివారం వైశాఖ బహుళ సప్తమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.48 ని॥లకు డోలారోహణం, ఉపనయనం విద్యారంభం.
మే 24 ఆదివారం జ్యేష్ఠ శుద్ధ పస్తమి, ఆశ్లేష నక్షత్రం, కర్కాటలక లగ్నం, ఉ.9.58 ని॥లకు వివాహం. నూతన విద్యారంభం, ఉపనయనం
మే 25 సోమవారం జ్యేష్ఠ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, కర్కాటక లగ్నము ఉ.9.59 ని॥లకు అన్నప్రాసన, క్రవిక్రయాదులకు ఉపయనం, డోలారోహణం
మే 28 గురువారం జ్యేష్ఠ శుద్ధ దశమి, ఉత్తర నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.9.48 ని॥లకు నూతన విద్యారంభం, క్రయ విక్రయాదులకు, ఉపనయనం,
మే 29 శుక్రవారం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.10.11 ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం

## జూన్ నెల పండుగలు, శుభముహూర్తాలు

జూన్ 3 బుధవారం జ్యేష్ఠ బహుళ పాడ్యమి, జేష్ఠ నక్షత్రం, కర్కాట లగ్నము, ఉదయం 9.35 ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, విద్యారంభం, వివాహం
జూన్ 4 గురువారం జ్యేష్ఠ బహుళ విదియ, మూల నక్షత్రం, కర్కాట లగ్నం ఉదయం 9.35 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.
జూన్ 5 శుక్రవారం జ్యేష్ఠబహుళ తదియ, పూర్వాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.50 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వృత్తి వ్యాపారాదులకు.1
జూన్ 7 ఆదివారం జ్యేష్ఠ బహుళ పంచమి, శ్రవణా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.54 ని॥లకు డోలారోహణం, ఉపనయనం,, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు.
జూన్ 8 సోమవారం జ్యేష్ఠ బహుళ షష్టి, ధనిష్ఠ నక్షత్రం, కర్కాటక టగ్నం, ఉ.8.56 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.
జూన్ 11 గురువారం జేష్ఠ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కర్కాటక గ్నం ఉ.8.48లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశనచ క్రయవిక్రయాదులకు, జ్యేష్ఠ బహుళ దశమి, రేవతి నక్షత్రం, సింహలగ్నం, ఉ.11.39 ని॥లకు గృహోపకరణాలకు, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.
జూన్ 12 శుక్రవారం జ్యేష్ఠ బహుళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.36 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు జ్యేష్ఠ బముళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, మకరలగ్నం రా.9.44 ని॥లకు వివాహం, గృహప్రవేశములు.

## ఆషాఢ మాసములో ముహూర్తాలు లేవు- జులై,ఆగష్టు,సెప్టెంబర్ - 2015

**శ్రీమన్మథ నామసంవత్సరము గురుమౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు. శ్రీమన్మథ నామసంవత్సరం నిజాషాఢ బహుళ ఏకాదశి సోమవారం తేది 10.8.2015 నుండి శ్రీమన్మథనామ సంవత్సర శ్రావణ శుద్ధ సప్తమి 22.8.2015 శనివారం వరకు శుక్రమౌఢ్యమి. శ్రీమన్మథనామ సంవత్సర నిజ ఆషాఢ బహుళ చతుర్థి తేది 13.9.2015 గురువారం నుండి శ్రీమన్మథనామసంవత్సరం శ్రావణ అమావాస్య తేది.13.9.2015 ఆదివారం వరకు గురు మౌఢ్యమి. అందువలన ముహూర్తాలు లేవు.**

ఇతరులకు ఉపదేశించటం సులభం.కాని ఆచరించటం కష్టం - మహాత్మాగాంధీ.

# హిందూమతాన్ని, బ్రాహ్మణ్ని ధూషించినా స్పంధించే వారే లేరా?

## హిందూ మతం కనుమరుగవుతోంది: ఐలయ్య




ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఐలయ్య

సాక్షి, హైదరాబాద్: భారతదేశంలో రాబోయే కాలంలో హిందూమతం కనుమరుగవుతుందని సామాజికవేత్త డాక్టర్ కంచె ఐలయ్య అన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బహుజన వాయిస్ మరియు బహుజన సేన ఆధ్వర్యంలో జరిగిన 'మహా బుద్ధ వందనం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి బౌద్ధ మతం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మణులు పని చేతగాని వారని, అట్టడుగున ఉన్న కులాల వారు పని చేస్తే బ్రహ్మణులు మంత్రాలు, తంత్రాలు అని వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తారన్నారు. బ్రహ్మణులతో పది సంవత్సరాలు చెప్పుల తయారీ, పొలం దున్నడం వంటి అణగారిన వర్గాల పనులు చేయించాలన్నారు. అప్పుడే సమాజంలో బుద్ధుడు తెలిపిన సమానత్వం వస్తుందన్నారు. రాళ్లకు, పుటలకు. చెటకు మొక్కితే ప్రజల మొదడు బాక్ అవుతుందని బుద్ధిజం గురించి తెలుసుకున్నప్పుడే మొదడు పెరుగుందన్నారు. కేసీఆర్ చదువుకోలేదని నిన్నటి వరకు ఆంధ్ర, బ్రహ్మణులను వద్దన్నాడని ఇప్పుడు చినజీయర్‌స్వామిని తీసుకొని సింహం దేవుడి దగ్గరకు వెళ్తున్నాడని ఇది మంచి పద్ధతి కాదన్నారు. గాంధీజీకి కూడా చదువురాదని, నెహ్రూ కూడా పెద్దగా చదువుకోలేదని కానీ అంబేద్కర్ ఎకనామిక్స్ సైన్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత యువత చదువకుండా కేవలం మార్కులు వేయాలని అడుగుతున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడికి గంగలో మునిగితే ఏమి వస్తుందన్నారు. గంగానదిలో కేవలం శవాలే ఉన్నాయని, గోదావరి పుష్కరాల బురదలో మునిగితే తెలివిరాదన్నారు. అందుకే భారతదేశంలో సన్యాసులకు మొదడు పనిచేయదన్నారు. ఉత్పత్తి పని చేసినప్పుడే తెలివి పెరుగుతుందన్నారు. గోషాలలో పశువులను ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నించారు. అందుకే అందరూ బౌద్ధ మతం గురించి తెలుసుకుని దేశాన్ని ప్రబుద్ధ భారత్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐడీఎఎస్ అధికారి కే.ఎస్.ఆర్ మూర్తి, బహుజన వాయిస్ పత్రిక ఎడిటర్ డాక్టర్ కదిరె కష్ణ, నల్లా గంగాధర్, ప్రముఖ సంఘాల నాయకులు మేడి రమేష్, సంగెం సూర్యారావు, కేశపాగ వెంకటేష్, ప్రేమ్‌కుమార్, పడికిలి రాజు, ఎన్నార్, అడ్డాకుల విశ్వేశ్వర్, బొస్క సత్య, బండి మొగిలి, బొర్ర రామయ్య, కొంగల వెంకటేష్, డాక్టర్ కోడి శ్రీనివాస్ తదితరులు పాలొన్నారు.

ఈవార్త హిందువులను,బ్రాహ్మణులను విశ్మయపరిచింది.తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు.**"యజ్ఞోపవీతం"** ఈమైల్‌కు ఈ వార్త క్లిప్పింగ్ వందకుపైగా పాఠకులు పంపారు. ఈ వార్త హైదరాబాద్‌ది అయినా పత్రికలవారు ఈవార్తకు ఎనలేని ఖ్యాతికోసం ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాల్లోని మెయిన్ పేపర్‌లో ప్రచురించారు.

భారతదేశంలో రాబోయే కాలంలో హిందూమతం కనుమరుగవుతుందని – సామాజిక వేత్త డాక్టర్ కంచె ఐలయ్య నేరుగా ఒక బహిరంగ సభలో వెల్లడించగా, ఆ వార్తను అన్ని ప్రముఖ పత్రికల్లో ప్రచురించినా, సెంట్రల్‌లో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఉన్నా ఎవరూ దీన్ని ఖండించకపోవడం చాలా శోచనీయం.విశ్వహిందూపరిషత్ ఇరు రాష్ట్రాల శాఖలు కూడా ఈ వార్తను ఖండించిన దాఖలాలు లేవు.భజరంగదళ్ మరియు శివసేన వంటి యువ సంస్థల వారు ఐలయ్యకు సమాధానం చెప్పకపోవడంతో మళ్ళీ మళ్లీ ఇలాంటి ఐలయ్యలు అనేకమంది హిందూమతాన్ని నేరుగా ధూషించే ప్రమాదంవుంది.

హిందూమతాన్నే అంతటి మాట అంటే స్పంధనలేదు. బ్రాహ్మణులనంటే ఏమీచెయ్యలేరులే! అనే బ్రాహ్మణులను తీవ్రంగా ఐలయ్య దూషించినా మనవారు స్పంధించకపోవడం బాధాకరం. తెలంగాణ,ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలు సుమారు పదిదాకా ఉన్నా ఒక్కరూ స్పంధించలేదు. జాతీయ స్థాయి బ్రాహ్మణ నేతలు రెండు రాష్ట్రాల్లో సుమారు పదిమందికి పైగా ఉన్నారు. ఎవరూ నోరు తెరవలేదు. వీరు తమ తల్లిని తండ్రిని తిట్టినా ఇదే స్పంధన కాబోలు. దేశం,మంతం,కులం,తల్లీతండ్రులను,మన సంస్కృతిని మనం గౌరవించాలి.వీటిలో వేటినైనా అవమానపర్చినా భారతీయ పౌరుడిగా స్పంధించాలి.దేశంమీద భక్తిలేదు,మంతంమీద గౌరవంలేదు,కులంమీద బ్రాహ్మడికి అభిమానంలేదు.తల్లిదండ్రులుమీద జాలిలేదు,భక్తీలేదు,అభిమానం లేదు.ఇక మన సాంప్రదాయం మీద ఇక గౌరవం,అభిమానం ఎక్కడవుంటుంది? చెప్పండి–అంటే వీటిలో ఏవీ లేకపోయినా, కనీసం ఎవరైనా తిట్టినప్పుడన్నా స్పంధించవద్దా? తగు సమాధానమివ్వద్దా! మన హిందూమత పరువు,ప్రతిష్టలు పెంచలేకపోయినా మనం ఊరకుంటే మనం ప్రతిష్టను దిగజార్చినట్లుకాదా?

**హిందూమత పెద్దలరా! మరియు బ్రాహ్మణసంఘ నేతలారా!**

ఇలా మిన్నకుండే బదులు మీరు హిందూ సమాజోద్ధరుకులుగా హిందువుల వద్దపొందుతున్న గౌరవానికి మనకు అర్హత ఉందా లేదా అని ఒక్కసారి మీ మనస్సాక్షిని ప్రశ్నించుకోండి.అపుడే మీరు వాటి హోదాలలో కొనసాగాలా? వద్దా? అని ఆలోచించి ముందుకు సాగించండి.భారతీయ జనతాపార్టీకి సెంట్రల్‌లో అత్యధిక మెజార్టీతో గెలుపొందించిన హిందువులకు ఇదే శాస్తి– అని బి.జె.పి వారు మీరకుంటే మనమేం చేయగలం.అలాగే విశ్వహిందూ పరిషత్ పనే హిందూమత ప్రచారం. దుష్ప్రచారం చేసేవారిని ఏమీ అనకపోవడం వల్ల హిందువుల్లో మానశిక స్థైర్యం కోల్పోయేలా చేయడం కాదా? ఒక్కసారి విశ్వహిందూపరిషత్ నేతలు ఆలోచించాలి. ఇక,ఉండనే వున్నారు మన బ్రాహ్మణ నేతలు! పాపం వీరికి కావలసింది పదవులు తప్ప మరొకటి లేదు. తెలంగాణాలో మూడు రాష్ట్రస్థాయి సంఘాలు ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రస్థాయి సంఘాలు మరో మూడున్నాయి. అన్నీ వారికోసం తప్ప,మనకోసం కాదు.మన బ్రాహ్మణ సమాజం కోసం అంతకన్నాకాదు అని నిరూపించాయి. భగవాన్ ఈ హిందూమతాన్ని ,బ్రాహ్మణ కులాన్ని మీరే కాపాడాలి!

ఒక వ్యక్తి ఏ పనిచేయాలో అతని సహజశక్తులూ, విద్య, శిక్షణ నిర్ణయిస్తాయి – భగవద్గీత.

## బ్రాహ్మణుల పట్ల చంద్రబాబు గారి దయా,జాలి. బడ్జెట్ కేటాయింపుకేగాని,ఖర్చుచేయని వైనం.



బ్రాహ్మణుల పట్ల చంద్రబాబుగారికి ఎంతటి గౌరవం, అభిమానం,జాలి,దయో కనుకే గత 2013- 14 బడ్జెట్‌లో రూ. 25 కోట్లరూపాయలు కేటాయించి, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసారు. ఈ కార్పొరేషన్ పెత్తనం బాధ్యతను బి.సి.కార్పొరేషన్‌కు అప్పగించారు. దాంట్లో దేవాదాయ కమీషనర్ శ్రీమతి అనూరాధ తప్ప మిగతా వారందరూ బ్రాహ్మణే తరులే. వీరు బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఏమి చేయగలరని మనం విమర్శలు బాబుగారి దృష్టికి తీసుకెళ్ళాం.

మన కార్పొరేషన్‌కు గత ఏడాది కేటాయింపబడిన రూ. 25కోట్లకు రూ. 0. 25పైసలు కూడా ఖర్చుకాలేదు. ఇంతవరకు ఈ కార్పొరేషన్ బ్రాహ్మణుల్లో ఏవర్గానికి (ఆదాయపరిధి) ఉపయోగ పడుతుందని,నియమనింబంధనల రూపకల్పన జరుగలేదు. ఆ నిధులు ఆ ఏడాదికి మురిగిపోయి రాష్ట్ర ప్రభుత్వ ఖజాలోనే ఉం డి పోయాయి.

కాగా,ఈ 2015-16సంవ్సరానికి బాబుగారు బడ్జెట్‌లో రూ. 35కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు.అంటే గత ఏడాది కంటే పది కోట్లు ఎక్కువ కేటాయించారు. ఎలా ఖర్చుచేయని దానికి ఎంత చూపించినా ఫర్వాలేదని బాబుగారు బ్రాహ్మణులను మభ్యపెట్టేందుకు ఇలా చేశారా? అన్నది అర్ధంకాలేదు.

అర్చకులకోసం ప్రత్యేక సంక్షేమం వున్నందువల్ల,ఈ నిధులు అర్చక,పురోహితులు కాని మిగతా బ్రాహ్మణులకు విని యోగపడుతుందని భావిస్తున్నారు. ఉపాధికల్పనకు సబ్సిడీ పథకాలు ఏర్పాటు చేస్తారా? అంటే చిన్న చిన్న దుకాణములు పెట్టుకోవడా నికి,చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి సబ్జిడీతో కూడా ఋణాలు ఇస్తారా? లేదా బ్రాహ్మణుల ఉన్నత చదువుకోసం ఋణాలు ఇస్తారా? లేదా మరేదైన ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? అన్నది ఇంకా వెల్లడికాలేదు.

రూ. 35కోట్లరూపాయలు ఏ ధామాషా ప్రకారం కేటాయిం చారో తెలియదు. జనాభా ప్రాతిపదికన కేటాయింపు జరిగితే మనవారు ఎక్కువ మంది లబ్ధి పొందే అవకాశం వుంది.దీనిపై ప్రభుత్వానికి తగు సలహా ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్రిష్ణారావు చొరవతీసు కోవాల్సివుంది. అవకాశం ఉన్నప్పుడు మిన్నకుండితే జాతికి ద్రోహమే అవుతుంది.కనుక మనవారికోసమే అని గిల్టీగా ఫీల్ అవకుండా నిర్మోహమాటంగా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి తగిన రీతిగా బ్రాహ్మణులకు ఉపయోగపడేలా చూడాలి.

## బాబుగారు బ్రాహ్మణుడికి ఇస్తామన్న ఎం.యల్.సి పదవి ఉళక్కేనా?

చంద్రబాబుగారు 2014లో జరిగిన శాసనసభ,లోక్ సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున అటు తెలంగాణాలోను, ఇటు ఆంధ్రరాష్ట్రంలోను బ్రాహ్మణుడు నిలబడటానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదు. ఇదే విషయం మన వారు ఆయన దృష్టికి తీసు కెళ్ళగా అవును ఎవరికీ సీటివ్వలేక పోయాను. ఒక యం.యల్.సి సీటును తప్పక ఇస్తానని, రావులపాటి సీతా రామారావుకు ఇవ్వగలనని పేరును కూడా ప్రకటించారు. మొన్న యం.యల్.సికి తెలుగుదేశం పార్టీ తరుపున ముగ్గురు ఎన్నికయ్యారు. వారిలో మన సీతారామారావు లేరు.

బాబుగారు ప్రభుత్వం చేపట్టి ఇప్పటికి రమారమి సంవ త్సరం పూర్తికాబోతున్నది.మరి తాను ప్రకటించినట్లుగా రావులపాటి సీతారామారావుకు బ్రాహ్మణుల తరుఫున ఆ ఒక్క యం .యల్. సి.స్థానం దక్కేలా చూడగలరని భావిద్దాం. మర్చిపోయాం లేదా ఇతరుల ఒత్తిళ్ళవల్ల మీకు ఇవ్వలేకపోతున్నాం అంటే మనం ఏమి చేయగలం? బాబుగారికే ఆ అధికారం,మాట నిలుపుకోవడం వంటి వాటిని వదిలివేయడం తప్ప మనం ఏమిచేయలేం.

ఆంధ్ర,తెలంగాణలలో ఉమ్మడిగా వైయస్.ఆర్.పార్టీ ఇచ్చిన శాసనసభ సీటు ఒక్కటే. ఆయన బాపట్ల యం.యల్.ఏ.కోన రఘుపతి. అలాగే తెలంగాణాలో ఉప్పల్ శాసనసభ్యునిగా ఎన్నికైన బి.జె.పి అభ్యర్ధి యస్.వి.యస్.ప్రభాకర్,తెలంగాణాలో మరొకరు టి.ఆర్.యస్.పార్టీ నుండి హస్నాబాద్ నుండి ఎన్నికైన అభ్యర్ధి సతీష్ కుమార్,.మన సాధక బాధకాల గురించి ఇప్పటికి వీరు ముగ్గురూ ఒక్కసారైనా జీరో అవర్‌లోనైనా నోరు తెరవని శాసన సభ్యులు వీరు. ఇలావుంది మన పరిస్థితి.

## దేవాదాయ శాఖ పరిధిలో బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థను దేవా దాయశాఖ పరిధిలోకి తీసుకొస్తూ సాధారణ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లింగరాజ్ పాణిగ్రహి మార్చి 27వ తేదీ జీవో జారీచేశారు. ఈ సంస్థ ఎండీగా చెంగవల్లి వెంకట్ నియమితుల య్యారు. ఇప్పటివరకూ ఈ సంస్థ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలో ఉంది.

యజ్ఞోపవీతం ఆత్మీయులుగా మీరు మీ

[illegible] “**యజ్ఞోపవీతం**”

చందాదారులుగా కనీసం **ముగ్గుర్ని** అయినా చేర్పించండి !

ఇప్పుడు మనం పోగొట్టుకునే ప్రతిక్షణం భవిష్యత్తులో మనకెంతో నష్టం - నెపోలియన్ బోనపార్టీ.



## బ్రాహ్మణ తెలుగు తమ్ముళ్ళకు చంద్రబాబు గాలం







బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు డైరెక్టర్ల నియామకం కొరకు బ్రాహ్మణులను నియమించాలని చంద్రబాబు ఆశిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలవారు బాహాటంగా బయటపడిన తెలుగుదేశం పార్టీవారు వున్నారు. కానీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఇపుడు బాబుగారికి అవసరమయ్యారు.

ఈ కార్పొరేషన్‌ద్వారా బ్రాహ్మణుల్లో ఒక బలమైన వర్గాన్ని తెలుగుదేశంపార్టీకి వుండేలా బాబుగారు పావులు కదుపుతున్నారు. బి.సి.కార్పోరేషన్ ఆధీనంలో వున్న బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌ను ఇపుడు దేవాదాయశాఖ పరిధిలోకి తెచ్చి,ఒక యం.డి.ని కూడా మార్చి 27వ తేదీన నియమించారు.ఇక డైరెక్టర్ల నియామకమే జరగాలి. దీనికోసం కసరత్తు ప్రారంభమయ్యింది.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణాకు చెందిన బ్రాహ్మణ నాయకులు కొందరు తెలుగుదేశంపార్టీ ముద్రవేసుకున్నవారు వున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా బయటపడి పార్టీపరంగా ఉన్నవారు తక్కువమందే వున్నారు. వారు కూడా చిన్నా,చితకా వారే తప్ప ఆర్థికంగా పుష్టిగా ఉన్నవారు,పార్టీకోసం బాహాటంగా బయటపడి పనిచేశావారు ఇపుడు తెలుగుదేశంపార్టీకి కావాలి.

అలాంటివారిని గుర్తించే పరిస్థితిలో తెలుగుదేశంపార్టీ ఇపుడు వుంది. ప్రాథమికంగా,లోపాయికారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కృష్ణారావుకు బాబుగారు ఆ బాధ్యతను అప్పగించారని తెలిసింది. కృష్ణారావు ఇప్పటికే 13జిల్లాల్లో ప్రతి జిల్లాకు ముగ్గురి చొప్పున పేర్లను తెప్పించుకున్నారని తెలిసింది. వీటిలో పార్టీ మనుగడకు పాటుపడే మరియు ఆర్థికంగా డబ్బు పెట్టుకొనే స్థోమత కలిగిన వారి జాబితాను తయారు చేసే పనిలో కృష్ణారావు ఉన్నారని తెలిసింది.వీరికి ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకరరావు కూడా తోడ్పడాలని బాబు కోరినట్లు తెలిసింది.

ప్రతి జిల్లా నుండి వారు తెప్పించిన మూడు పేర్లతో 39మందిలో బాగా స్కృటనీ చేసి,ఐదు లేక ఆరు పేర్లను మాత్రమే ఫైనల్ చేయాలని బాబుగారు ప్రయత్నం. ఇదంతా ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిచేసి బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలిసింది.అయితే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గదా,తమకు కూడా అవకాశం ఇవ్వాలని హైదరాబాద్‌కు చెందినవారు బాబుగారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.తమలో కనీసం ఒక్కరికైనా అవకాశం ఇవ్వాలని వారు ప్రాధేయపడినట్లు తెలిసింది.

ఉమ్మడి రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారికి ఏఅవకాశాలు రాలేదని,ఇపుడైనా తమకు ఒక అవకాశం కల్పించాలన్న వారి విజ్ఞప్తిని బాబుగారు సావధానంగా పరిశీలిస్తానని హామి ఇచ్చినట్లు తెలిసింది. తెలుగు బ్రాహ్మణ తమ్ముళ్ళకు బాబుగారు గాలం వచ్చే ఎన్నికల ప్రణాళికలో భాగమే.

## ఏప్రిలో ముచ్చటగా మూడవ బ్రాహ్మణ సమాఖ్య

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పేరుతోనే ఎన్నికలు నిర్వహించాలని, రద్దయ్యేనాటికి (2014) సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా వున్న కొంపల్లె కృష్ణమూర్తి ఎన్నికలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.హైదరాబాద్‌లో ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన 19మంది అడ్‌హాక్ కమిటితో గుంటూరులో మార్చి 15వ తేదీన సమావేశం జరిపారు. అయితే ఆ రోజు వేసిన అడ్‌హాక్ కమిటి నియమితులైన వారందరూ సభకు హాజరుకాలేదు.కేవలం 9మంది మాత్రమే హాజరయ్యారు. అడ్‌హాక్ కమిటి నియమించిన అప్పటి సమాఖ్య అధ్యక్షులు వెల్లంచేటి చంద్రమౌళి ఈ సమావేశానికి హాజరుకాలేదు.అయినా అప్పటి సమాఖ్య ప్రధాన కార్యదర్శి,ఎన్నికల చైర్మన్‌గా కృష్ణమూర్తి,సభ్యులుగా గుంటూరుకు చెందిన అబ్బరాజు రఘురామ్,తిరుపతికి చెందిన చుండి వెంకట రమణారావు లను ఆ సమావేశంలో నిర్ణయించారు.

తాము తయారుచేసిన నామినేషన్‌ఫారాలను ప్రతిజిల్లాకు పంపారు. ప్రతి 20మంది ఐ.డి.యల్.సభ్యులకు ఒకరు,ప్రతి పది అనుబంధ సంఘాలకు ఒక సభ్యుడు చొప్పున ఎన్నికల్లో పోటీ చేయవచ్చును లేదా ప్రతి రెవిన్యూ డివిజన్‌లో అనుబంధం కలిగిన సంఘాల నుండి ఇద్దరు చొప్పున ఎన్నికల్లో పోటీ చేయవచ్చును.ఎన్నికల్లో పోటీచేసేవారు ఆయా అనుబంధం కలిగిన అధ్యక్ష,కార్యదర్శుల అనుమతి(సంతకాలతో)పోటీచేయాలి.పోటీ చేసే ప్రతివ్యక్తి తప్పక రూ.600/- ఎన్నికల కమీషన్‌కు డి.డి. చెల్లించాలి.

కృష్ణమూర్తి ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు.తాము ప్రింట్‌చేసి పంపిన నామినేషన్ ఫారాలను ఏప్రిల్ 6వతేదీలోగా పంపాలని.నామినేషన్‌ఫారాలను స్కృటినీ ఏప్రిల్ 6వతేదీన జరుగునని,ఏప్రిల్ 11వతేదీన నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చునని, ఫైనల్ ఓటర్లజాబితాను ఏప్రిల్ 14వ తేదీన ప్రకటించబడుతుందని,ఎన్నికలను ఏప్రిల్ 25వతేదీన ఎక్కడ,ఎప్పుడు జరిపేది ఎన్నికల కమిటి ఫోన్ ద్వారా తెలియపర్చబడుతుందని కృష్ణమూర్తి తెలియపర్చారు.

**జోన్ ఒకటి క్రింద**- శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం,తూర్పు,పశ్చిమ గోదావరిజిల్లాలు,**జోన్-రెండు క్రింద**-కృష్ణ, గుంటూరు,ప్రకాశం,నెల్లూరుజిల్లాలు,**మూడవ జోన్ క్రింద** చిత్తూరు,అనంతపురం,కడప,కర్నూలుగా విభజించారు.మరింత సమాచారం కొరకు కొంపల్లె కృష్ణమూర్తి సెల్: 9848282598, 9440261635.ను సంప్రదించవచ్చు.

**కొంతమంది తెలివిమంతుల దుర్గుణమే నాస్తికత్వం.**

# ఆది శంకరాచార్యులు స్థాపించిన నాలుగు పీఠాల గురించి . . .



శ్రీశ్రీశ్రీజగద్గురు ఆది శంకరాచార్యులు హిందుమతోద్ధరణకు భారతదేశమంతటా కాలినడకన పయనించి,నాలుగు దిక్కులా నాలుగు పీఠాలను ఏర్పాటుచేశారు. ఈ పీఠాలలో నాలుగవ పీఠం మన దక్షిణ దేశంలో ఉన్నందున మనవారికందరికీ దక్షిణామ్నాయ పీఠమైన శృంగేరి పీఠం గురించి తెలుసు. మిగతా పీఠాలు ఏవి ఎక్కడున్నాయి? దానికి మొదటి పీఠాధిపతి ఎవరు?ప్రస్తుత పీఠాధిపతి ఎవరు? వాళ్ళు మన హిందువులకు ఏమి చేస్తున్నాయి. అలాగే బ్రాహ్మణులకోసం ఏమైనా చేస్తున్నాయా? అనేది చాలామందికి తెలియదు. మనకు బాగా దగ్గరగా కంచిపీఠం తెలుసు. శృంగేరి పీఠం కర్నాటకలో ఉన్నా మనకు తమిళనాడులో ఉపపీఠం కంచి పీఠం గురించి ఎక్కువగా తెలుసు. వారు ఆంధ్రప్రదేశ్‌కు తరచుగా వస్తూ ప్రవచనాలు చేస్తూ అపుడపుడూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

**మఠాల/ పీఠాల వివరాలు:**

| శిష్యుడు | మఠం/ పీఠం | మహావాక్యం | వేదం | సంప్రదాయం |
|---|---|---|---|---|
| హస్తామలకాచార్యుడు | గోవర్ధనపీఠం, **పూరి** | ప్రజ్ఞానం బ్రహ్మ | ఋగ్వేదం | భోగవార |
| సురేశ్వరాచార్యుడు | శృంగేరి శారదాపీఠం, **శృంగేరి** | అహం బ్రహ్మాస్మి | యజుర్వేదం | భూరివార |
| పద్మపాదాచార్యుడు | ద్వారకాపీఠం, **ద్వారక** | తత్త్వమసి | సామవేదం | కీటవార |
| తోటకాచార్యుడు | జ్యోతిర్మఠం, **బదరీనాథ్** | అయమాత్మా బ్రహ్మ | అథర్వణవేదం | ఆనందవార |

**ఆమ్నాయాలు:** ఆమ్నాయాలు ఏడు. పూర్వ, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, ఊర్ధ్వ, స్వాత్మ, నిష్కల ఆమ్నాయములు. వీటిలో మొదటి నాలుగు దృష్టికి గోచరించేవి కాబట్టి దృష్టి గోచరములు అని, చివరి మూడు దృష్టికి గోచరించనివి బుద్ధికి మాత్రమే అందేవి కాబట్టి జ్ఞానగోచరములు అవి వ్యవహరించారు.

**వేదము - మహావాక్యము. వేదాలు నాలుగింటిలోను ఒక్కొక్కదాని నుండి ఒక్కొక్క వాక్యము తీసుకొనబడింది.**

**ఋగ్వేదం నుండి ప్రజ్ఞానం బ్రహ్మ**

**యజుర్వేదం నుండి అహం బ్రహ్మ స్మి**

**సామవేదం నుండి తత్త్వమసి**

**అధర్వణ వేదం నుండి అయమాత్మా బ్రహ్మ**

అనే వాక్యాలు తీసుకొనబడినవి. ఈ వాఖ్యాలు ఒక్కొక్కటి సమస్త వేదసారాన్ని వేర్వేరు దృక్కోణాలలో వ్యక్తీకరించగలిగేవి.

**సాంప్రదాయాలు:** సాంప్రదాయాలు నాలుగు విధాలైనవి. అవి కీట వార సాంప్రదాయం, భోగవార సాంప్రదాయం, అనందవార సాంప్రదాయం, భూరివార సాంప్రదాయం అనేవి. **వీటిని ప్రామాణికంగా తీసు కొని శంకరుడు నాలుగు మఠాలను నిర్దేశించాడు.**

-మఠామ్నాయము అని పిలువబడే మఠ నిర్వహణ వ్యవస్థలో కొన్ని విశేష లక్షణాలను శంకరుడు ఏర్పరిచాడు. వాటిలో

- శంకరులు పీఠాలకు నారాయణుని, సిద్దేశ్వరుని (శివుడు) అది దేవతలుగా నిర్ణయించాడు. దీని ద్వారా హిందూ ధర్మంలోని ఏ ఒక్క పంథానో అనుసరించలేదు అని స్పష్టం చేసాడు.
- వివిధ యోగ పట్టములు ధరించిన సన్యాసులకు వేర్వేరు బాధ్యతలను కేటాయించుటద్వారా హిందూ ధర్మావలంబులైన ప్రజల వివిధ ధార్మిక అవసరాలకు, వారుండే వేర్వేరు భౌగోళిక ప్రాంతాలకు ధర్మాచార్యులు అందుబాటులో ఉండే ఏర్పాటు చేసాడు.
- పర్యటన, భిక్ష, అనబడే వ్యవస్థలు సన్యాసులు అన్ని ప్రాంతాలను చుట్టి వచ్చేందుకు, వైయుక్తికంగా ఆర్థిక లంపటాలలో చిక్కు కొనకుండా సామాన్య ప్రజలపై ఆధార పడుతూ **"తమ ధర్మాన్ని తామే పోషించాలి"** అనే స్పృహను ప్రజలలో కలుగ చేసేందుకే రూపొందించాడు.
- ధర్మాన్ని కాపాడుకోవడంలో తమకూ బాధ్యత ఉందని ప్రజలకు తెలియ చెప్పేందుకు మరియు ప్రజల మధ్య ఉంటూ వారిలో ధర్మాన్ని వ్యాప్తిచేయడానికి తమ శక్తిని ఉపయోగించాలి అనే భావనను పీఠాధిపతులలో కలుగ చేయడానికి **యోగ పట్ట** వ్యవస్థను రూపొందించాడు.

**శంకరుని తత్వం, సిద్ధాంతం:-**

శంకరుడు బోధించిన తత్వం **"అద్వైతం"** అనగా రెండు కానిది. ఆత్మ, బ్రహ్మము (పరమాత్మ) ఒకటే అనేది అద్వైతం మూల సూత్రం. ఇందుకు మౌలికమైన సూత్రాలను శంకరుడు ప్రస్థానత్రయం (ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు) నుండి గ్రహించాడు.

అద్వైతం అనే సిద్ధాంతాన్ని మొట్టమొదటిసారి ప్రతిపాదించింది శంకరుడే. అతని **"వివేక చూడామణి"** అనే ప్రకరణ గ్రంథంలో అద్వైతం గురించి క్లుప్తంగా ఇలా చెప్పబడింది.

***బ్రహ్మ సత్యం జగన్మిథ్య, జీవో బ్రహ్మైవ నా పర:***

***బ్రహ్మమే సత్యం, జగత్తు మిథ్య, జీవునకు, బ్రహ్మమునకు భేదం లేదు.***

మిగతా 11వ పేజీలో . . .

11వ పేజీ తరువాయి . . .

శాస్త్రం, యుక్తి, అనుభవం, కర్మలు అనే విషయాలు అద్వైత



వేదాంతానికి మూలస్తంభాలు. అద్వైతం ప్రకారం జీవన మార్గంలో జన్మం మొద లు మరణం వరకు సాధన ద్వారా **"తత్వ మసి"** అనే సత్యాన్ని గ్రహించాలి. అనుభ వించేవాడికి, అనుభవానికి, భేదం లేదని సాధన ద్వారా తెలుస్తుంది. ఇలా బ్రహ్మ జ్ఞానాన్ని తెలుసు కొన్న వారే జీవన్ముక్తులు, మహాత్ములు.

శంకరుని మాయా వాదాన్ని తీవ్రంగా విమర్శించేవారున్నారు. అయితే బ్రహ్మమొక్కటే సత్యమనే విషయానికి ఫలితంగా సంసారం మిథ్య అనే నిర్ణయానికి రావలసి వస్తుందని అద్వైత వాదులు అంటారు.

**శంకరుని ప్రభావం:**

బౌద్ధ, జైన మతాల ప్రాబల్యం కారణంగా శంకరుని కాలం నాటికి హిందూ మతం క్షీణదశలో ఉంది. అనేక శాఖల వారిలో వారు తగవులాడుకొంటుండేవారు. మీమాంస, సాంఖ్య వాదులు దాదాపు దేవుడిని నమ్మరు. చార్వాకులు వేదాలను నిరసించారు.

ఆది శంకరుడు వివిధ శాఖలకు చెందిన పండితులను వాదంలో ఓడించి వారిచే తన సిద్ధాంతాన్ని ఒప్పించాడు. భగవంతుని నమ్మేవారినందరినీ షణ్మత వ్యవస్థలో ఏకీకృతులను చేశాడు. వేదాలకు తరిగిన గౌరవాన్ని తిరిగి సాధించి హిందువులలో ఆత్మ విశ్వాసాన్ని పెంచాడు. దేశమంతటా తిరిగి వేద వేదాంగాలను ప్రచారం చేశాడు.

కేవలం 32 సంవత్సరాలు జీవించిన శంకరుని ప్రభావం హిందూమతం పై అనన్యమైనది. స్మార్తులు, సంతులు అతను నెల కొల్పిన సంప్రదాయాలను ఆచరిస్తారు. దశనామి సంప్రదాయం, షణ్మత విధానం, పంచాయతన విధానం శంకరుడు నెలకొలిపినవే.

సంప్రదాయాలతో సరిసమానంగా శంకరుడు స్వానుభవానికి ప్రాముఖ్యతనిచ్చాడు. వ్యాకరణం, మీమాంస వంటి అధ్యయనాలు వేదాంత విద్యార్థులకు ముఖ్యమైన అధ్యయన రంగాలు.

**<u>శంకరుని గురించి ఒక ప్రసిద్ధ శ్లోకం:</u>**

***శృతిస్మృతి పూరాణానామాలయం కరుణాలయం।***
***నమామి భగవత్పాదశంకరం లోక శంకరం॥***

శంకరుని తరువాత రామానుజాచార్యుడు, మధ్వాచార్యుడు హిందూమతం పునరుద్ధరణలో ముఖ్యమైన పాత్ర వహించారు. ఇప్పటికి ఈ ముగ్గురు ప్రారంభించిన తత్వ, వేదాంత, పూజాది నియమాలు, సంప్రదాయాలలో వీటిలో కొన్నింటిని హిందువులలో అధికులు పాటి స్తున్నారు. వీరు ముఫ్ఫురి కృషి వలన వేదాంతానికి సుస్థిరమైన స్థానం ఈనాటికి లభిస్తున్నది.

**అనంతర పరిణామాలు:**

శంకరుని అనంతరం అతడి శిష్యులు అద్వైత సిద్ధాంతాన్ని తత్సంబంధిత మతాచారాలను ముందుకు తీసుకొని వెళ్ళారు. అ ద్వైత సిద్ధాంతంలో పాండిత్యాన్ని సంపాదించిన పిదప ఎందరో పండిత వర్యులు వ్రాసిన వ్యాఖ్యలను పరిశీలించిన మీదట నేడు అమలులో ఉన్న అద్వైత వ్యవస్థ లను నాలుగు రకా లుగా విభజించ వచ్చు: నిర్గుణ బ్రహ్మ వాదము, బ్రహ్మవివర్త వాదము నిర్వచనీయ ఖ్యాతి వాదము, జీవన్ముక్తి వాదము.



**చతుర్మఠాల వ్యవస్థ:**

**(జగద్గురు బోధలు, సాధన గ్రంథ మండలివారి శంకరుల జీవిత చరిత్రల నుండి)**

మఠము-పీఠము, సన్యాసులు, బ్రహ్మచారులు నివసిం చేది మఠం. అక్కడ దేవతను ప్రతిష్ఠించిన తరువాత అది పీఠంగా మారుతుంది. శంకరుడు దేశం నాలుగుమూలలా నాలుగు మఠా లను స్థాపించాడనేది జగద్విదితం.వీటినే చతుర్మఠాలని, మఠా మ్నాయాలని పిలుస్తారు. చతుర్మఠాల స్థాపన శంకరుని వ్యవస్థా నైపుణ్యానికి, కార్యనిర్వహణ దక్షతకూ తార్కాణం. హిందూ ధర్మాన్ని పునరుజ్జీవింపచేయడానికి, సుస్థిరం చేయడానికి, వ్యాప్తి చేయడానికి కేంద్రాలుగా పనిచేసే ఈ నాలుగు మఠాల నిర్వహణ క్రమం, అప్పటి (వందల సంవత్సరాల) నుంచి నేటి వరకూ అవిచ్ఛిన్నంగా సాగుతూ వస్తున్నందంటే శంకరుడు ఏ ప్రాతి పదికపై ఎంత పటిష్టంగా నిర్మించాడో తెలుస్తుంది. చతుర్ధామాలు నిరంతరాయంగా నిర్వహించబడేందుకు శంకరుడు మఠామ్నాయ ము, మహాశాసనము అనే నిర్వహణ పద్ధతులను ప్రవేశపెట్టాడు. మఠామ్నాయము, మహాశాసనములు నేటి ఆధునిక కంపెనీలు తయారు చేసుకొనే నిర్వహణ స్వరూపమైన మెమోరాండం ఆఫ్ అసోసియేషన్, ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ అనే రెండు ప్రధాన పత్రాల వంటివి. ఒకటి సంస్థ యొక్క అంతర్గత నిర్వహణకు సంబంధించినది కాగా, రెండవది సంస్థకు బయటి ప్రపంచంతో సంబంధాన్ని వివరిస్తుంది. నేటి ఆధునిక పద్ధతులను శంకరుడు ఆనాడే మఠాల నిర్వహణ కొరకు ప్రవేశపెట్టుట జరిగినది.

శంకరుడు మఠ నిర్వహణ కొరకు నియమింపబడే సన్యాసుల నామాంతరము **యోగపట్టము** అనే దానిని ప్రవేశ పెట్టాడు. హిందూ ధర్మం ప్రకారం సన్యాసం తీసుకున్న వ్యక్తి పాత పేరును తీసివేసి సన్యాసి అని సూచించే కొత్త పేరును తీసుకొంటాడు. అటువంటి ప్రత్యేక నామాన్ని యోగపట్టము అంటారు. అటువంటి పదిపేర్లను శంకరుడు నిర్దేశించాడు. **అవి తీర్థ, ఆశ్రమ, వన, గిరి, అరణ్య, పర్వత, సాగర, సరస్వతి, భారతి, పురి అనేవి. హిందూ సన్యాసుల పేర్ల చివర ఇలాంటివి కనిపిస్తాయి.** ఉదాహరణకు అనందతీర్థ, విద్యారణ్య, సత్యవృత సామాశ్రమి, విద్యాప్రకాశానందగిరి, చంద్రశేఖరసరస్వతి, నృసింహభారతి, తోతాపురి అనే పేర్లు సుప్రసిద్ధాలు. శంకరుడు నాలుగు మఠాల స్థాపనకు ప్రమాణంగా దిక్కులను, వేదాలను, సంప్రదాయాలను అనుసరించాడు. **సమాప్తం**

**వాసనలేని పూలు, బుద్ధిమంతులు లేని నగరం రెండూ దండగే! - భర్తృహరి.**

# ఆది శంకరాచార్యుడు



సమకాలీన హిందూమతం ఆలోచన సరళిపై అత్యంత ప్రభావం కలిగిన సిద్ధాంతవేత్త ఆదిశంకరాచార్యుడు. ఆది శంకరులు, శంకర భగవత్పాదులు అని కూడా పిలువబడే ఈ ఆచార్యుడు హిందూమతాన్ని ఉద్ధరించిన త్రిమతాచార్యులలో ప్రథముడు. గొప్ప పండితుడు. గురువు, మహాకవి, ఇతను ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని **అద్వైతం** అంటారు. క్రీ.శ.788–820 మధ్య కాలంలో శంకరుడు జీవించాడని ఒక అంచనా కాని, ఈ విషయమై ఇతర అభిప్రాయాలు న్నాయి.శంకరుడు సాక్షాత్తు శివుని అవతారమని నమ్మకం ఉంది.

***దుష్టాచార వినాశాయ ప్రాతుర్భుతో మహీతలే***
***స ఏవ శంకరాచార్య: సాక్షాత్ కైవల్య నాయక:***

దుష్టాచారములు నశింపచేయటానికి కైవల్య నాయకుడైన శంకరుడే ఆది శంకరుని రూపంలో అవతరించాడు. (– శివరహస్యము నుండి)

***కరిష్యత్యవతారం స్వం శంకరో నీలలోహిత:***
***శ్రౌతస్మార్త ప్రతిష్ఠార్థం భక్తానాం హిత కామ్యాయా***

శ్రౌత,స్మార్త క్రియలను సుప్రతిష్ఠితం చేసి వైదిక మార్గాన్ని సక్రమంగా నిలబెట్టడానికి నీలలోహితుడు (శివుడు) స్వయంగా శంకరుల రూపంలో అవతరించాడు. **(– కూర్మపురాణం నుండి)**

– బౌద్ధమతం ప్రభావం వల్ల క్షీణించిన హిందూ ధర్మాన్ని పునరుద్ధరించడం, అయితే ఈ ప్రక్రియలో (భౌతికంగా) ఏ విధమైన బల ప్రయోగం లేదు. దేశదేశాలలో పండితులతో వాదనలు సాగించి, వారిని ఒప్పించి, నెగ్గి, శంకరుడు తన సిద్ధాంతాన్ని వారిచే మెప్పించాడు.

– ఉపనిషత్తులకు, భగవద్గీతకు, బ్రహ్మసూత్రాలకు, విష్ణు సహస్ర నామాలకు భాష్యాలు వ్రాశాడు. తరువాత శంకరుని అనుసరించినవారికి, శంకరునితో విభేదించిన వారికి కూడా ఇవి మౌలిక వ్యాఖ్యా గ్రంథాలుగా ఉపయుక్తమయ్యాయి.

**– శృంగేరి, ద్వారక, పూరి, జ్యోతిర్మఠం –అనే నాలుగు మఠాలను స్థాపించాడు. అవి శంకరుని సిద్ధాంతానికి, హిందూ ధర్మానికి నాలుగు దిక్కులా దీపస్తంభాలుగా పనిచేస్తున్నాయి.**

– గణేశ పంచరత్న స్తోత్రం, భజ గోవిందం, లక్ష్మీ నృసింహ కరావలంబ స్తోత్రం, కనకధారా స్తోత్రం, శివానందలహరి, సౌందర్య లహరి వంటి అనేక రచనలు హిందువులకు నిత్య ప్రార్థనా స్తోత్రాలుగా ఈనాటికి ఉపయుక్తమవుతున్నాయి.

**జీవిత గాథ:–**శంకరుని జీవితానికి సంబంధించిన వివిధ గాథలు, నమ్మకాలు **శంకర విజయం** అన్న పేరుతో పిలువ బడున్నాయి. ఇటువంటి **"చరిత్ర"**లలో కొన్ని శంకరుని జీవిత గాథలో ఎన్నో అసాధారణమైన, అధిభౌతికమైన సంఘటనలు గోచరిస్తాయి.

– మాధవీయ శంకర విజయం – 14వ శతాబ్దికి చెందిన మాధవుని రచన

– చిద్విలాస శంకర విజయం – 15-17 శతాబ్దాల మధ్యకాలంలో చిద్విలాసుని రచన

– కేరళీయ శంకర విజయం – 17వ శతాబ్దికి చెందిన రచన

వెయ్యి సంవత్సరాల పాటు బౌద్ధమతం ప్రచారంలోకి వచ్చాక, సనాతన ధర్మానికి ముప్పు ఏర్పడింది. ఈ సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడానికి ఆదిశంకరులు జన్మించారు. బౌద్ధ మతం ధర్మం గురించీ, సంఘం గురించీ చెప్పింది కానీ దేవుడిని గుర్తించలేదు. బౌద్ధమత ధర్మాల వ్యాప్తి ఉధృతిలో వైదిక కర్మలు సంకటంలో పడ్డాయి. ఆ సమయంలో శంకరాచార్యులు ఆధ్యాత్మిక ధర్మాన్ని తిరిగి బలీయ మైన శక్తిగా మలచ గలిగాడు.

**జననము:–** సదాశివుడే ఆది శకరుని రూపంలో భూలోకంలో జన్మించారని భక్తుల నమ్మకం. కృష్ణ యజుర్వేదం శాఖకు చెందిన నంబూద్రీ బ్రాహ్మణ దంపతులైన ఆర్యమాంబ, శివగురువులకు కేరళ లోని పూర్ణానది ఒడ్డున ఉన్న కాలడిలో శంకరులు జన్మించారు. కాలడి ఇప్పటి త్రిచూర్‌కి కొద్ది మైళ్ళ దూరంలో ఉంది. ఆర్యమాంబ, శివగురువులు త్రిచూర్‌లోని వృషాచల పర్వతం పైన ఉన్న శివుడిని ప్రార్థించి, ఆయన అనుగ్రహంతో పుత్రుడ్ని పొందారు. పార్వతీ దేవి, సుబ్రహ్మణ్య స్వామికి ఏ విధంగా జన్మనిచ్చిందో, ఆర్యమాంబ శంకరునికే అదే విధంగా జన్మనిచ్చింది అని శంకరవిజయం చెబుతోంది. **శంకరులు వైశాఖ శుద్ధ పంచమి తిథినాడు శివుని జన్మనక్షత్రమైన ఆరుద్రలో సూర్యుడు,శని,గురుడు,కుజుడు ఉచ్చ స్థితిలో ఉండగా జన్మించారు.** ఆదిశంకరుని జన్మ సంవత్సరం గురించి కొన్ని బేధాభిప్రాయాలు ఉన్నాయి. శృంగేరి శంకరమఠం ప్రకారం శంకరులు క్రీ.శ.788లో జన్మించారు. కంచి మఠం ప్రకారం స్వామి రెండువేల సంవత్సరాలకు పూర్వం క్రీ.పూ.509 సంవత్సరంలో జన్మించారు.

**బాల్యము:–**శంకరుని బాల్యంలోనే తండ్రి మరణించారు. ఆర్యమాంబ కొడుకు పోషణ బాధ్యతలు స్వీకరించి, శాస్త్రోక్తంగా ఉపనయం జరిపించింది. శంకరులు ఏకసంథాగ్రాహి, బాల్యంలోనే వేద విద్యలు, సంస్కృతం అభ్యసించారు. బాలబ్రహ్మచారిగా శంకరుడు ఒకరోజు భిక్షాటనం చేస్తూ ఒక పేదరాలి ఇంటికి వెళ్ళి భిక్ష అడుగగా, భిక్ష వేసేందుకు ఏమీ లేక, తన ఉపవాసాన్ని విరమించడం కోసం ఉంచుకొన్న ఉసిరికాయను దానం చేసింది. దానికి చలించిన శంకరులు, అశువుగా కనకధారా స్తోత్రాన్ని చెప్పారు. కనకధారా స్తోత్రంతో పులకించిన లక్ష్మీదేవి బంగారు ఉసిరికాయలు వర్షింపజేస్తుంది.

ఒకరోజు శంకరుని తల్లి ఆర్యమాంబ పూర్ణా నది నుండి నీళ్ళు తెచ్చుకుంటుండగా స్పృహతప్పి పడి పోయింది. అప్పుడు శంకరులు పూర్ణానదిని ప్రార్థించి, నదిని ఇంటివద్దకు తెప్పించారు.

మిగతా ప్రక్క పేజీలో . . .

**అనుమానం మనస్సులో చేరితే జీవితం అవమానానికి దగ్గర అవుతుంది – సాయిబాబా.**

13వ పేజీ తరువాయి . . .



ఆవిధంగా నదీ ప్రవాహ మార్గం మారేసరికి గ్రామ ప్రజలు శంకరులుజరిపిన కార్యానికి ఆశ్చర్యచకితులయ్యారు.

**సన్యాస స్వీకారము:-** సన్యాసం తీసుకొనే సమయం ఆసన్నమవడం శంకరులు తల్లి అనుమతి కోరారు. శంకరుడు సన్యాసం తీసుకొంటే తాను ఒంటరి నౌతానన్న కారణంతో తల్లి అందుకు అంగీకరించలేదు. ఒకరోజు శంకరుడు పూర్ణానదిలో స్నానం చేస్తూండగా ఒక మొసలి పట్టుకుంది. సన్యాసం తీసుకోవడానికి అంగీకరించమని, ఆ విధంగా మరణించే సమయంలోనైనా తాను సన్యాసిగా ఉంటాననీ తల్లిని కోరాడు. దానికి ఆమె అంగీకరించింది. దీనిని ఆతురన్యాసం అని సన్యాసిగా మారే మంత్రాలు జపిస్తూండగానే ఆశ్చర్యకరంగా మొసలి శంకరుని వదిలేసింది.

గురువు కోసం అన్వేషిస్తూ ఉత్తర భారత యాత్ర చేసే తలంపుతో తల్లి అనుమతి కోరుతూ **"ప్రాత:కాలం, రాత్రి సంధ్యా సమయాల్లో ఏ సమయంలోనైనా, స్మృహలో ఉన్నపుడూ, స్మృహలేనపుడూ నన్ను తలచుకోగానే, నీవద్దకు వస్తాను"** అని శంకరులు తల్లికి మాట ఇచ్చారు. తల్లి అంతిమ సమయంలో వచ్చి, అంతిమ సంస్కారాలు చేస్తాననీ చెప్పారు.

**గోవింద భగవత్పాదుల దర్శనం:-** తల్లి అంగీకారం తీసుకుని శంకరులు కాలడి విడిచి, గురువు కొరకు అన్వేషణలో నర్మదా నది వద్దకు వెళ్ళారు. నర్మద ఒడ్డున గౌడపాదుల శిష్యుడైన గోవింద భగవత్పాదులు ఉండే గుహ దర్శనం లభించింది. వ్యాసమహర్షి కుమారుడైన శుకుని శిష్యుడు గౌడపాదులు. ఆయన నివసించే గుహను చూసిన వెంటనే శంకరునికి అడవుల నుండి నడచి వచ్చిన అలసట అంతా ఒక్కసారిగా తీరిపోయింది. గౌడపాదుల శిష్యులైన గోవింద భగవత్పాదులకు నమస్కారం అని స్తోత్రం చెయ్యగా గోవింద భగవత్పాదుడు ఎవరునువ్వు అని అడిగారు. శంకరులు దశశ్లోకి సోత్రం చేస్తూ ఇలా అన్నారు-

**న భూమిర్నతోయం న తేజో నవాయుర్మఖంనేంద్రియం వా న తేషాం సమూహ:**
**అనైకాంతి కత్వా త్సుముప్త్యైక సిద్ధిస్తదేకోవ శిష్ట శ్శివ:కేవలోహం**

నేను నింగిని కాదు, భూమిని కాదు, నీటిని కాదు, అగ్నిని కాదు, గాలిని కాదు,ఎటువంటి గుణాలు లేని వాడిని, ఇంద్రియాలు కాని వేరే చిత్తంగాని లేనివాడిని.నేను శివుడను. విభజనలేని జ్ఞానసారాన్ని.

అటువంటి అద్వైత సంబంధమైన మాటలు పలికిన శంకరుని, గోవిందభగవత్పాదుడు జ్ఞాన సమాధి నుండి చూసి ఈ విధంగా అన్నాడు, **"స ప్రాహ శంకర స శంకర ఏవ సాక్షాత్" (సాక్షాత్తు భూమికి దిగి వచ్చిన పరమశివుడే ఈ శంకరుడు)**

శంకరులు వెంటనే గోవిందపాదులకు పాదపూజ చేశారు. గురువులకు పాదపూజ చేసే ఈ సాంప్రదాయం పరంపరగా నేటికి వస్తోంది. గురుసేవతోనే జ్ఞానార్జన జరుగుతుందని శంకరులు సర్వప్రపంచానానికి వెల్లడి చేశారు. గోవిందపాదులకు శంకరునికి బ్రహ్మజ్ఞానాన్ని, ఉపనిషత్తుల సారాన్ని నాలుగు మహావాక్యాలుగా బోధించారు. ఒకరోజు నర్మదా నదికి వరద వచ్చి, పొంగి పొర్లుతూ, గోవిందపాదుల తపస్సుకు భంగం కల్గించబోతుందడగా శంకరులు తన ఓంకార శక్తితో నదిని నిరోధించారు. గోవిందపాదుల వద్ద విద్యాభ్యాసం పూర్తయిన తరువాత గురువు ఆజ్ఞతో బ్రహ్మసూత్రాలకు భాష్యాలు వ్రాయడం కోసం పండితులకు నిలయమైన వారణాసి చేరుకున్నాడు.

**వారణాసిలో శంకరులు:-** గురువునాజ్ఞతలో శంకరులు వారణాసి చేరుకుని పవిత్ర గంగా నదిలో పుణ్యస్నానమాచరించి, విశ్వేశ్వరుని సన్నిధిలో కొంతకాలం గడిపారు. అయస్కాంతం ఇనుప రజనును ఆకర్షించినట్లు, వేదసూక్ష్మాలు శంకరునికి వారణాసిలో బాగా అవగత మయ్యాయి. వారణాసిలోనే సదానందుడు అనే బ్రహ్మచారి శంకరునికి ప్రథమ శిష్యుడయ్యాడు.

**మనీషా పంచకం:-** ఒకరోజు మధ్యాహ్నికం (మధ్యాహ్న కాలకృత్యాలు) తీర్చుకోవడానికి గంగా నదివైపు వెళ్తుండగా మార్గమధ్యంలో నాలుగు శునకాలతో ఒక చండాలుడు అడ్డువస్తాడు. అప్పుడు శంకరులు, ఆయన శిష్యుడు అడ్డు తప్పుకొనమనగా ఆ ఛండాలుడు ఈ విధంగా అడిగాడు.

***అన్న మయాత్ అన్నమయం అథవా చైతన్యమేవచైతన్యాత్,***
***ద్విజవర దూరీకృతం వాఞ్ఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛతి॥***

సర్వానికి మూలమైన అన్నం నుండి నిర్మితమైన ఈ శరీరం చండాలుడిలోనైనా, బ్రాహ్మణుడిలోనైనా ఒకేవిధంగా పనిచేస్తుంది. మీరు అడ్డు తప్పుకోమన్నది కనిపిస్తున్న ఈ శరీరాన్నా, లేక లోపలనున్న ఆత్మనా? ఆ విధంగా అయితే అది ద్వంద్వం అవుతుంది కాని అద్వైతం కాదు. ఆ మాటలు విన్న వెంటనే శంకరులు అంతరార్థం గ్రహించి సాక్షాత్తు పరమశివుడే నాలుగు వేదాలతో వచ్చాడని గ్రహించి మహాదేవుడిని **మనీషా పంచకము అనే ఐదు శ్లోకాలతో ప్తోత్రం చేశారు.**

శంకరునికి పరమశివుడు ఆయన తదుపరి కర్తవ్యాన్ని ఈ విధంగా వివరించాడు. **"వేదవ్యాసుడు క్రమబద్ధీకరించిన నాలుగు వేదాలకు అనుసంధానంగా ఉండే బ్రహ్మసూత్రాలకు భాష్యాలు వ్రాయాలి. ఆ మూలలకూ శిష్యులను పంపాలి."** ఇలా కర్తవ్యాన్ని బోధించి, ఆ పనులు అయ్యాక, నన్ను చేరుకుంటావు అని చెప్పి, శివుడు అంతర్థానమయ్యాడు.

**ప్రస్థానత్రయం:-** అలా శివుని అనుగ్రహంతో గంగలో పుణ్యస్నానం ఆచరించి, కాశీ నుండి బదరికి బయలుదేరారు. బదరిలో ఉన్న పండితుల సాంగత్యంతో, పండితగోష్ఠులతో పాల్గొంటూ పన్నెండేళ్ళ వయస్సులో బ్రహ్మసూత్రాలకు భాష్యాలు వ్రాశారు. వారణాసిలో ఉన్నప్పుడే ఉపనిషత్తులకు, భగవద్గీతకు, బ్రహ్మసూత్రాలుకు భాష్యాలు రాశారు. దీనినే ప్రస్థానత్రయం అంటారు. అనంతరం బదరి నుండి కాశీకి తిరిగి వెళ్ళి, ఆ భాష్యాల సారమైన అద్వైతాన్ని శిష్యులకు బోధించడం ప్రారంభించారు. శంకరాచార్యులు సనత్ సుజాతీ

మిగతా ప్రక్క పేజీలో . . .

14వ పేజీ తరువాయి. . . . . .



యం, నృసింహతపాణి, విష్ణుసహస్రనామ స్తోత్రము మరియు **"లలితా త్రిశతి"**లకు కూడా భాష్యాలు వ్రాశారు.

**వ్యాసమహర్షి:–**ఒకరోజు శంకరుడు గంగానది ఒడ్డున శిష్యులకు తాను చేసే ప్రవచనం ముగించి వెళ్తుండగా వేదవ్యాసుడు ఒక వృద్ధ బ్రాహ్మణుడి వేషంలో అక్కడకు వచ్చాడు. శంకరులు వ్రాసిన భాష్యాల మీద చర్చకు దిగాడు. 8 రోజుల చర్చ తరువాత, ఆ వచ్చింది సాక్షాత్తు వ్యాసుడేనని పద్మపాదుడు గ్రహించి, ఆ విషయం శంకరునికి చెప్తాడు. శంకరులు వ్యాసునికి సాష్టాంగ ప్రణామం చేసి, తన భాష్యాలపై ఆయన అభిప్రాయం కోరగా వ్యాసుడు సంతోషించి బ్రహ్మ సూత్రాలు అసలు అర్థాన్ని గ్రహించింది శంకరుడు మాత్రమేనని ప్రసంశించాడు.

వేదవ్యాసుడు నిష్క్రమించబోవడం చూసి శంకరుడు **"నేను చెయ్యవలసిన పని అయిపోయింది. నాకు ఈ శరీరం నుండి ముక్తి ప్రసాదించ"**మని వ్యాసుని కోరుతాడు. అప్పుడు వ్యాసుడు **"లేదు. అప్పుడే నీవు జీవితాన్ని చాలించరాదు. ధర్మ వ్యతిరేకులనేకులను ఎదుర్కోవలసిన అవసరం ఉంది. లేకపోతే, నీ కారణంగా రూపుదిద్దుకుని, ఇంకా శైశవ దశలోనే ఉన్న ఆధ్యాత్మిక స్వేచ్ఛానురక్తి అర్థాంతరంగా అంతరించే ప్రమాదం ఉంది. నీ భాష్యాలను చదవగా కలిగిన ఆనందంలో నీకు వరాన్నివ్వాలని అనిపిస్తోంది. బ్రహ్మ నీకిచ్చన 8 సంవత్సరాల ఆయుర్థాయానికి అగస్త్యాది మునుల అనుగ్రహంతో మరో ఎనిమిది ఏళ్ళు తోడయింది. పరమశివుని కృపచేత నీకు మరో 16 ఏళ్ళు ఆయుష్షు లభించుగాక"** అని దీవిస్తాడు.

**శంకరాచార్యుని శిష్యులు:–**శంకరునికి అనేకులు శిష్యులుగా ఉండిరి. ఆయన ప్రజ్ఞాపాతవాలకు కొందరు. చర్చలద్వారా ఓడింపబడిన వారు మరికొందరు ఇలా అనేకులు ఆయన శిష్యులుగా ఉండేవారు వారిలో అతి ముఖ్యులు కొందరు కలరు.

**పద్మపాదుడు:–**శంకరుని కాశీ ప్రయాణంలో ఒక బ్రహ్మచారి ఆయన వద్దకు వచ్చి నేను బ్రాహ్మణుడను. నా పేరు సనందుడు. నాది చోళ దేశం మహాత్ములను దర్శించి జ్ఞానాన్ని ఆర్జించాలని వచ్చాను. మీ వద్ద శిష్యునిగా ఉండే వరమిమ్మని ప్రార్థించారు. అలా శంకరునకు అత్యంత ఆత్మీయునిగా మారాడు సదానందుడు శంకరునికి అత్యంత సన్నిహితంగా ఉండడవల్ల తోటి శిష్యులకు కొద్దిగా అసూయగా ఉండేది. ఆదిశంకరుడు గ్రహించి వారిలోని ఆ అసూయను పోగొట్టదలచారు. ఒకరోజు గంగానదికి ఆవల ఉన్న సదానందుడిని పిలిచారు. వెంటనే సదానందుడు నది మీద నడుచుకొంటూ ఈవలకు వచ్చాడు. నదిమీద సదానందుడు అడుగు వేసినచోటల్లా మునిగిపోకుండా పద్మాలు వచ్చాయి. ఈఅది చూసి తోటి శిష్యులు, సదానందుడిపై అసూయ పడ్డందుకు సిగ్గుపడ్డారు. అప్పటి నుండి సదానందుడు పద్మపాదుడు అయ్యాడు. పద్మపాదునికి సంబంధించిన మరొక కథ. శ్రీశంకరులు శ్రీశైల పరిసరములలో చాలా కాలం తపస్సు చేశారు. శంకరులు తపస్సు చేసుకొంటూ ఈ పరిసరాలలో హిందూ ధర్మ ప్రచారము చేయుచున్న కాలమందు శంకరులు చేయు కార్యములు నచ్చని కొందరు ఆయనను అంతమెందించు యత్నముతో ఆ పరిసరాలయందు భీభత్సము సృషించుచున్న ఒక పెద్ద దొంగలముఠానాయకుని రెచ్చగొట్టి కొంత ధనమునిచ్చి పంపించారు. అతడు ఇదే ప్రదేశమున పెద్ద కత్తితో మాటు వేసి తపమాచరించుచున్న శంకరుని వెనుకగా ఒకవేటున తల ఎగరగొట్టు ప్రయత్నమున ముందుకురికెను. ఇక్కడ ఇది జరుగుచున్న సమయమున శంకరుని ప్రధాన శిష్యుడైన పద్మపాదుడు మల్లిఖార్జునుని దేవాలయమున ఈశ్వరుని ధ్యానించుచూ కూర్చొని ఉండెను. ఈశ్వరునే మనసున ఉంచి ధ్యానిస్తున్న అతనికి హఠాత్తుగా ఈ దృశ్యము కనిపించెను. వెంటనే అతడు మహోదృగ్గుడై శ్రీలక్ష్మీనృశింహుని వేడనారంభించెను. ఇక్కడ శంకరుని వధించుటకు ఉరికిన ఆ దొంగలనాయకునిపై ఎటు నుండో హఠాత్తుగా ఒక సింహము దాడి చేసినది. అతడి శరీరాన్ని ముక్కలుముక్కలుగా చీల్చివేసి ఎట్లు వచ్చినదో అట్లే మాయమయినది. తదనంతరము మిగిన శిష్యులకు ఈ విషయము తెలిసి పద్మపాదుని శక్తికి అతనికి శ్రీశంకరుల యందు భక్తికి అతనిని అభినందించారు.

**కుమారిల భట్టును కలవడం:–** తన 15వ ఏట శంకరులు ప్రయాగలో ఉన్న కుమారిలభట్టును కలవాలని నిర్ణయించుకొని బయలు దేరారు. భట్టు వేదాలను తంతు లేదా ఆచార సంబంధమైన కార్యాలకు వినియోగించే వైదిక వృత్తికి చెందిన వ్యక్తి. ఒకప్పుడు తాను నేర్చుకున్న బౌద్ధమతసిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రవర్తించి గురుద్రోహం చేసిన కారణంగా పశ్చాత్తాపంతో అగ్నిలో ప్రవేశించి ప్రాయశ్చిత్తం చేసుకునే ప్రయత్నాల్లో భట్టు ఉన్నాడు. శంకరులు ప్రయాగ చేరే సమయానికి భట్టు ఊకతోచేసిన అగ్ని గుండంలో నిలబడి ఉన్నాడు. భట్టు శంకరుని గుర్తించి, బౌద్ధానికి వ్యతిరేకంగా తాను చేసిన పనిని శంకరునికి వివరిస్తాడు. శంకరుడు రాసిన భాష్యాల గురించి తనకు తెలుసుననీ, వాటికి వార్తికలు (వివరణ్మాతక వ్యాసాలు) వ్రాయాలన్న కోరిక తనకు ఉన్నదని కూడా వెల్లడిస్తాడు. ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్న తన నిశ్చయం కారణంగా వార్తికలు వ్రాయలేనని, మహిష్మతిలో ఉన్న తన శిష్యుడైన మండనమిశ్రుడు వ్రాస్తాడని చెప్పాడు. శంకరుని దర్శనంతో తన సర్వపాపాలు హరించాయని అన్నాడు. అప్పుడు శంకరుడు **"శివుని పుత్రుడైన కుమారస్వామిగా నన్ను నేనెరుగుదును. నీ చెంతకు పాపాలు చేరవు. అగ్ని నుండి నిన్ను రక్షిస్తాను.నా భాష్యాలకు వార్తికలు రచించు"** అని కోరాడు భట్టు అందుకు నిరాకరించి, మహిహ్మతిలో ఉన్న తన శిష్యుడైన మండన మిశ్రుని తర్కంలో ఓడించి, శిష్యునిగా చేసుకునే, అతనిచేత వార్తికలు వ్రాయించమని శంకరునితో చెప్పాడు.

**బట్టిపాదుడు:–**బట్టి పాదుడు వేదవేదాంగాలు చదివిన జ్ఞాని. అతడు పుట్టేనాటికి బౌద్ధమతం వ్యాప్తి జరిగి ఉన్నది. వైదిక

మిగతా ప్రక్కపేజీలో . . .

15వ పేజీ తరువాయి . . ..

ధర్మాలను హిందూ మత సిద్ధాంతాలను వ్యాప్తిచేయాలని అనుకున్న భట్టిపాదుడు ముందు బౌద్ధం గురించి తెలుసుకుంటే తప్ప దానిలో తర్కం చేయలేనని బౌద్ధ భిక్షువుగా వేషం ధరించి ఒక బౌద్ధ మత గురువు వద్ద బౌద్ధ శాస్త్రాలను గురించి తెలుసుకోసాగాడు. ఒకనాడు ఒక బౌద్ధ భిక్షువు హిందూ మతమును విమర్శించుచుండగా సహింపక వాదించుటతో వారతడిని మేడపైనుండి పడదోయగా ఒక కన్నుపోతుంది. దీనిపై ఆ రాజ్యరాజు విచారణ చేయగా బౌద్ధ సన్యాసులతో ప్రసంగానికి పూనుకొని వారిని ఓడించి సభలో వేద ప్రభావం బోధించగా,రాజు వేద ప్రభావం గురించి చెప్పిన మిమ్ముపై నుంచి తోసివేసిన ఎలా పడినారు అని అడుగగా అది హఠాత్తుగా నేను ఏమరుపున ఉండగా జరిగినది. మీరు ఇపుడు పరిక్షించవచ్చు అని చెప్పగా రాజు మేడమీద నుండి త్రోయమని చెపుతాడు. భట్టి పాదుడు వేదపురుషుని ధ్యానిస్తూ వేదమే ప్రమాణమైతే నాకెటువంటి హానీ జరుగదు అను కొంటూ దూకగా ఏ విధమైన దెబ్బలు తగలక వచ్చిన బట్టీపాదుని మరొక పరీక్షకు ఆహ్వానించి ఒక కాళీ కుండ తెప్పించి అందులో ఏమున్నది అని అడుగగా శ్రీమహావిష్ణువు ఉన్నాడని చెపుతాడు. అందులో రాజుకు భోగశయనుడైన శ్రీమహావిష్ణువు దర్శనం ఇవ్వడంతో వేదాలను,శాస్త్రాలను మాత్రమే ప్రమాణం గానమ్మి వైదిక ర్మలు ఆచరించని బౌద్ధభిక్షువులందని చంపమని ఆదేశిస్తాడు. దానితో అతని గురువుతో సహ అందరిని చంపగా గురువును చంపినను, బౌద్ధంలో ఉండగా ఈశ్వరుడే లేడని అన్నాను. ఇలా అనేక తప్పులు చేసిన నాకు చావే శరణ్యం అని తలచి చితి పేర్పించి కాల్చుకోడానికి తయారుకాగా శంకరుడు అక్కడకు వచ్చి వారిస్తాడు. తన సూత్ర భాష్యానికి వార్తికము రచించమని అడుగుతాడు. తనకు సాటికల మండనమిశ్రుడి ద్వారా ఆ కార్యము నెరవేర్చమని, శంకరుని చేతి మీదగా మోక్షము ప్రసాదించమని వేడుకొనగా శంకరుడు అంగీకరించి అతనికి బ్రహ్మ రహస్యాన్ని ఉపదేశించి ముక్తి ప్రసాదిస్తాడు.

**మండన మిశ్రునితో తర్క గోష్ఠి:-**మహిష్మతిలో మండన మిశ్రుని ఇంటికి వెళ్ళిన సమయానికి మండన మిశ్రుడు తన తపోశక్తితో వ్యాసభగవానుడిని, జైమిని మహా మునిని ఆహ్వానించి, వారికి అర్ఘ్యపాద్యాలు ఇస్తున్నాడు. శంకరుడు ఇంటికి రావడం గమనించి, తన ఇంటిలో సన్యాసులకు ప్రవేశం లేదని, అందువలన స్వాగతం పలకనని చెప్పాడు. అయితే మహర్షుల ఆదేశంతో శంకరుని లోపలికి ఆహ్వానించాడు. తరువాతి రోజున చర్చ జరపాలని నిర్ణయించుకున్నారు. న్యాయనిర్ణేతలుగా వ్యాసుడు, జైమినిలను ఉండమని అభ్యర్థించగా మండనమిశ్రుని భార్య అయిన ఉభయభారతి సాక్షాత్తూ




సరస్వతీ స్వరూపమని, ఆమెను న్యాయనిర్ణేతగా ఉంచి గోష్ఠి జరుపమని వారు చెప్పారు. ఉభయభారతీ మధ్యవర్తి ఉం డటానికి అంగీకరించి, వాళ్ల ఇద్దరి మెడలలోనూ రెండు పూలమాలలు ఉంచి, వాదనసమయంలో ఎవరి మెడలో పూలమాల ఒడలిపోతే వాళ్లు ఓడిపోయినట్లు అని చెప్పింది. వాళ్లిద్దరూ వాదన ప్రారంభించిన తర్వాత కొంతసేపటికి మండన మిశ్రుని మెడలోని మాల ఒడలిపోయింది. కాని, భర్త శరీరంలో భార్య సగం కనుక తనను కూడా ఓడిస్తే కాని తన భర్త ఓడినట్లు కాదని ఉభయభారతి చెప్పింది. శంకరులు దానికి అంగీకరించారు. ఉభయభారతి ఎన్నో చిక్కు ప్రశ్నలను శరపంపరగా సంధించగా, శంకరులు అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెప్పగలిగినా, ఆమె చివరిగా అడిగిన మన్మథ కళలెన్ని వాటి స్వరూపార్థాలేమిటి, శుక్ల పక్షలందు స్త్రీ పురుషులలో జరిగే మార్పులేమిటి అని అడిగింది. బ్రహ్మచారియైన శంకరుడు వాటిని గురించి తెలుసుకునే ఉద్దేశ్యంతో జవాబులు చెప్పేందుకు కొంతకాలం గడువు ఇమ్మని అడిగాడు.

**కామరూప విద్య:-**శంకరుడు వందమంది భార్యలు కల అమరకుడు అనే రాజు చనిపోవుట గమనించి శిష్యులతో తన శరీరమును కాపాడమని చెప్పి రాజు శరీరంలో ప్రవేశించి అమరకునిగా నూర్గురు భార్యలతోనూ అనంగతంత్ర పాండిత్యంలో కల, శ్రద్ధ, ప్రీతి, రతి, ధృతి, కీర్తి, మనోభవ, విమల, మోదిని, గోర, మధనోత్పాదిక, మద, దీసిన, వశకరి, రంజని, మోహిని, అనే పదిహేను కళలూ నేర్చి తన శరీరంలో ప్రవేశించి ఆమెను పరాభూతురాలిని చేశాడు. చివరికి మండనమిశ్రుడు తన ఓటమిని అంగీకరించాడు.అప్పుడు అతనికి శంకరులు సన్యాసాన్నిఇచ్చి, తన శిష్యునిగా స్వీకరించి, సురేశ్వరాచార్యుడుగా ప్రసిద్ధుడవుకమ్మని ఆశీర్వదించాడు.

**దిగ్విజయ యాత్రలు:-**తరువాత శిష్యులతో కలిసి శంకరులు మహారాష్ట్ర దేశంలోని పుణ్యక్షేత్రాలను, శ్రీశైలం వంటి ఇతర క్షేత్రాలను సందర్శించారు. శ్రీశైలంలో **"శివానందలహరి"** స్తోత్రాన్ని రచించారు. మాధవీయ శంకర విజయం ప్రకారం ఒక కాపాలికుడు శంకరుని సంహరింపబోయినప్పుడు శంకరుని శిష్యుడు పద్మపాదుడు దేవుని ప్రార్థించాడు. అపుడు శ్రీనృసింహుడు శంకరుని రక్షించాడు. ఆ సందర్భంలోనే శంకరుడు శ్రీలక్ష్మీనృసింహ స్తోత్రంతో దేవుని స్తుతించారు. ఈ స్తోత్రాన్నే **కరావలంబ స్తోత్రం** అని కూడా అంటారు. తరువాత శంకరులు గోకర్ణంలో హరిశంకరమందిరాన్ని, కొల్లూరులోని మూకాంబిక మందిరాన్ని దర్శించారు. కొల్లూరులో మూగ వాడనిపించిన ఒక యువకుడు హస్తామలకాచార్యుడనే పేరుతో శంకరుని శిష్యుడైనాడు. తరువాత శంకరులు శృంగేరిలో శారదాపీఠాన్ని స్థాపించారు. తోటకాచార్యుడు శంకరుని శిష్యుడయ్యాడు పిదప శంకరులు దక్షిణ, ఉత్తరదేశాలలో తన **"దిగ్విజయం"** సాగించారు. హిందూ, బౌద్ధ పండితులను వాదనలలో ఓడించి అద్వైతాన్ని ఒప్పించారు. కేరళ, కర్ణాటక, సౌరాష్ట్ర దేశాలలో శంకర దిగ్విజయం సాగింది. గోకర్ణం, సోమనాథ, ద్వారకా, ఉజ్జయినిలను దర్శించారు. బాహ్లిక దేశంలో జైనులను వాదంలో ఓడించారు. కాష్మీర, కాంభోజ దేశాలలో తాంత్రికులను కలుసుకున్నారు.

సమాప్తం






# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.



దశరథ మహారాజు సుమంత్రునితో నీవు రథమును తెమ్ము. వీరు ముగ్గుర్నీ వనములకు రథముపై తీసుకుని వెళ్లుము – అంటూ, దు:ఖభాజనుడై తిరిగి భూ శయనుడాయెను. ఆయన కనుల వెంట ప్రవాహముగా అశ్రుధారలు వర్షించుచుండెను. రాముడు దశరథునకు ప్రదక్షిణ నమస్కారములేసి రథమునెక్కెను. సీతయు రాముని అనుసరించి రథమునదిరోహించెను. లక్ష్మణుడు రెండు ధనువులు, తూణీరములను ధరించి. రథమునెక్కి సుమంత్రుణ్ణి, రథసారధిని రథము పోనిమ్మని ఆజ్ఞాపించెను. రథము బయలు దేరుతున్నప్పుడు దశరథుడు **“సుమంత్రా, రథమునాపుము”** అనెను. రాముడు **“పదపద”** యని హెచ్చరించుటనే రథమును సారధి ముందుకు త్రోలెను. దశరథుడు మూర్ఛితుడై నేలకూలిన గజములా కనులు మూసెను. అయోధ్యపురిలోని ఆబాలగోపాలమూ, మునులూ, బ్రాహ్మణ శ్రేష్టులూ **“రామా రామా ఒక్కమారు నిలుపుము”** అంటూ రథము వెంట అశ్రు నయనములతో పరుగులెట్టిరి. దశరథుడు తేరుకుని, రోదిస్తూ **“నన్ను కౌసల్య మందిరమునకు కొనిపోవుడు. దుఖ: భాజనుడనైన నా ప్రాణములు కొంత కాలమైననూ నిలువరింపగలవు, ఆ పైన నేను ఎలాగూ జీవించును, రామునితో నాకు చిరకాల వియోగము తప్పదు.** అంటూ కౌసల్య మందిరము చేరి మరల మూర్ఛితుడాయెను. కొంత వడికి తెలివి కలిగి స్వయంకృతమునకు లజ్జితుడాయెను.

అట రాముడు తమసానదీ తీరమును చేరెను. సుఖముగ నుంటూ రాత్రివేళ నిరాహారియై, నీరునుమాత్రమే ద్రావుచు, సీతా సమేతుడై ఒక వృక్షము క్రింద నిదురించుచుండెను.


లక్ష్మణుడు ధనుర్ధారియై సుమంత్రుని తోడ కాపలాకా యుచుండెను. అనుసరించి వచ్చిన పురజనులందరూ సమీపమునే నిదురించుచుండిరి. శ్రీరాముణ్ణి తిరిగి అయోధ్యకు వచ్చిననేని అయోధ్యకు మరలుదము, లేనిచో ఆయనతో అరణ్యమునకే ఏగుదము అను కృత నిశ్చయముతో ఉండిరి. వారి నూరడించుట కష్టమగునని, ఇప్పుడే పయనమగుదుము గాకయని – సుమంత్రుని రథము కొని తెమ్మని ఆదేశించి, రథము నదిరోహించి, వడివడిగా అయోధ్యకు బయలుదేరినట్టు బయలుదేరి, కొంత దూరము పయనించి, తిరిగి వనమునకు బయలుదేరిరి. ఉష: కాలమున పురవాసులు మేల్కాంచి, శ్రీరాముని జాడగానక మిక్కిలి దు:ఖిస్తూ రథచక్రములు తిరిగి అయోధ్యకు మరలిన జాడగని, అయోధ్యకు ఏగిరి. అనుదినమూ సీతా రాములనే తలచుకొనుచూ, రాముని రాక నెదురుచూచుచు నివసింపసాగిరి.

సుమంత్రుడు నడిపిస్తున్న సీతా రామలక్ష్మణుల రథము శృంగ భేరపురము చేరువనే ఉన్న గంగానదీ తీరమును చేరెను. గంగను దర్శించిన రాముడు గంగకు నమస్కరించి, అందు స్నానమాచరించి, తీరమునే ఉన్న శింశుపా వృక్షపు నీడన కూర్చుండెను. గుహుడు తన పరిజనముల ద్వారా రాముడొచ్చిన వార్త వినెను. వెంటనే భక్తితో, ఫలపుష్పాదులతో, శింశుపా వృక్షము కడకు వచ్చి, రాముని సన్నిధి నుంచి, సాష్టాంగ దండప్రమాణం చేయగా, రాముడతని రెండు చేతులెత్తి కౌగలించుకొని, కుశలమలడుగగా – **రామా! నేను ధన్యుడనైతినయా! మీ ఆలింగనముతో మీ శరీర స్పర్శ నాకు బ్రహ్మానందము కల్గించినది. నీకై తెచ్చిన యీ ఫలాదులను స్వీకరించుడు. నగరానికి వచ్చి నా గృహమును పావనము చేయుడు”** అని ప్రార్ధిస్తూ, **నేను మీ దాసుడను. స్వామీ! అనుగ్రహించండి”** అని కోరగా **మిత్రమా! ఈ పదునాలుగు సంవత్సరములూ గ్రామముగానీ, నగరము గానీ ప్రవేశింపను, అన్యులొసగిన ఫలమూలాదులు స్వీకరింపను. నీవన్నట్టు ఈ రాజ్యమంతయూ నాదే! నీవు నాకు అత్యంత ప్రియ సుఖుడవు అని బదులు పలుకుతూ, మర్రిపాలు తెప్పించి కేశపాశములకు రాసుకుని జటాజూట ధారియై – సీతాలక్ష్మణ సమేతుడై జలము త్రాగెను. ధనుర్ధారియైన లక్ష్మణుడు గుహునితో కావలియుండెను. గుహుని కనుద్వయము నుండీ జలజలా అశ్రువు లోడుచుండగా – సోదరా లక్ష్మణా – చూచితివా దివ్యాంత:పురమున స్వర్ణ పర్యంకమున శయనించెను. రాముడు సీతా సమేతుడై నేలను పరుపబడిన కుశపత్రమమగు శయ్యనే నిదురించినాడు. ఈ రాముని కీదశకు కైకేయి కారణమాయెను. మందర బుద్ధి ననుసరించి కైకేయి ఘోర పాపము చేసినది”** అని గుహుడనంగనే –

సోదరా, గుహరాజా! ఒకని సుఖమునకు గానీ దు:ఖమునకు గానీ ఎవరో కారణమనుకొనుట సరికాదు. మనుజుని పూర్వకృత ఖర్మమే అతని సుఖదు:ఖములకు కారణమగుచుండును సుఖదు:ఖములు కలిగించు వారెవ్వరునూ లేరు. ఒరులెవ్వరో కారణమని తలంచుట తెలివితక్కువ తనము. నేను చేయుచున్నానని అనుట మిధ్య. జనులు తమ తమ కర్మపాశములతో కట్టబడి ఉన్నారు. మనుజుడు స్వయముగా కర్మలు ఆచరించి, తదానుసారం మిత్రుడు, శతృవు, ఉదాసీనుడు, ద్వేషి, మధ్యస్థుడు, బంధువులు, శ్రేయశ్శీలి అనిపించుకుంటున్నాడు. ప్రారబ్దానుసారం సుఖదు:ఖాదులేవి ప్రాప్తించిననూ అనుభవించుచూ సదా ప్రసన్న చిత్తుడై మనుజు డుండవలెను. నాకు భోగములు కలుగుట యందుగానీ, పోవుట యందు గానీ కించిత్తు అపేక్షలేదు. భోగములు వచ్చినను రావచ్చును, పోయినా పోవచ్చును, మనము అధీనులము కాము. ఎవడు ఏ శుభాశుభకర్మములనుభవించునో అతడు అవశ్యము అనుభవించవలసి ఉండును. దీనినెవరూ తప్పింపలేరు. కావున

మిగతా ప్రక్క పేజీలో...

17వ పేజీ తరువాయి . . .



శుభాశుభ కర్మ ఫలము ప్రాప్తించగనే సంతోషమునో, శోకమునో పొందుట నిరర్థకం. విధాత వ్రాతను దేవదానవులలో ఎవరునూ తప్పించుకుని పోలేరు.

**మనుష్య శరీరము పాపపుణ్యముల ఫలముగా, సుఖ దు:ఖమయముగానే ఉండును. సుఖము వెనుక దు:ఖము, దు:ఖము వెనుక సుఖము రేయింబవళ్లులా కలుగుచునే ఉండును. ఈ రెండును సర్వదా, నీరు బురదలవలె ఒకదానితో ఒకటి కలిసి యుండుట సహజము.** విజ్ఞులు అంతయు మాయయేనను భావం కలిగి, ఇష్ట అనిష్ట ప్రాప్తియందు ధైర్యము వహించి, సుఖదు:ఖముల ననుభవింపవలెను. వీరిరువురూ ఇలా సంభాషించుకుంటూండగానే సూర్యోదయమయ్యెను. రాముడు యధావిధిగా ప్రాత:కార్యములు తీర్చుకుని గుహునితో మిత్రమా! ఓ చక్కటి నావను తెమ్ము - అనగా గుహుడదు నావను తెచ్చెను. తొలుత సీత నావనధిరోహించెను. అనంతరము శ్రీరాముడు గుహుని హస్తమునందుకొని నావను ప్రవేశించెను. లక్ష్మణుడు ఆయుధములను పడవలో నుంచి నావనధిరోహించెను. నావ నడి గంగకు రాగానే సీతమ్మ చేతులు జోడించి, **"దేవి గంగమ్మ తల్లీ - నా నమస్కారము లందుకొనుము. వనవాసము నుండి రామలక్ష్మణ సహితముగా మరలి వచ్చి, నిన్ను పూజించెదను తల్లీ"** అని వందనం చేస్తూ విన్నవించినది. అందరూ గంగను దాటిరి.

గంగను దాటించిన తరువాత గుహుడు **"రఘురామా! నన్ను మీతొ వచ్చుటకు అనుగ్రహింపుడు. లేకున్న నేను ఇక్కడనే ప్రాణములు విడిచెదను"** అనగా రఘువంశ కులభూషణుడు **"నిషాదరాజా! నేను పదునాలుగేండ్లు దండకారణ్యమున ఉండి మరలి వచ్చెదను. సత్యమునే పలుకుచున్నాను. నా పలుకులెపుడు మిధ్యకానేరవు"** అని మరి మరి గుహుణ్ణి ఊరడించి, సీతా లక్ష్మణ సమేతుడై ప్రయాణమును కొనసాగిస్తూ, వారు భరద్వాముని ఆశ్రమమును చేరిరి. అక్కడున్న వారి శిష్యునితో - **దశరథ కుమారుడైన రాముడు సీతాలక్ష్మణ సమేతుడై ఆశ్రమ వెలుపల వేచి యున్నా"**డని భరద్వాజమునీంద్రులకు తెలుపుడు - అని చెప్పంగనే ఆ విషయ మా బ్రహ్మచారి వేగిరముగ వెళ్లి, మునివర్యునికి తెలియచేసెను.


మిగతా వచ్చే సంచికలో . . .

## చంద్రబాబును కలిసిన బ్రాహ్మణ సమాఖ్య నాయకులు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ యూత్‌నాయకులు ద్రోణంరాజు రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాఖ్య (శంకరశర్మ ప్యానల్)కు చెందిన అధ్యక్షులు శ్రీకాంత్,ప్రధానకార్యదర్శి సతీష్‌శర్మ తదితరులు మన్మధ ఉగాది రోజున కలిసారు.బ్రాహ్మణులకు అండగా ఉండాలని,బ్రాహ్మణ అభ్యున్నతి కృషిచేయాలని వారు కోరారు.

## శంకరశర్మకు "బ్రాహ్మణ తపస్వి" బిరుదుప్రదానం



ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత ఏ.ఐ.బి.యఫ్ ముఖ్య సలహాదారులు అయిన కోట శంకర శర్మకు తూర్పుగోదావరికి చెందిన భార్గవసేన వారు,తూర్పుగోదావరి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘవారు సంయుక్తంగా ఉగాది సందర్భంగా మార్చి 22వతేదీన రాజమండ్రి గౌతమిఘాట్‌లోని అక్షరకోటి గాయత్రి పీఠం ఆవరణలో **"బ్రాహ్మణ తపస్వి"** అను బిరుదు ప్రదాన చేస్తూ, ఆయనకు ఘన సన్మానం గావించారు.బ్రాహ్మణ గర్జన రూపశిల్పి అయిన శంకరశర్మ 70వ సంవత్సరాల వయసులో కూడా బ్రాహ్మణులకు చేస్తున్న సేవలు వక్తలు కొనియాడారు.వీరితోపాటు వివిధ రంగాలకు చెందినఐదు మందికి **"భార్గవశ్రీ"** పురస్కారలు ప్రకటించారు.భార్గవ సేన తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.




## త్రిపురాంతక మహాక్షేత్రములో మహాశివరాత్రి సందర్భంగా "యజ్ఞోపవీతం"పత్రిక పాఠకులు భక్తిశ్రద్ధలతో వ్యయప్రయాసలకోర్చి విరాళాలు వసూలు చేసిన మహాశివుని ఆత్మీయుల జాబిత :-



ఫిబ్రవరి నెలాఖరుకు వరకు అందిన వాటిని "యజ్ఞోపవీతం" మార్చి సంచికలో ప్రచురించాము.మిగతావి ఏప్రిల్‌ౕలో ప్రచురిస్తున్నాము. పాఠకులు గమనిచగలరు.

| | | |
|---|---|---|
| శ్రీరాధాకృష్ణమూర్తి,నెల్లూరు రూ.2,400 | శ్రీయం.సాంబశివరావు,విజయనగరం రూ.1080/- | శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,రూ.11,00/ |
| శ్రీయం.సాంబశివరావు,విజయనగరం రూ.1080/- | శ్రీపూర్ణయ్యశాస్త్రి,విజయవాడ రూ.400/- | డా॥స్వరూప్,భీమవరం,రూ.1,666/- |
| డా॥రాధాకృష్ణమూర్తి,కదిరి,రూ.500/- | శ్రీటి.యస్.యన్.మూర్తి,హైదరాబాద్ రూ.1000/- | డా॥యన్.వి.బి.రామారావు,భీమవరం,రూ.1,594/- |
| శ్రీబి.శ్రీధరరావు,విజయవాడ,రూ.700/- | శ్రీయం.యస్.శర్మ,రైల్వేకోడూరు,రూ.550/- | శ్రీబి.రవిబాబు, రూ.863/- |
| శ్రీఐ.వెంకటేశ్వరశర్మ,హైదరాబాద్,రూ.250/- | శ్రీసి.హెచ్.వి.యస్.ఆంజనేయులు,విజయవాడ,రూ.500/ | శ్రీయస్.వి.రాఘవరావు,రూ.1025/- |
| శ్రీకె.వి.రమణమూర్తి,నెల్లూరు,రూ.2,500/- | శ్రీసి.హెచ్.బి.యస్.సాయిరాం,విజయవాడ,రూ.500/ | శ్రీటి.సుబ్బశర్మ,చిత్తూరు,రూ.1810/- |
| శ్రీకె.శ్రీరామరావు,బొమ్మూరు,రూ. రూ.400/ | శ్రీటి.యస్.కృష్ణమూర్తి,రూ.1750/- | శ్రీవి.శ్రీధర్,మచిలీపట్నం,రూ.2,400/- |

హడావుడిగా ఏ పని చేసినా నష్టమే, నిదానంగా తెలివిగా చేసే వాళ్ళకి విజయం లభిస్తుంది.



# వేదమంత్రముల స్వరముల ప్రభావము

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ **తెలకపల్లె విశ్వనాథశర్మ**,యం.ఏ.,హైదరాబాద్.

*మంత్రోహీనస్స్వరతో వర్ణతోవా మిథ్యా ప్రయుక్తో నత దర్థ మహాసవాగ్వజ్రో యజమానం హి నస్తి యథేంద్ర*


**పూ**ర్వము 21 ప్రజాపతులలో కశ్యప ప్రజాపతి త్వష్టు ప్రజాపతి ఇత్యాదులు ముఖ్యులు. కశ్యప ప్రజాపతి సృష్టి దేవతలు రాక్షసులు, పాములు, పక్షులు, త్వష్ట ప్రజాపతి సృష్టి విశ్వరూపాచార్యులవారు. ఆయన త్రిశురుడు. మూడు ముఖములు కలవాడు. చాలా గొప్ప ప్రభావము కలవాడు. అప్పుడప్పుడు ఇంద్రునికంటే గొప్ప ప్రభావములు చూపెడివాడు. అప్పుడు ఇంద్రుడు ఓర్వలేక ఉపాయములతో ఆ విశ్వరూపాచార్యులవారిని సంహరించెను. దానికి కోపించిన త్వష్టు ప్రజాపతి ఇంద్రుని సంహరించుటకై ఒక అభిచారిక (చేతబడిలాంటిది) హోమము చేసెను. ఇంద్రుని పైన కోపముతో మంత్రములను ఉచ్చరించుచు హోమము చేయుచున్నాడు కనుక తప్పు స్వరము పలికి హోమము చేసెను. **ఇంద్ర శత్రుర్ వర్ధస్వస్వాహా అని త్రు అను దానికి ఉదాత్తమున్నచో ఇంద్రశత్రువను** పదము అంతోదాత్తమగును. ఇప్పుడు తత్పురుష సమానమగును. ఇంద్రుని యొక్క శత్రువు అనగా చంపువాడు అని అర్థమువచ్చును. (షష్టి తత్పురుష సమాసము) కాని **ఇంద్రు శత్రుర్ వర్ధస్వ స్వాహా అని ఇ అను దానిని ఉదాత్తముగా పలికెను.** అప్పుడు ఆ సహాసము అద్యుదాత్తమగును. అప్పుడు బహువ్రీహి సమానమై ఇంద్రుడే చంపువాడు పుట్టుగాక అను అర్థము వచ్చెను. దాని వలన వృత్రసురుడు పుట్టి ఇంద్రుడే చంపువాడుగా కలవాడైనను ఇతరులు చంపలేరు కనుక చాలా గొప్పవాడుగా ఉండెను. కాని ఆయనకు కూడా మంత్రములో తప్పు స్వరము వచ్చినది తెలిసి ఇంద్రుని తప్పించుకొని తిరుగుచుండెను. ఋగ్వేదములో **"యశ్శంబర: పర్వతేషు క్షియంతం చత్వారింశ్యాం శరద్యనవ విందత"** అనగా ఇంద్రుడు వృత్రసురునికై వెతికి ఎప్పుడైనను ఇతడు పక్కలో బల్లెము వాడే అని వెతుకుచుండగా పర్వత గుహలయందు కనుగొనెను. తర్వాత శత్రుత్వముతో వృత్రసురుని సంహరించుట కష్టము అని అతనితో మైత్రి నెరపెను. తర్వాత ఒకనాడు ఇద్దరు మిత్రులు సముద్రపు ఒడ్డున తిరుగుచుండగా ఆ సముద్రపు నురుగులో చిక్కని నురుగులో వజ్రాయుధము కనపడకుండా దాగియుండెను. అందులో శ్రీమహావిష్ణువు ప్రవేశించి ఆయన రాక్షసి సంహర్త కనుక దానితో వృత్తాసురుని కొట్టగా వృత్రసురుడు మరణించెను. ఆ విధముగా ఒక తప్పు స్వరమువలన ఇంత అనర్థము వచ్చినది. వృత్రసురుడు అనగా వర్షము కురువకుండా బిగపట్టువాడు. ఇంద్రుడు అనగా పిడుగు అను వజ్రాయుధముతో ఆ బిగపట్టుట కొట్టి వర్షమును ప్రసాదించువాడు అని కూడా ఇతిహాసము చెప్పుచున్నది.

కాబట్టి ఓ యజ్ఞోపవిత ధారులారా! అపరవార స్వరములు చెప్పి నాశనము కాకండి. **మా** అనుపదము **అనుదాత్తాముగా పలికినచో నన్ను అని అర్థము అదే పదమును ఉదాత్తముగా పలికినచో వద్దు అని అర్థము. కాబట్టి తగుదుమమ్మ అని నవగ్రహహోమ మంత్రములు రాకున్నను ధనము కొరకు వ్రాసుకొని స్వరము తెలియక చదువువారి గతి ఏమి? అందువలన వేదమంత్రములు తల్లివలె ఎంత మేలు చేయుచునో తప్పు పలికినచో అంత కీడు చేయును. చదువు కొనేది ఏదో ఏ అక్షరమును నోటిలో ఎక్కడ పలకవలెనో పదములో స్వరములు ఎట్లు పలకవలెను. సంహితలోని స్వరములను ఎట్లు పలుకవలెనో బాల్యములో తొడపాశములు, చెవిమెలికలు బాగుగా తిన్నచో వచ్చును.** అందువలన ఆ త్వష్టు ప్రజాపతి యంత్రసామగ్రి చేయువాడు చెక్కలతో రథములు వగైరా చేయువాడు. ఆయన సంతతే విశ్వబ్రాహ్మణులు. వారు 5 విధాలుగా ప్రస్తుతము ఉన్నారు. ముఖ్యముగా కోస్తా జిల్లాలో పోతులూరి వీరబ్రహ్మం గారి మతము వీరికి ముఖ్యమతము. కంసాలి, వడ్రాంగి, కుమ్మరి, కంచరి ఇత్యాదులు. **వీరందరు వృత్రసురునికి విశ్వరూపాచార్యులవారికి వారసులు కనుక, తప్పు స్వరముతో పుట్టినవారు కనుక లోకములో ఎవరినైనను నిందించునపుడు త్వాష్టుడు అని నిందింతురు. కాని లోకములో తాష్టుడు అని పలుకుదురు అది తప్పు.**



బ్రాహ్మణులచే నిర్వహించబడుతున్న
A to Z కన్సల్‌టెన్సీ
వివాహాది శుభకార్యాలకు కళ్యాణమండప
వసతి,రూములు,భజంత్రీలు,పురోహితుడు,లైటింగ్‌తో
ఏర్పాటు చేయబడును.
'బ్రాహ్మణ కేటరింగ్ మాప్రత్యేకత
ఆర్గనైజర్: శ్రీమతి వసుంధర,
W/o వి.యస్.గిరిబాబు,ద్వారకాతిరుమల,
పశ్చిమగోదావరిజిల్లా,సెల్:9177123988,9391372225.






నిత్యన్న దానసత్రం
రిజిష్టర్ నెం.110/2001.
గౌతమి సేవా సమితి
రామానుజకోట్,సుఖనది,హరిద్వార్
"అన్నిదానముల కెల్లా అన్నదానం మిన్న"
వాసుదేవశర్మ,
సెల్:0992768799
09219345917.
ప్రధాన కార్యాలయం: గౌతమి,ఇం.నెం.44-352,
తిరుమలరావునగర్,మౌలాలి,హైదరాబాద్.



ఇవాళ చదువులో శ్రద్ధ చూపే విద్యార్థి రేపు ఉద్యోగంలోనూ, వృత్తిలోనూ శ్రద్ధ చూపుతాడు.

ధారా వాహికం



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**683.**కలియుగ ధర్మాన్ని కాపాడే తారక మంత్రము :

*"హరేరామ హరేరామ రామరామ హరేహరే ।*
*హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే ॥"*

**684.**సంఖ్యాశాస్త్రానుసారం గణపతికి యిష్టమైన సంఖ్య 21. అందుకే గణపతిని 21 రకాల పత్రితో పూజిస్తారు. ఉండ్రాళ్లుకూడ 21 నైవేద్యం పెట్టాలి. 2+1=3 అంకెను సూచించే గ్రహం గురువు. గురువు విద్యకు అధిదేవత. అందుచే గణపతి విద్యాప్రదాత.

**685.** *శ్లో ॥ "అర్థధర్మౌ పరిత్యజ్యయ: కామమనువర్తతే ।*
*ఏవమా పద్యతే క్షిప్రం, రాజాదశరథోయధా ॥"*

ధర్మములను వదలి ఎవరు కామమనుసరించుచున్నారో వారికి కాముర్డైన దశరధునికి పట్టిన గతియే పట్టునని పురాణాలు ఘోషిస్తున్నాయి. **"ధర్మాన్నాచరించు - అదే నిన్ను రక్షిస్తుంది".**

**686.**భగవంతుని నివాసమే సత్యం, ధర్మం సత్యములోనే దాగియున్నది జ్ఞాన విజ్ఞానములకు నివాసములైన వేదాలు సత్యస్వరూపము.మనము గొప్పస్థానమలంకరించుటకు సత్యమొక్కటే రాజ మార్గం. లోకానికి సత్యం ప్రభువు. లక్ష్మి సత్యాన్నే ఆశ్రయించి వుంటుంది. సత్యం కంటె గొప్పదేదీయులేదూ
**"సజ్జనులతో మైత్రి సాయం కాలపు నీడలాంటిది"**

**687.**దండోదశగుణ: భవేత్ : **శ్లో ॥ వి,శ్వామిత్రాహి, పశుషు, కర్దమేషు, జలేషుచ, అంధ్యే, తమసి, వార్ధక్యే,**దండోదశగుణ: భవేత్‌। వి=పక్షి, శ్వ=కుక్క, అమిత్ర=శత్రువు, అహి=పాము, పశుషు=పశువు, కర్దమ=బురద, జల=నీళ్లు, అంధ్యే=గ్రుడ్డితనము, తమసి= రాత్రిపూట, వార్ధక్యే=ముసలితనములో చేతికర్రనుపయోగిస్తాము.

**688.యమ నియమాలు** : అహింస, సత్యం, దొంగతనము చేయకుండుట, అసంగము 9ఒక చోట గుంపుగా లేకుండుట), లజ్జ,అసంచయము (పెద్దసమూహముగా లేకుండుట), ఆస్తిక్యము, బ్రహ్మచర్యము, మౌనము, స్థైర్యము, అభయము, శౌచము(నిర్మలత్వము), జపము, తపము, హోమము, శ్రద్ధ, ఆతిథ్యము, భగవంతునర్చించుట, తీర్థయాత్రలు చేయుట,పరోపకారం, సంతుష్టి, ఆచార్యసేవ అనునవి యమనియమాలు. (భాగవతం-ఏకాదశస్కంధము)

**689.**నూరునూతల కంటె ఒక బావి, నూరు బావుల కంటె ఒక యజ్ఞము, నూరు యజ్ఞాల కంటె ఒక కుమారుడు నూర్గురు కుమారుల కంటె ఒక సత్యవాక్యము శ్రేష్టము.

**690.**'*'సత్యం ధర్మాభియుక్తానాం, నాస్తిమృత్యుకృతం భయమ్"*

**గత సంచిక తరువాయి**

రామాయణం యుద్ధ కాండలో సత్యాన్ని ధర్మాన్ని అంటిపెట్టుకున్న వాళ్లను మృత్యుదేవత కూడ భయపెట్టలేదని చెప్పబడింది. భారత నీతులలో సత్యానికే ప్రతమస్థానముందని చెపుతున్నారు.

**691."క్రోధేన జ్ఞాన నాశనమ్"** - కోపంతో మనిషి విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతాడు. మొట్టమొదట కోపానికి కారణమైన వ్యక్తి నుండి గాని, సంఘటన నుండి గాని మనస్సు యొక్క దృష్టిని మళ్లించేపనులలో కొంత సమయం నిమగ్నుడయ్యే ప్రయత్నం చేయాలి.కోపతాపాలను శాంతపరచేది దైవచింతన మాత్రమే. అది మనిషిలో వున్న వివేకం, సహనం, దయలను పెంపొందిస్తుంది. కోపం వలన మహా తపస్సంపన్నులైన మహర్షులెందరో భ్రష్టులయ్యారు.**"ప్రేమలేనిచో సంతృప్తి యుండదు"**

**692.**పగటియందు తేజోహీనుడైన చంద్రుడును, గతించిన యౌవ్వనము గల కామినియు, తామర పూలు లేని సరస్సును, విద్యలేనిఅందగాడునూ, ధనాశే ధ్యేయంగా గల రాజును, నిరంతరము దరిద్రముతో బాధపడు సజ్జనుడును, ప్రభువుల సమీపజేరి యితరుల పనులకు విఘాతములను కలుగజేయు దుర్జనుడును - ఈ ఏడుగురునూ మనస్సుకు శల్యము వలె దు:ఖమును కలుగజేస్తారు.

**693.**దానం మహత్కార్యం : **"దానం హి మహతీక్రియా"** (వ్యాస భగవానులు) ప్రత్యుపకారాన్నాసించక నిస్వార్థభావంతో చేసే దానాన్ని సాత్విక దానమంటారు. సద్భావం లేకుండ, దానమందుకొనే వారిపట్ల గౌరవాదరాలు జూపక, తృణీకార భావంతో జూస్తూ అయోగ్యులకు, అపాత్రులకు చేసేదానం, దేశకాలోచితం కానిదానం తామసదానం. కపట వేషధారి, యితరులను హింసించేవాడు, అవినీతి పరుడు, జూదరి మొదలగువారు దానం పుచ్చుకోవడానికర్హులు.

*''అన్యాయాత్సము పాత్తేన దానధర్మో ధనేనయ: ।*
*క్రియతే న స కర్తారం । త్రాయతే మహతోభయాత్‌॥"*

అన్యాయంగా, అధర్మంగా సంపాదించిన ధనం దానంగా యిచ్చిన అది దానం చేసిన వారిని నరకభయం నుండి రక్షించదన్నారు పెద్దలు. తమ వద్దనున్న న్యాయంగా సంపాదించిన ధనాన్ని చేతనైనంత వరకు యీ కలియుగంలో దానం చేయాలి.

మిగతా వచ్చే సంచికలో . . .

అసమర్థులకు అవరోధాలుగా కనిపించేవి, సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి - ఠాగూర్.



# అసలు మీకు అల్లా అంటే ఎవరో తెలుసా...??

– ఫేస్‌బుక్



**పి**లిచే వారికే తెలీదు మీకేం తెలుస్తుంది అయితే ఇది చదివి తెలుసుకోండి... అల్లా అంటే గొప్ప దేవుడా అని అర్ధం...!! నమ్మారా చదవండి ఇక...

**"అల్లాహ్"** అనేది అరబీ భాషాపదం. ఇది **"అల్"** **మరియు** **"ఇలాహ్"** అనే రెండు పదాలు కలిసి ఏర్పడింది. అల్ అనేది ఇంగ్లీషులో వాడబడే ది వంటి ఉపపదం – ఆర్టికల్ అని అర్థం. నిర్దిష్టమైన, నిర్ణీతమైన, ప్రత్యేకమైన, ఇంతకూ ముందు ప్రస్తావించబడిన, ఏకైక మరియు వాస్తవమైన అని **అల్ (ది) + ఇలాహ్ (గాడ్) = అల్లాహ్ (ది గాడ్)**


ఇప్పుడు ఈ రెండు పదాలను (అల్+ఇలాహ్)ను కలిపితే **"అల్లాహ్"** అనే పదం ఏర్పడింది. అదే విధంగా దాని ప్రత్యేక అర్థం కూడా ఉనికిలో వచ్చింది. అనగా నిజ ఆరాధ్యుడు. ఏకైక ఆరాధ్యుడు, సాటిలేని ఆరాధ్యుడు, అసలైన ఆరాధ్యుడు అందరికి తెలిసిన ఆరాధ్యుడు. ఇస్లాం దృష్టిలో సర్వలోకాల సృష్టికర్త మాత్రమే ఆరాధనలకు అర్హుడు. మిగతా జీవరాశులు, ఇతర సృష్టి రాశులు ఆరాదనలకు అనర్హమైనవి. ఎందుకంటే అవి కూడా తమ సృష్టికర్త ద్వారా ఉనికిలోకి వచ్చినవే. అవన్నీ అల్లాహ్ ఆజ్ఞ మేరకు తమ కాలం వెళ్ళబుచ్చుతున్నవి మాత్రమే. అంతిమ లక్ష్యం వైపు పయనిస్తున్నవి మాత్రమే.

తెలుగులో మనం **"దేవుడు"** అంటాం. అరబీలో **"అల్లాహ్"** అంటారు. ఇంగ్లీషులో గాడ్ అని అంటారు. ఇలా మానవుల ఆరాధ్య దైవాన్ని ఒక్కొ భాషలో ఒక్కోపేరుతో పిలుస్తుండవచ్చు. కాని **ఇన్ని పదాల్లోకెల్లా "అల్లాహ్" అనేది ఎంతో విలక్షణమైన పదం. విశ్వప్రభువు అది అన్నివిధాలా శోభాయమానమైన పదం.**

అరబ్బీ మాట్లాడే క్రైస్తవులు మరియు యూదులు **"దేవుడు"** అనే పదానికి బదులుగా **"అల్లాహ్"** అనే పదాన్ని వాడతారు. ఇంగ్లీష్ బైబుల్‌లో **గాడ్** అని వాడిన చోటల్లా **అరబిక్ బైబిల్‌లో "అల్లాహ్"** అనే పదం కనపడుతుంది.


**"దేవుడు"** అనే పదం బహువచనమైతే దేవుళ్ళు అయిపోతుంది. స్త్రీలింగమయితే దేవత అవుతుంది. అలాగే ఇంగ్లీషులో కూడా గాడ్ అనే పదం **గాడ్స్ మరియు గాడెస్** అవటానికి ఆస్కారముంది. అలాగే ఆ పదం స్త్రీ, పురుష బేధాన్ని సూచించేటట్టుగా కూడా ఉండరాదు మరియు ఆయన అస్తిత్వాన్ని సూచించటానికి బహువచన పదం అక్కర్లేదు. నిజానికి మానవుల ఆరాధ్యదైవం ఎన్నటికీ ఒక్కడే అందువల్ల **అరబీ భాషలోని అల్లాహ్ అనే పదం విశ్వప్రభువుకు అన్ని విధాలా శోభాయమానమైనదని చెప్పవచ్చు.** ఉదాహరణకు అల్లాహ్ (ఏకైక ఆరాధ్యుడు) అంటే ఎవరు అనే ప్రశ్నకు చాలా క్లుప్తంగా, స్పష్టంగా**దివ్యఖుర్‌ఆన్‌లోని** 114వ ఆధ్యాయములో సమాధానం ఇవ్వబడినది. **"ప్రకటించు! ఆయనే అల్లాహ్ – అద్వితీయుడు, అల్లాహ్ నిరూపపరుడు. ఎవరి ఆధారమూ ఎవరి అక్కరాలేనివాడు. అందరూ ఆయనపై ఆధారపడేవారే. ఆయనకు సంతానము లేదు మరియు ఆయన ఎవరికీ పుట్టలేదు ఆయనకు సరిసమానులు ఎవ్వరూ లేరు"** దివ్య ఖుర్‌ఆన్‌లో మరొకచోట **59వ అధ్యాయంలో 22–24** వచనాలలో అల్లాహ్ అంటే ఎవరు అనే ప్రశ్న ఇలా సమాధానం ఇవ్వబడినది. **"ఆయనే అల్లాహ్: ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు. దృశ్యాదృశ్య విషయాలన్నీ ఎరిగిన వాడు. ఆయనే కరుణామయుడు. కృపాశీలుడు. ఆయనే సురక్షితుడు. శాంతిప్రదాత. సంరక్షకుడు. సర్వాధికుడు. తన ఉత్తర్వులను తిరుగులేని విధంగా అమలు పరచేవాడు. ఎల్లప్పుడు ఉన్నతుడిగానే ఉండేవాడు ప్రజలు కల్పించే దైవత్వపు భాగస్వామ్యం వర్తించని పరిశుద్ధుడే అల్లాహ్ సృష్టివ్యూహాన్ని రచించేవాడు. దానిని అమలు పరచేవాడు, ఆపై దాని ప్రకారం రూపకల్పన చేసేవాడు. కేవలం ఆయనకే అన్ని ఉత్తమమైన పేర్లు (విశేషగుణగణాలు) చెందును ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువూ ఆయనను స్మరిస్తోంది. ఆయన సర్వాధికుడు. వివేకవంతుడునూ"**సరే....*ఇక్కడ మాట్లాడుకోవాల్సిన విషయం ఏంటంటే....అల్లా అంటే దేవుడు..., సరే ఏ దేవుడు??,వాళ్ళకే తేలీదు.. ఎవరో మహమ్మదు చెప్పాడని వీల్లు పిలుస్తున్నారు.,ఆది దంపతులు పార్వ తెలుసుకోవాలి..*

## పెళ్లిరోజున వికాలాంగులకు అన్నప్రసాదం



**కడప:** స్థానిక ఎర్రముక్కపల్లెలోనున్న పద్మమానసిక వికాలంగుల కేంద్రమునందు సత్కార్య సేవా సమాఖ్య వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించబడినది. ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజరు ఆడంబరాలకు పోయి దుబారాగా ఖర్చుచేయకుండా తన పెళ్లిరోజు సందర్భంగా అనాధలకు అన్నదానం చేయాలనే సంకల్పంతో వారికి ప్రేమ పూర్వకంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేసి వారితో కొంతసేపు గడిపారు. ఈ సత్కార్య సేవలో భాగంగా శివదుర్గపీఠం అధ్యక్షులు మాడుగుల శివశ్రీశర్మ విచ్చేసి పెళ్లిరోజు జరుపుకొంటున్న దంపతులను వేదాశీర్వాదాలతో దీవిస్తూ – వికలాంగులకు సేవలందిస్తున్న నిర్వాహకులు పద్మావతమ్మ, తన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు మూర్తి స్టూడియో అధినేత మురళీకృష్ణ, తులసి ఈశ్వరరెడ్డి, కైలాస్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సేకరణ: కైలాస్‌సాగర్, కడప



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**6.జ్యోతిషం జీవనోపాధిగా చేయవచ్చా?**

చేయరాదు. ఒకవేళ జ్యోతిషం చదువుకొని ఉంటే జ్యోతిష విషయాలు ఎవరికైనా ముహూర్తం, ప్రశ్న, వాస్తు వంటివి చెప్పినా వారు ఎంత ఇస్తే అంత తీసుకోవాలి కాని, చేసిన జ్యోతిష కార్యములకు **ఇంత డబ్బు ఇవ్వమని అడుగుట మహాపాపకృత్యము.** జ్యోతిషం చెప్పినందుకు రోజు కనీసం సహస్ర గాయత్రీ జపం చేయాలి. అనుష్ఠానం చేయుట వేదమాత సేవచేయుట, గోసేవ చేయుట అవసరం. వేదాధ్యయనం చేసి జ్యోతిషం అభ్యసించినవారికి మరియు నిత్యకర్మానుష్ఠానపరులకు జ్యోతిష్యం చెప్పినదానికి వచ్చే దోషం తక్కువని పెద్దలు చెప్తారు. డబ్బు అడిగి జ్యోతిషం చెప్పుట వంటి వ్యాపార ధోరణి కూడదు.

**పునర్జన్మలు ఉన్నాయని భారతీయ శాస్త్రాలు చెబుతున్నాయి. స్వర్గస్థుడైన దశరథుడు రావణ వధానంతరం భూమికి వచ్చి శ్రీరామచంద్రుని ఆశీర్వదించినట్లు రామాయణంలో ఉన్నది. దశరథుడు ఎలా వచ్చాడు?**

ఇది యుద్ధ కాండ 119వలోని విషయం. అయితే యిక్కడ దశరథుని పునర్జన్మగా చెప్పబడలేదు. ఇంద్రలోకగతుడైన దశరథుడు మహేశ్వరుని అనుజ్ఞపై దివ్యవిమానంలో వచ్చి సీతారామ లక్ష్మణులను ఉద్దేశించి సంభాషించి మరల అదే విమానంలో వెళ్ళిపోయెను. స్వర్గస్థులయిన కృత త్రేతా ద్వాపరయుగాలలో వారు మరలా తిరిగి భూమిని చేరిన విషయం, బలి పాతాళమునకు నెట్టబడు సందర్భంలో ప్రహ్లాదుడు వచ్చినట్లు, కురుక్షేత్ర అనంతరం కురువంశస్తుల దర్శనం వంటివి దృష్ఠాంతములు ఉన్నవి. అయితే దశరథుని విషయంలోనే కాదు. నేటి కలియుగాలలో కూడా పితృదేవతలు భూమి మీదకు రావడం జరుగుతంది. అయితే మిగిలిన మూడు యుగాల వారు, చక్షుషువులు కలవారు కావున వారు ప్రత్యక్షంగా చూడగలిగేవారు. మనకు జ్ఞానక్షువులు లేవు కనుక మనము చూడలేము. పునర్జన్మ విషయానికి వస్తే **"క్షిణేపుణ్యే" మర్త్యలోకం విశన్తి"** పుణ్యం నశింపగానే స్వర్గస్థులైనవారు మరల భూమి మీదకు నివాసం రావలసినదే. అందుకే పునర్జన్మలు నమ్మితీరవలసినదే.

**7.గత ఉగాది గురించి ఎందుకింత చర్చ జరిగింది?**

గతం శ్రీసర్వజిన్నామ సంవత్సర ఉగాది ఎప్పుడు? మార్చి 19 లేక మార్చి 20 అనే విషయమై పెద్ద గందరగోళం జరిగింది. టి.విలలోను, వార్తాపత్రికలలోను ప్రకటనలు, చర్చలు జరిగాయి. అయితే అవన్నీ ప్రాథమిక అంశాన్ని ప్రక్కన పెట్టి అనవసర విషయాల మీద చర్చలు చేయటం వలన **నేలవిడిచి సాము చేసినట్లు** అయింది. దాని విషయమై, ఉగాది అయినా మరి ఏ యితర పండుగ నిర్ణయమయినా పంచాంగం ఆధారంగానే చేస్తాము. అయితే పంచాంగాలలో విభేదాలవలన సమస్య వస్తున్నది. పంచాంగకర్తలు అందరూ కలసి పంచాంగ గణితాన్ని ఏకతాటి మీదకు తీసుకువస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఏ పంచాంగ కర్త అయినా, తన పంచాంగాన్నే అనుసరించాలని చెప్పడం తప్పు. అయితే ఎందుకు అనుసరించాలి అన్నది చెప్పాలి. పంచాంగాలలో **దృక్‌పద్ధతి, పూర్వ పద్ధతి రెండు రకాలున్నాయి. పూర్వ పద్ధతి పంచాంగాలలో ఒక నిమిషం తేడాతో అందరికీ ఒకే గణితం వస్తున్నది.** దృక్ సిద్ధాంతాలలో అనేక రకాలున్నాయి. **మనకు ప్రధానంగా లభ్యమయ్యేవి రెండు. 1.పిడపర్తి కృష్ణమూర్తి చేసే గణిత విధానం, 2. మధురకృష్ణమూర్తి చేసే విధానం. ఈ రెండు శ్రేష్ఠమైనవే అయితే ఈ రెండింటికి ఎంతో దూరం ఉన్నది. బేధం ఉన్నది.** సర్వజిత్‌నామ సంవత్సరంలో పిడపర్తి వారికి జ్యేష్ఠమాసం అధిక మాసమయితే, మధురవారికి శ్రావణ మాసం అధికమయింది. పిడపర్తి వారికి సంక్రాంతి జనవరి 14, 2008 వస్తే మధురవారి జనవరి 12, 2008 వచ్చినది. దేనిని ఆచరించాలి? **దృక్ సిద్ధాంతం ప్రకారమే గ్రహనిర్ణయం, భావస్ఫుటం చేసి జాతక శోధన చేయాలి అని పరాశర, వరహమిహిరులు నిర్ణయం చేశారు.** అయితే, దృక్ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న పిడపర్తి వారిది సరియైనదా లేదా శ్రీమధుర వారిది సిరియైనదా అని తెల్చుకోవాల్సిన అవసరం ఉంది.అది తేలకుండా దృక్ సిద్ధాంతాన్ని అమలు చేయాలి అని చెప్పటం హాస్యాస్పదంగా ఉంటుంది. 1960 వరకు ఈ దృక్ సిద్ధాంతానికి ప్రాచుర్యం లేదు. ఇప్పుడేమో దృక్ సిద్ధాంతంలో సందిగ్దత నెలకొని ఉంది. కనుక ముందుగా వీలయినంత **త్వరలో దృక్ సిద్ధాంతం అమలు గురించి ఒక నిర్ణయం చేయాలి. అది కూడా మధుర కృష్ణమూర్తి సమక్షంలోనే జరగాలి. మధుర కృష్ణమూర్తి లేని సభా నిర్ణయము సూర్యుడు లేని పంచాంగమవుతుంది.**

ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి. మెడికల్ సైంటిష్టులు ఒక విషయాన్ని కనుక్కుంటే డాక్టరులు దానిని అమలు పరుస్తారు. పంచాంగ కర్తలు అందరూ సైంటిస్టులు కారు. వారు అమలు చేసే ఆపరేటర్లు మాత్రమే. మధురవారు మాత్రం పంచాంగ గణిత సైంటిష్టులు. వారు లేకుండా చేసే నిర్ణయాలు సరియైనవి కావు అని నా విజ్ఞప్తి. శృంగేరి నృసింహ భారతీతీర్ధస్వామివారు పంచాంగం పూర్తిగా తెలిసినవారు ఆయన సలహాలు, గణితం సరిచేసిన విధానాలు ప్రకారంగా నేడు శృంగేరి, టీ.టి.డి., కప్పగన్తు, తంగిరాల, పిసిపాటి, నేమాని ఇంకా ఎన్నో పంచాంగాలు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాగే అందరు స్వామిజీలు పంచాంగ గణితం తెలిసినవారైతేనే మాట్లాడాలి. శాస్త్రం మీద అభిమానంతోను పంచాంగ గణిత పరిరక్షణ కోసం స్వామీజీలందరూ కలసి పంచాంగ కర్తల సమావేశం ఏర్పాటు చేసి ఏకీకరణకు సాధించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఎవరికి వారు ప్రకటనలు చేయడం వారి అనుయాయులను, ప్రజలను తప్పు ద్రోవ పట్టించడమే అవుతుంది.

నేను 1992 అంగీరస నుండి పూర్వ పద్దత్తి పంచాంగం చేయుచున్నాను. మా మాతా మహుని వద్ద ధృక్ సిద్ధాంతం పంచాంగం (పిడపర్తివారి గణిత విధానం) నేర్చుకున్నాను. 2064 వరకు గణితం చేశాను. పైన పేర్కొన్న ప్రకారం నేను కూడా గణితాన్ని అమలు చేసే ఆపరేటర్‌నే కాని పంచాంగ సైంటిష్టును కాను. అయితే ఈ రెండు గణితాలు నేర్చుకుని మధుర శాస్త్రిగారి వాదనలు, వారి రచనలు చూసిన మీదట మనం చేయవలసిన నిర్ణయాలు చాలా ఉన్నాయనే ఉద్దేశ్యంతోనే ఈ విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాంగ కర్తలు సమావేశం మధుర వారి సమక్షంలో జరిగితే సిద్ధాంతం భాగం రక్షింపబడుతుంది. మధురవారు పెద్దవారు అయినారు. వారు ఓపికగా ఉండగానే ఈ నిర్ణ యాలు జరగాలని ఆకాంక్షిస్తున్నాను. పబ్లిషర్స్ కూడా రచయితలను సరియైన వాళ్ళని ప్రోత్సహించాలి. ఈ మధ్యకాంలో ఒక విశేషమయిన ఎఫెమరీస్ మార్కెట్‌లోకి వచ్చినది. దానిలో రాహుకేతువులకు ఋజు మార్గం, వక్రమార్గం, రెండూ ఉన్నాయి. అందుకే వీరందరిని మోడ్రన్ ఆస్ట్రాలజర్స్ విత్ హైబ్రిడ్ ప్లానెట్స్ అంటారు.

**మిగతా వచ్చే సంచికలో . . .**

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమశ్శాస్త్రి,కడప.

## లోకమాన్య తిలక్



**భా**రత ప్రజానీకంలో స్వాతంత్ర్యేచ్ఛను, సమరశీల్యాన్ని జాగృతం చేసిన ప్రజానాయకులలో అగ్రగణ్యులు బాలగంగాధర తిలక్. భారత రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు కారకులు తిలక్.**స్వరాజ్యం నా జన్మహక్కు అన్న సమర మంత్రంతో సామాన్య ప్రజలను నిద్రలేపిన లోకమాన్యుడు బాలగంగాధర్ తిలక్.**

ప్రథమ స్వాతంత్ర్య పోరాటానికి (1857) ఏడాది ముందు జన్మించిన తిలక్ పుట్టుకతో విప్లవం సంతరించుకున్నాడు. గుండె బలం మాత్రమే కాదు కండబలం కూడా పెంచుకోవాలని యువతను సమాయత్త పరచాడు. తిలక్ ప్రవచించిన, స్వదేశీ కార్యక్రమాన్ని గాంధీజీ ఆచరణకు తెచ్చాడు. విదేశ వస్తు బహిష్కారం. మధ్యనిషేదం, జాతీయ విద్య, ప్రభుత్వంతో సహాయనిరాకరణ, ప్రజాచోదన ఆయన సూచించిన షట్ సూత్ర ప్రణాళిక.1883 గణపతి ఉత్సవాలను, 1896లో శివాజీ జయంత్యుత్సవాలను ప్రారంభించాడు. వీటిలో మొదటి ఉత్సవాల ద్వారా ప్రజల్లో సాంఘిక చైతన్యం ఉప్పొంగాలని ఆశించాడు. శివాజీ జయంత్యుత్సవాల ద్వారా జనంలో రాజకీయచైతన్యం రేకెత్తించాలన్న లక్ష్యం ఆయనది.

తిలక్ వలె ప్రజాభిమానాన్ని చూరగొన్న వారు అరుదు. అందుకు బ్రిటిష్ కలెక్టర్ సాక్ష్యంగా నిలిచాడు. బొంబాయి హార్బర్ సమీపంలో ఒక గుడారం. ఆ గుడారంలో ప్రొఫెసర్ పరంజపె పై దేశద్రో నేరం పై విచారణ ప్రారంభమైంది. బాలగంగాధరతిలక్ పరాంజపే పరంగా వాదించటానికి వచ్చాడు. గుడారం బయట వేలాది ప్రజలు గుమిగూడారు. **"తిలక్ మహరాజ్‌కి జై. వందేమాతరం" నినాదాలు భూనభోంతరాలను వ్యాపించాయి. జనసముహాన్ని పోలీసులు అదుపు చేయలేకపోయారు. కలెక్టర్ తిలక్‌గారి వద్దకు వచ్చి, అయ్యా ఆ జనసందోహాన్ని శాంతింపచేయండి"** అన్నారు. అంతే క్షణంలో అంతటా నిశ్శబ్దం! కేసు విచారణ అయిదు నిమిషాల్లో పూర్తి అయింది. కలెక్టర్ తిలక్ గారికి ధన్యవాదాలర్పించాడు. **"ఇండియాలో కాని, ఇంగ్లండులోకాని, నిరక్షరాస్యులైన ప్రజానీకం క్షణకాలంలో, క్రమశిక్షణతో నాయకుల ఆజ్ఞలను పాటించడం నేను చూడలేదు. అందులోనూ ఒక దేశభక్తునిపై విచారణ జరుగుతున్న సందర్భంలో ఇంగ్లండులో చరిత్రాత్మకమైన ఏడుగురు బిషప్‌ల కేసు నాకు గుర్తుకు వస్తుంది. మీ ప్రజానురాగం అనన్యమైనది."** అన్నాడు కలెక్టర్.

**"స్వాతంత్ర్యం నా జన్మహక్కు దాన్ని నేను సాధించితీరుతాను"** అని ఎలుగెత్తి చాటి, నాటి కాంగ్రెస్ పార్టీలోని మితవాదులకు, ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వానికి సింహస్వప్నంగా ఉండేవారు లోకమాన్య బాలగంగాధర తిలక్. ఆయన రాజకీయాలు ఎప్పుడూ అతివాదం వైపు ఉండేవి. బాలగంగాధర తిలక్ మొదటి నుంచి మొదటి నుంచి తీవ్ర స్వభావం గల మనిషి, మాటలకంటే చేతల మనిషి ఆయన విద్యార్థిగా ఉన్నప్పుడు జరిగిన సంఘటనలు ఇవి- తిలక్ కాలేజీలో చదువుతున్న రోజులవి హాస్టల్‌లోని కుర్రవాళ్ళందరూ డాబా మీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఉబుసుపోక బాతాఖాని కబుర్లు చెప్పుకుంటున్న ఆ కుర్రవాళ్ళలో ఒకడు ఈ హాస్టల్‌కు హఠాత్తుగా నిప్పంటుకుంటే మనం ఈ డాబామీద నుంచి తప్పించుకోవటం ఎలా? అని ఒక శంక లేవదీశాడు. విద్యార్థులందరూ తలా ఒక మార్గం చెబుతున్నారు. బాగగంగాధర తిలక్ ఈ మాటలేవి పట్టించుకోకుండా గబగబా పంచె పైకికట్టి ఇదే తప్పించుకునే మార్గం అంటూ అమాంతంగా డాబామీ నుంచి కిందకు దూకేశాడు. తోటి విద్యార్థులు ఆయనకు ఏమైనా దెబ్బతగిలిందేమోనని హడావుడిగా మెట్లమీదనుంచి కిందికి దిగి వస్తుంటే తిలక్ మాత్రం తాపీగా మెట్లు ఎక్కతూ పైకి వస్తున్నాడు!

**నేను దెబ్బలు తిన్నాను-**బాలగంగాధర తిలక్ హైస్కూల్లో చదివే రోజులలో ఒక రోజున ఎవరో విద్యార్థి వేరు శెనగకాయలు తిని తొక్కులు క్లాస్‌రూంలో పడేశాడు.పంతులుగారు వచ్చి **"ఎవరా పనిచేసింది"** అని ప్రశ్నించగా ఎవరూ సమాధానం చెప్పలేదు.

మీరెందుకు చెప్తారు అంటూ బెత్తం తీసుకుని కుర్రవాళ్ళను ఒకొక్కక్కడ్ని దగ్గరకు రమ్మని రెండేసి దెబ్బలు వడ్డించారు. తిలక్ వంతు వచ్చేసరికి ఆయన చేతులు చాచకుండా నిర్భయంగా నిల్చొని **"నేను వేరుశెనగకాయలు తినలేదు. నేను దెబ్బలు తినవలసిన పనిలేదు."** అన్నారు. **"అయితే తిన్నదెవరో చెప్పు మరి"** అని హుంకరించాడు పంతులుగారు. **"ఏమో నాకు తెలియదు"** అన్నాడు తిలక్.ఈ సమాధానంతో ఉగ్రుడైన పంతులుగారు తక్షణం తిలక్‌ను స్కూలు నుంచి గెంటి వేశాడు. తను చేయని తప్పుకు ఆ ఉపాధ్యాయునిపై తిలక్ మహాశయుడు జీవితాంతం కోపంగానే ఉండేవారట! తిలక్‌కు 14 సంవత్సరాలకే పెండ్లి అయింది. ఆ తరువాత ఆయన మెట్రిక్ పాసై కాలేజీలో చేరాడు. భార్య సత్యభామ. తిలక్ కంటే లావుగా, పుష్టిగా ఉండేది. తిలక్ సన్నగా ఉండేవాడు.ఈ దంపతులను చూసి కొంటెకుర్రవాళ్ళు **"వీడు చూడరా, భార్య ఒక కాలంత లేదు"** అని చాటుగా, హేళనగా నవ్వుకొనేవారు. ఇది గమనించిన తిలక్ దండీలు, బస్కీలు తీసి ఇంకా అనేక రకాల వ్యాయామాలు చేసి, దండిగా తిని, ఒక్కసంవత్సరంలోనే వస్తాదుగా తయారై కొంటె కుర్రవాళ్ళు నోళ్ళు మూయించారట. **తిలక్‌ను మోసిన గాంధీజీ** 1918లో ఆయన మరణించినప్పుడు తిలక్‌ను తన గురువుగా భావించి గాంధీజీ, తన పత్రిక **"యంగ్ ఇండియా"**లో **"మానవుల్లో మహోన్నత వ్యక్తి"**గా పేర్కొన్నారు. అంతేగాక తిలక్ శవాన్ని మోశారు. కొంతమంది బ్రాహ్మణులు అన్యకులస్థులు శవవాహకులుగా ఉండటానికి వీల్లేదని గాంధీజీకి అడ్డుపడ్డారు. అదేమీ లెక్కచేయకుండా గాంధీజీ తిలక్ శవాన్ని మోశారు.

**నిజమైన అదృష్టం ఏమిటంటే జీవితానికి ఒక మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే.**

# అర్చకులకు ఆంధ్రప్రదేశ్ సర్కారు వరాలు

అర్చకుల సమాచారం

**హైదరాబాద్:** తీవ్రపేదరికంలో ఉన్న అర్చకులు కూడా సొంతింటి కల నెరవేర్చుకోవచ్చు. ఆర్థిక కష్టాలు ఉంటే వాటి నుండి ఊరట పొందవచ్చు. ఈ మేరకు, గృహనిర్మాణం, గ్రాట్యుటీ, ఎక్స్‌గ్రేషియాల చెల్లింపుల్లో అర్చకులకు మేలు జరిగేలా ఏపి అర్చక సంక్షేమ నిధి ట్రస్టు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వేద పాఠశాలలనూ, వేద విద్యనభ్యసించేవారిని ప్రొత్సహించాలని తీర్మానించింది. **ట్రస్టు తీసుకున్న కీలక నిర్ణయాలు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తాయి.** అర్చక సంక్షేమ నిధి ట్రస్టు ఛైర్మన్, భూ పరిపాలన ప్రధాన కమీషనర్ అనీల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఇటీవల సమావేశం నిర్వహించారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి జే ఎస్వీ ప్రసాద్, కమీషనర్ వైవీ అనూరాధ, అర్చక సమాఖ్య నేత వెంకటసుబ్బయ్యశర్మ, ఆలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం నేత కె.రామచంద్రారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ట్రస్టు తీసుకున్న నిర్ణయాలు.....

**2015-2016 సంవత్సరానికి అర్చక సంక్షేమ నిధికి రూ.11.94 కోట్ల కేటాయింపును ట్రస్టు ఆమోదించింది. ఇందులో రూ.5.3 కోట్లు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్. మరో రెండు కోట్ల రూపాయలను వివాహాలకు వినియోగించనున్నారు. గృహనిర్మాణానికి ఇప్పటి వరకు ఇస్తున్న లక్షరూపాయలను రూ.5లక్షలకు పెంచారు. ఇందులో రూ.2.50 లక్షలు గ్రాంట్‌గా, మరో రెండున్నర లక్షలు రుణంగా ఇస్తారు. రుణంగా ఇచ్చే సొమ్ముపై నాలుగు శాతం వడ్డీ వసూలు చేయనున్నారు. ఇంటి మరమ్మతులకు 2 లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. ఇందులో లక్ష రూపాయలు గ్రాంటుగా, మరో లక్ష రుణంగా ఇస్తారు. పదవీ విరమణ చేసినవారు లేదా పదవిలో ఉండగా మరణించే అర్చకులు, ఉద్యోగుల కుటుంబానికి ఇచ్చే గ్రాట్యుటీని లక్ష రూపాయల నుంచి 4 లక్షలకు పెంచారు. 20 ఏళ్లు, అంతకంటే ఎక్కువ సర్వీసు ఉన్నవారికి ఈ మొత్తాన్ని అందిస్తారు. 15 ఏళ్ల సర్వీసు ఉంటే రూ.3లక్షలు, 10 ఏళ్ల సర్వీసు ఉన్నవారికి 2 లక్షలు చొప్పున గ్రాట్యుటీ ఇస్తారు. అకాల మరణం చెందితే, వారి కుటుంబ సభ్యులకు ప్రస్తుతం 20 వేల సహాయం అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని 50 వేల రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదనకు ట్రస్టు ఆమోదముద్రవేసింది.**

**ప్రమాదవశాత్తు గాయపడి శాశ్వత వైకల్యానికి గురయ్యే అర్చకులు, ఉద్యోగుల కుటుంబానికి రూ.2లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నారు. అయితే ఇందుకు కనీసం 10 ఏళ్ల సర్వీసు ఉండాలి. ఐదేళ్ల, అంతకు మించి సర్వీసులో ఉండి ప్రమాదానికి గురై, సర్వీసు చేయలేని వారికి లక్షరూపాయల సహాయం అందించాలని తీర్మానం చేశారు. ఈ సహాయం వారికి అందించే మెడికల్ రియంబర్స్‌మెంట్ అదనం. దేవాదాయశాఖ పరిధిలోని వేద, ఆగమ పాఠశాలలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం కల్పించాలని ఇప్పటికే పనిచేస్తున్న వాటికి ఆర్థిక సహాయం అందించాలని, వేద విద్యను అభ్యసిస్తున్నవారికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.**

**8 ఏళ్ల వేదవిద్యను (శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న 12 సంవత్సరాల వేద విద్య కోర్సుతో సహా) అభ్యసించే వారికి రూ.3లక్షలు, 6 ఏళ్ల ఆగమ విద్య నేర్చుకునే వారికి రూ.2లక్షలు, ఆరేళ్ల కంటే తక్కువ, ఇతర కోర్సులు నేర్చుకునేవారికి లక్షరూపాయల ఆర్థిక సహాయంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించనున్నారు. ఎస్వీ వేదిక్ యూనివర్సిటీకి అనుబంధంగా పనిచేసే ప్రైవేటు ఆగమ, వేద పాఠశాలల్లో చదువుకునే వారికి కూడా ఇదే స్థాయిలో ఆర్థిక సహాయం అందిరాఞలని ట్రస్టు నిర్ణయించింది. కృష్ణాజిల్లా అగిరిపల్లిలోని శ్రీశోభనాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్ల వేద పాఠశాలకు కూడా ఆర్థిక సమాయం గ్రాంట్ రూపంలో అందించాలని ట్రస్టు నిర్ణయించింది.** ట్రస్టు నిర్ణయాల పట్ల ఆంధ్రప్రదేశ్ అర్చక సంఘం అధ్యక్షుడు శ్రీకంఠం నందీశ్వర్, కార్యదర్శి పెద్దింటి రాంబాబు హర్షం వ్యక్తం చేశారు.

## కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం

**హైదరాబాద్:** రాష్ట్రంలో పనిచేస్తున్న అర్చకులకు ఒకేసారి రెండు నెలల బకాయి వేతనాలు రూ.78.50 లక్షలు విడుదల చేయడం శుభపరిణామమని తెలంగాన అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ అన్నారు. మార్చి 17వ తేదీ కాచిగూడలో మీడియాతో ఉపేంద్రశర్మ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌కు అర్చకులు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తెలంగాణలోని అర్చక పట్టభద్రులు దేవీప్రసాద్, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వీధినపడ్డ అర్చకులను ఆదుకునేందుకు సీఎం కేసిఆర్ అనేక వరాలు ప్రకటించి చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసాన్ని చేశారని ఆయన అన్నారు. అర్చక సమాఖ్య సంఘానికి రూ.10 కోట్లు కేటాయించడం శుభ పరిణామమన్నారు. **రాష్ట్రంలోని 18 వందల దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు రూ.2,500 నుంచి రూ.6 వేల వరకు వేతనాలు పెంచి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బడ్జెట్‌లో దేవాదాయశాఖకు ప్రత్యేక బడ్జెట్, అలాగే అర్చఉలకు సంక్షేమానిధికి రూ.320 కోట్లు కేటాయించాలని ఆయన కోరారు.** ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు భాస్కరభట్ల రామశర్మ, జీవీఎస్ శ్రీనివాస్‌చారి, జగన్‌మోహన్‌శర్మ, సత్యమోహన్, మల్లికార్జున శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. **సేకరణ:దోర్భల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్.**

ప్రపంచంలో ప్రతీదీ మీ అభిరుచికి అనుకూలంగా ఉండాలనుకోవడం పొరపాటు - గాంధీజీ.


వార్తలు

## బ్రాహ్మణ సంఘటన పంచాంగం ఆవిష్కరణ



హైదరాబాద్: రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ముద్రించిన శ్రీమన్మథ నామ సంవత్సర పంచాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. మార్చి 19వ తేదీ సాయంత్రం సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. **కంచి కామకోటి పీఠం ఆస్థాన సిద్ధాంతి కుప్పా శ్రీఆంజనేయశాస్త్రి** దీన్ని రచించారు. **సంఘటన అధ్యక్షులు వేమూరి ఆనంద్‌సూర్య, తేదేపానాయకుడు టీవీ శ్రీరామమూర్తి, అన్నవరం వ్రత పురోహితుల సంఘం నాయకుడు బండి నరసింహమూర్తి, కామరాజుగడ్డ కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.**

## "అపుస్మా" రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంబీఎస్ శర్మ


ఎంబీఎస్ శర్మ

**ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏలూరుకు చెందిన ఎంబీఎస్ శర్మ బాధ్యతలు స్వీకరించారు. జంగారెడ్డి గూడెంలో నిర్వహించిన అపుస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో శర్మ బాధ్యతలు స్వీకరించారు. అపుస్మా జిల్లా శాఖ గౌరవాధ్యక్షునిగా, అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా దాదాపు 15 ఏళ్ల పాటు పనిచేశారు. అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా శర్మ బాధ్యతలు స్వీకరించడం పై పలువురు అభినందలు తెలిపారు. అపుస్మా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా, కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కోనేరు సురేష్‌బాబు, శ్రీనివాసరావు, జి. బుల్లబ్బాయిలకు శర్మ శుభాకాంక్షలు తెలిపారు. **(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం)**

## వేదం జీవనది: గవర్నర్


జాతీయ వైదిక సమ్మేళనంలో పుస్తకాలు ఆవిష్కరిస్తున్న గవర్నర్

**తిరుపతి:** మానవాళి అభ్యున్నతిలో వేదాలది కీలక పాత్రని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహం అన్నారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వ విద్యాయంలో నిర్వహించిన నాలుగు రోజుల జాతీయ వైదిక సమ్మేళనాన్ని గవర్నర్ మార్చి 17న గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలకు హద్దులు లేవని, ప్రపంచంలోని అన్ని అంశాలకూ వీటిలో స్థానం ఉందని పేర్కొన్నారు. వేదం జీవనది లాంటిదని అభివర్ణించిన గవర్నర్, అది భారత భూభాగమంతా ప్రవహిస్తోందన్నారు. వేద నదిని ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**విస్తృత వ్యాప్తికి కృషి చేయాలి:** వేదాల పరమార్థాన్ని, ప్రాచీన రాతప్రతుల్లోని విజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని గవర్నర్ కోరారు. వేదాల్లోని శాస్త్ర విజ్ఞానంపై పరిశోధనలు వేగవంతం చేసి, వాటి ఫలాలను మానవాళికి అందించాలని వేద పండితులకు, వర్సిటీ అధ్యాపకులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా గవర్నర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఎస్వీ వేద రికార్డింగ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూపొందించిన **"ఈశావాస్యోపనిషత్", "మహానారా యణోపనిషత్"** సీడీలకు, **"పాలిటి ఇన్ విష్ణుధర్మోత్తర పురాణ", "శబ్దరత్నావళి", "వేద విజ్ఞాన తరంగిణి", "వేదాంగ సౌరభం"** పుస్తకా లను గవర్నర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తితిదే కార్యనిర్వాహణాధికారి డి.సాంబశివరావు, వేద, విశ్వవిద్యాలయ ఉపకులపతి కేఈ దేవనాథన్, స్విమ్స్ సంచాలకులు వెంగమ్మ, రిజిస్ట్రార్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు








పద్యగాయకులు సంతలు వెంకట సీతారామమూర్తి, సృజనాత్మకత సోమరాయి వెంకట శివకేశవరావు, ఆధ్యాత్మిక సేవా దూళిపాళ్ళి లక్ష్మీనారాయణ, సామాజిక సేవా మాచవరం సూరిప్రసాదరావు, సంఘనాయకత్వం కాజారాజకుమార్, కవిత్వము ఉప్పలపాటి వెంకటరత్నం, ఉగాదికి ఉన్నపురస్కారముతో విరమణ కామరాజుగారి కాశిబాబు, నాటక విభాగంలో ఆర్.భరద్వాజ, ఉపాధ్యాయ సేవలో పల్లె సీతారామయ్య, కధారచన విభాగాలు వడలి రాధాకృష్ణ, మహిళా విభాగంలో శ్రీమతి పంచాగ్నుల భానుకుమారి శ్రీమతి శైలజ ఎంపికయ్యారు. 80 ఏళ్ళ వృద్ధులు పారిజనం పాటి లక్ష్మీనారాయణ దంపతులు, చీమలమర్రి వేంకట సుబ్బారావు, ఏల్చూరి వేంకటేశ్వర్లు ను ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితికి చెందిన బొల్లాపల్లి,రాంబాబు,శేషయ్యతదితరులు ఘనంగా సన్మానించారు.

సోమరితనం అన్నది మూర్ఖుల సెలవు దినం లాంటిది.

# సంగీత శాస్త్రవేత్త బాలమురళీకృష్ణకి ఘన సన్మానం

వార్తలు



పాలకొల్లులో శనివారం ప్రారంభమైన డాక్టర్ గజల్ శ్రీనివాస్ పాలకొల్లు కళా పరిషత్ నాటి జాతీయ నాటకోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసుడు బాలమురళీ కృష్ణను ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం.

**పాలకొల్లు:** కర్ణాటక సంగీతంలో ఎన్నో ప్రయోగాలు చేసి సరికొత్త రాగాలు పలికించిన సంగీత విద్వాంసుడు మంగంపల్లి బాలమురళీకృష్ణ అని పలువురు వక్తలు కొనియాడారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ పాలకొల్లు కళాపరిషత్ అధ్వర్యంలో మూడురోజుల పాటు జరుగనున్న జాతీయ నాటకోత్సవాల మార్చి 21న స్థానిక ఓపెన్ ఎయిన్ థియేటర్‌లో ప్రారంభమయ్యాయి. కె.వి.కృష్ణవర్మ స్వాగతం పలుకగా, సభకు మేడికొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సినీ నటి వై.సరోజా జ్యోతి ప్రజ్వలన చేశారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ సంగీత శాస్త్రవేత్తగా పేరొందిన బాలమురళీకృష్ణ తన ప్రయోగాల ద్వారా సంగీతంలో కొత్త ఒరవడికి నాంది పలికారన్నారు. ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచాఇకి చాటిచెప్పిన సంగీత విద్వాసుడు బాలమురళీకృష్ణ అని కొనియాడారు. గజల్ శ్రీనివాస్ తన గజల్స్ ద్వారా అలరించడమే కాకుండా సమాజాన్ని ఉత్తేజ పరుస్తూ ప్రజలను అనేక సమస్యలపై చైతన్య పరుస్తున్నారని శ్రీనివాస్‌ను అభినందించారు. శ్రీనివాస్ అభ్యర్థన మేరకు బాలమురళీకృష్ణ స్వగ్రామమైన తూర్పుగోదావరి జిల్లా శంకరగుప్తంలో ఆయన పేరిట కళాక్షేత్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని శివప్రసాద్ హామీ ఇచ్చారు. మంత్రి పైడి కొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ కోట్లాది మందిని తన సంగీతంలో అలరించిన ఘనత బాలమురళీకృష్ణకే దక్కుతుందన్నారు. ప్రభుత్వ విప్ అంగర రామమోహన్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడులు మాట్లాడుతూ పాలకొల్లును సాంస్కృతిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బాలమురళీకృష్ణను గజమాల, దుశాలువాతో ఘనంగా సన్మానించి స్వర్ణ కంకణం తొడిగారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వల్లభునారాయణమూర్తి, ప్రతిపక్ష నాయకులు యడ్ల తాతాజీ, చేగొండి సూర్యప్రకాష్, నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షుడు రవి ఆచంట, డైరక్టర్ అడుసుమిల్లి రతీష్, మునిసిపల్ కమీషనర్ కె.సాయి రామ్, బీజేపీ నాయకులు రావూరి సుధ, కె.వి.కృష్ణవర్మ, మానాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ***–కొందూరి వెంకట సుబ్రహ్మణ్యం, ఉండి.***

## నవ్యాంధ్రప్రదేశ్‌కే ఒంటిమిట్ట శ్రీరామరక్ష,



ఒంటిమిట్ట రామాలయం అతి ప్రాచీనమైనది మరియు మహాపుణ్యచరిత్ర గలది, సుమారు 1000 సంవత్సరాల క్రితమే ప్రతిష్టింపబడి పూజలు అందుకు న్నాడు. ఒంటిమిట్ట శ్రీరామచంద్రుడు ఇటీవల ప్రభుత్వ లాంఛనాలతో శ్రీరామనవమి ఉత్సవాలు ఒంటిమిట్టలో జరుప నిశ్చయించటం నవ్యాంధ్ర ప్రదేశ్ అంతటికి శ్రీరాముని కృపారక్ష. మరీ ముఖ్యంగా కడప జిల్లా వాసులకు అత్యంత శుభయోగం, జాంబవంతుడు వంటి పురాణ పురుషులు తిరగాడిన నేల, పరమ భాగవతోత్తముడు బమ్మెరపోతన శ్రీమద్భాగవత గ్రంథరచన చేసి **ఇక్కడ సీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీరామాంకితం చేసిన పుణ్యశీలి. సీతా,రామ, లక్ష్మణులు ఒకే శిలపై చెక్కబడి వుండటం యిక్కడి ప్రత్యేకత.**

– :శ్రీశివదుర్గాపీఠం వ్యవస్థాపకుడు శివశ్రీస్వామి

## రైల్వేకోడూరులో ఉగాది వేడుకలు

స్థానిక అమ్మవారిశాలలో మార్చి 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గం॥ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా వేదపండితులు, కవి కోసంగి సిద్దేశ్వరశాస్త్రిని (95 సం॥లు) కార్యకర్తలు సన్మానిం చారు. ఎపిఎంబిడిసి విశ్రాంత అధికారి అగ్నిహోత్రం విజయసింహ తమ తల్లితండ్రుల జ్ఞాపకార్థం సుమారు 60 మంది పురోహితులు, అర్చకులకు ఉచితంగా పంచాగములు (టిటిడి) ఇవ్వడమే కాకుండా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కోడూరు, చిట్వేలి ఓబులవారిపల్లి మండలాల నుండి బ్రాహ్మణ సంఘ సభ్యులు హాజ రైనారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఒ నరసింహయ్య, రామ చంద్రయ్య, యోగీశ్వరశర్మ, జగత్పతిశర్మ, సుదర్శనశర్మ, నప్రసాద రావు, బాలమ్మ, రమాదేవి, సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ( **ఎం.ఎస్.శర్మ, రైల్వేకోడూరు.** )

## వంగూరి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉగాది రచనల పోటీ విజేతలు

శ్రీమన్మథ నామ సంవత్సర ఉగాది (మార్చి 21, 2015) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన 20వ ఉగాది ఉత్తమ రచనల పోటీలో ఈ క్రింది రచనలు ఉత్తమ రచనలుగా ఎంపిక కాబడ్డాయి. ఈ పోటీలోని అన్ని ప్రక్రియలలోనూ అత్యధిక సంఖ్యలో చాలా మంది ఔత్సాహిక రచయితలు, ప్రముఖరుయితలూ పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈ పోటీలో పాలు పంచుకుని, విజయవంతం **చేసిన రచయితలకు వారు ధన్యవాదాలు తెలిపారు.** అన్ని రచనలకూ సర్వహక్కులూ రచయితలవే. బహుమతి పొందిన రచనలూ, ప్రచురణార్థమై ఇతర రచనలు కౌముది నెట్ అంతర్జాల పత్రికలోనూ, ఇతర పత్రికలలోనూ ఆయా సంపాదకుల నిర్ణయానుగుణంగా ప్రచురించబడతాయని వారు తెలిపారు. **ప్రధాన విభాగం – 20వ సారి పోటీ: ఉత్తమ కధానిక విభాగం విజేతలు:** కథవ్రాయాలి – భవాని ఫణి, బెంగళూరు (116 డాలర్ల నగదు పారితోషికం, ప్రశంసా పత్రం), తిరుగులేని ప్రయాణం – వేమూరి వేంకటేశ్వరరావు, ప్లసంటాన్, సిఎ (116 డాలర్ల నగదు పారితోషికం, ప్రశంసా పత్రం), మగబిడ్డ మాత్రమే – ఆర్ శర్మ దంతుర్తి, ఎలిజిబెత్ టౌన్, ప్రశంసా పత్రం, అమ్మతనం అంటే – గంటి భానుమతి – హైదరాబాద్, ప్రశంసా పత్రం. **ఉత్తమ కవితా విభాగంలో** "పులస చేప స్వగతం" – శిఖామణి (58 డాలర్లు నగదు పారితోషకం, ప్రసంసా పత్రం), "అయినా రాస్తూనే ఉంటాను", ఫణింద్ర రావు కొనకళ్ళ, రాజమండ్రి (58 డాలర్లు నగదు పారితోషకం, ప్రసంసా పత్రం), "ఊహించడానికేం ఖర్చు కాదులే – గరిమెళ్ళ నారాయణ, హెర్డ్నో, విఎ (ప్రశంసా పత్రం, "నీటి ముల్లె", శ్రీలక్ష్మిఐనంపూడి, హైదరాబాద్, (ప్రశంసా పత్రం), **నా మొట్టమొదటి కథ విభాగంలో (6వ సారి పోటీ),** "ప్రేమ చిత్రం" లావణ్య కొల్లూరు (చికాగో, 116 డాలర్ల నగదు పారితోషకం, ప్రశంసా పత్రం), "వరదగూడు" బడుగు రవికుమార్ (హైదరాబాద్, 116 డాలర్లు నగదు పారితోషకం, ప్రశంసా పత్రం), "ఎక్కవలసిన రైలు" బాలమురళీకృష్ణ గోపిరాజు (హోస్టన్, టిఎక్స్, ప్రశంసా పత్రం), నా మొట్టమొదటి కవిత విభాగంలో "కాస్త జాగ్రత్త తల్లీ – ఇందుర్తి వెంకట ప్రభాకర రావు, హైదరాబాద్, (58 డాలర్లు నగదు పారితోషకం, ప్రశంసా పత్రం), "యువతే నీవే మా ఘనత" నడిమింటి శ్రీరామ్ (8జ డాలర్లు నగదు పారితోషకం, ప్రశంసా పత్రం), "ప్రకృతి కూడా దు:ఖిస్తుంది" కొండూరి రామరాజు, యానాం, (ప్రశంసా పత్రం), **యువతరం విభాగంలో ఉత్తమ కవిత విభాగానికి** "లోగిలి" మల్లిపూడి రవిచంద్ర, హైదరాబాద్ (58 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసా పత్రం), "తాతయ్యగారికి" ప్రసూన రవీంద్రన్, శేరిలింగంపల్లి, (58 డాలర్లు నగదు పారితోషకం, ప్రశంసా పత్రం), "నిర్భయ 'మా' ఈ లోక రీతి" ఎ.మారుతి, హైదరాబాద్, ప్రశంసాపత్రం, "ఆమె అతడు" మల్లెగోడ గంగా ప్రసాద్, నిజామాబాద్, (ప్రశంసా పత్రం), **ఉత్తమ కధానికకు గాను** "హైటెక్ అత్తగారు" సాయి ప్రజ్ఞ వడ్లమాని, ఐశాక్‌వాహ్, (116 డాలర్లు నగదు పారితోషకం, ప్రశంసాపత్రం), "పునరావృతం" నప్రసూన రవీంద్రన్, శేరిలింగంపల్లి (116 డాలర్లు నగదు పారితోషికం, ప్రశంసా పత్రం), "చీకటైన వెలుగు" జోషిబాబు, హైదరాబాద్, (ప్రశంసా పత్రం),

పంపినవారు: వంగూరి చిట్టెన్ రాజు (అధ్యక్షులు), శాయి రాచకొండ (సంపాదకులు)

**జీవిత సమస్యలకు పుస్తకాల్లో సమాధానాలుండవు.**

**గోత్రాలు**

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| మొకషి | యజుర్వేదం | ధరణ్య | సప్తశృంగిమాత, వాణి (నాశిక్) | తెలియదు |
| మొకషి | ఋగ్వేదం | భరద్వాజ | భవాని, తులజాపూర్, వేంకటేశ్వర, తిరుపతి | తెలియదు |
| మొని | యజుర్వేదం | కశ్యప | తెలియదు | తెలియదు |
| మొరాన్కర్ | యజుర్వేదం | కశ్యప | మహాలక్ష్మి, కొల్హాపూర్ | తెలియదు |
| మొరో | ఋగ్వేదం | గౌతమ మహర్షి | శ్రీచాముండేశ్వరి, మైసూర్ | బెంగళూర్, మైసూర్, పూణా |
| మొట్లగ్ | ఋగ్వేదం | కశ్యప | రేణుక మహూర్, మహారాష్ట్ర | భుమ్రాలా |
| ఓఝ | ఋగ్వేదం | కశ్యప | తెలియదు | బుక్సర్, అర, బల్లియ, బీహార్, ఉత్తరప్రదేశ్ |
| ముసాల్గావ్కర్ (వైద్య) | యజుర్వేదం | కౌండిన్య | మహాలక్ష్మి, కొల్హాపూర్ | ముసల్గావ్ (నాశిఖ్ జిల్లా |
| ముర్వేకర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | శ్రీ ఏకవీర దేవి ముర్హా (బికె). అంజాన్గావ్ తాలూక్, అమరావతి జిల్లా | తెలియదు |
| ముజందార్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | సప్తశృంగిమాత వాణి (నాశిక్). ఖండోబా, జెజూరి | తెలియదు |
| ముజుందార్ | ఋగ్వేదం | వశిష్ట | ఏకవీర దేవి | మిరాజ్ |
| ముజుందార్ | ఋగ్వేదం | భరద్వాజ | భవాని, తులజాపూర్, ఖండోబా జజూరి | తెలియదు |
| ముంగలె | యజుర్వేదం | కుత్స | భవాని తులజాపూర్, ఖండోబా జజూరి | తెలియదు |
| ముంగీ | యజుర్వేదం | పరాశర | రేణుక, శాల్వన్ శ్రీకొండ | తెలియదు |
| మురార్ | యజుర్వేదం | లోహితాక్ష | ఖండోబా | బీదర్, కర్ణాటక |
| నసెరి | ఋగ్వేదం | పరాశరా | భవానీ తులజాపూర్ | చింద్వారా |
| నర్గుండ్ | ఋగ్వేదం | కశ్యప | భవానీ తులజాపూర్, లక్ష్మినరసింహ | తెలియదు |
| నంద్గీర్ | యజుర్వేదం | కశ్యప | నరసింహ | తెలియదు |
| నంద్గీర్ | ఋగ్వేదం | గౌతమమహర్షి | మహామయదేవి కుక్నూర్, కర్ణాటక | తెలియదు |
| నడ్పురోహిత్ | ఋగ్వేదం | కశ్కప | లక్ష్మినరసింహ, షర్పలి, కర్ణాటక తెర్దాల్, | కర్ణాటక |
| నానాజ్కర్ | ఋగ్వేదం | విశ్వమిత్ర | మహాలక్ష్మి అంబాబాయి, కొల్హాపూర్, | నానాజ్, మహారాష్ట్ర |
| ననిలం | ఋగ్వేదం | హరితస్య | శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుపతిననీలం, | తమిళనాడు |
| నందేడ్కర్ | ఋగ్వేదం | వశిష్ట | అంబాబాయి, ఇచ్ఛాపూర్, మధ్యప్రదేశ్, బాలాజీ తిరుపతి | తెలియదు |
| నందేడ్కర్ | ఋగ్వేదం | జమదగ్ని, వత్స | బాలాజీ. తిరుపతి, మల్హారీ మార్తాండ్, జెజూరి, | నందేడ్, జెల్గావ్, కందేష్ జిల్లా |
| ననోటి | యజుర్వేదం | పరాశర | భవాని, తులజాపూర్, షోలాపూర్ దగ్గర మహారాష్ట్ర | విధర్భ (అఖోల) |
| నవల్గుండ్ | ఋగ్వేదం | తెలియదు | లార్డ్ బాలాజీ, తిరుపతి, | నవల్గుండ్, కర్ణాటక |
| నజర్బాగ్వాలే | ఋగ్వేదం | జమదగ్ని వత్స | నాగ్పూర్ & తులజాపూర్ భవాని | తెలియదు |
| నెర్లేకర్ | యజుర్వేదం | భరద్వాజ్ | శ్రీ చంద్రపరమేశ్వరి, శాంతి, గుల్బార్గా దగ్గర, కర్ణాటక | తెలియదు |
| నింబర్గి | యజుర్వేదం | శ్రీవత్స | తులజాపూర్ భవాని, షోలాపూర్ దగ్గర, మహారాష్ట్ర | దేవర్ నింబర్గీ, (రాంబావు రనదే మహారాజు గురువు నింబర్గి మహారాజ్) యొక్క పవిత్ర స్థలం |
| నింబోర్కర్ | ఋగ్వేదం | కౌండిన్యస | ఖండోబా (జజూరి), గిరిజా మాతా, ఔరంగాబాద్) | నింబోరా, దేబీగావ్, వెరుల్ (యల్లోరా గుహలకు ప్రతీతి) దగ్గర, ఔరంగాబాద్ |

(ఇంకావుంది)

సంక్షోభసమయంలో గట్టిగా నిలబడేవాళ్ళే గట్టివాళ్ళు.

## కన్నుల పండుగలా జరిగిన సత్ర షష్ఠిపూర్తి మహోత్సవాలు

వార్తలు



శ్రీ సింగరకొండ ప్రసన్నాంజనేయ బ్రాహ్మణ అన్నసత్రం స్థాపించి 60 సంవత్సరములు పూర్తి అయిన సందర్భముగా షష్ఠిపూర్తి మహోత్సవము ఘనంగా నిర్వహించ బడినది. ప్రతి సంవత్సరము ఫాల్గుణ పౌర్ణమి నాడు శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవములు జరుపబడును. ఆ సందర్భముగా సీతారామ కళ్యాణము, సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామివారి కళ్యాణము బ్రాహ్మణ సత్రములో జరుపబడుచున్నది. అలాగే ఈ సంవత్సరము కళ్యాణం జరుపబడి పదిమంది బ్రాహ్మణ పెద్దలకు సన్మానం జరుపబడినది. మిన్నెకంటి కోటేశ్వరరావు, మాదిరాజు వెంకటసుబ్బారావు, కోటా పున్నయ్యశాస్త్రి, ఓగిరాల వెంకట దుర్గాప్రసాద్, కోటా కోటేశ్వరశర్మ, కోటా శ్రీరామచంద్రమూర్తి, చీమలమర్రి వెంకటసుబ్బారావు, వంగల హరిశంకరావధాని, వేలమూరి శ్రీరామమూర్తి, మరియు కోటా లక్ష్మీనారాయణలకు ఆదిపూడి మోహనరావుచే ఘనంగా సన్మానం జరుపబడినది. సదరు కార్యక్రమమును పోలం రాజు వెంకటరమణరావు, పుట్టంరాజు సాయికుమార్, ధేనవకొండ సుబ్బారావు, త్రిపురారిబొట్ల చంద్రశేఖర శాస్త్రి, దుర్భాకుల సుబ్రహ్మణ్యం, ధర్మవరపు సీతారామయ్య, సిఎల్ సుబ్రహ్మణ్యం, తదితరులు కార్యక్రమమును నిర్వహించారు. **సేకరణ: ధేనువుకొండ సుబ్బారావు**

### ఒంగోలు మండలం ప్రకాశం జిల్లా వేద స్మార్త ప్రవర్తక విద్వత్ పరీక్షా పరిషత్

ఈ పరిషత్ 43వ వార్షిక సమావేశం ఎప్రిల్ 23వ తేదీ నుండి 25వతేదీ వరకు ప్రకాశం జిల్లా అద్దంకి మండలం సింగరాయకొండ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో సభలు జరుపబడునని, సభ్యులు కోట శ్రీరామచంద్రమూర్తి, కోట శివకామేశ్వరశర్మ, కోటా రాధాకృష్ణమూర్తి, కోటా లక్ష్మీనారాయణ, ఎ.శ్రీరామ చంద్రమూర్తిల ఆహ్వానము మేరకు జరుపబడున్న ఈ కార్యక్రమం జరుగుతున్నదని **చీమలమర్రి వేంకట సుబ్బారావు** నేడొక ప్రకటనలో తెలిపారు.

### నాచగిరీశునికి తలంబ్రాలు సమర్పించిన సీఎం

**వర్గల్:** బ్రహోత్సవాలను పురస్కరించుకుని మార్చి 26వ తేదీన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మెదక్ జిల్లా నాచారంగుట్ట శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రాన్ని సందర్శించారు. ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తిరుకళ్యాణోత్సవం పురస్కరించుకుని స్వామి వారికి కేసీఆర్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. గర్భగుడిలో మూలవర్యులను దర్శించు కుని పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం పొందారు. ఆయన వెంట మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సేకరణ: దోర్భల కాశీనాథ్‌శర్మ, హైదరాబాద్.**

**చందాదారులకు వినతి:-** ప్రతినెలా 20వతేదీలోగా మీకు"యజ్ఞోపవీతం"పత్రిక అందకపోతే సెల్:9966 250595 కు యస్.యం.యస్ చేయండి.-సంపా॥

### హైదరాబాద్‌లో సామూహిక ధర్మోపనయనములు

**హైదరాబాద్:** కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఎప్రిల్ 29వతేదీ బుధవారం రోజున కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య భవనములో సామూ హిక ధర్మోపనయనములు ఏర్పాటు చేశారు. అధిక వివరాల కొరకు బిఆర్.కె. ప్రసాద్, సెల్:9866552247ను లేదా జిబిఎన్ శాస్త్రి, సెల్:901079 1684ను సంప్రదించగలరు.

### ఒంగోలులో సామూహిక ఉచిత ఉపనయన మహోత్సవం

బ్రాహ్మణ సేవా సమితి, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఎప్రిల్ 23వ తేదీ గురువారం ఉదయం 11.30 ని॥లకు సామూహిక ఉచిత ఉపనయన మహోత్సవం జరుగు ను. ఇతర వివరాలకొరకు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు, అధ్యక్షులు బ్రాహ్మణ సేవా సమితి, ఒంగోలు, సెల్:9705456900ను లేదా చీమలమర్రి వెంకట సుబ్బారావు, సెల్:9502431397ను సంప్రదించగలరు.

**యజ్ఞోపవీతం వివాహబంధం-3 విడుదలయ్యింది.**
**500మంది వధువులు + 300మంది వరుల జాబిత తెలుగులో అన్ని తెగలవారికి ఉపయోగపడేరీతిలో,చిరునామా,సెల్‌ల తోసహా కలదు.వెల.రూ.200/- పంపిన కొరియర్‌లో పంపగలం.వివరాలకు: 9966250595.సంప్రదించండి!**

**శ్రీ మన్మథ నామసంవత్సర ఆదాయ వ్యయ-రాజపూజ్యావమాన పట్టిక**

| రాశి | ఆదాయం | వ్యయం | రాజపూజ్యం | అవమానం |
|---|---|---|---|---|
| 1.మేషం | 14 | 14 | 3 | 6 |
| 2.వృషభం | 8 | 8 | 6 | 6 |
| 3.మిధునం | 11 | 5 | 2 | 2 |
| 4.కర్కాటకం | 5 | 5 | 5 | 2 |
| 5.సింహం | 8 | 14 | 1 | 5 |
| 6.కన్య | 11 | 5 | 4 | 5 |
| 7.తుల | 8 | 8 | 7 | 1 |
| 8.వృశ్చికం | 14 | 14 | 3 | 1 |
| 9.ధనస్సు | 2 | 8 | 6 | 1 |
| 10.మకరం | 5 | 2 | 2 | 4 |
| 11.కుంభం | 5 | 2 | 5 | 4 |
| 12.మీనం | 2 | 8 | 1 | 7 |

www.telugubhasha.in



# జ్యోతిర్మార్గదర్శిని

-జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.



హైదరాబాద్‌లోని కనకదుర్గా ఆలయంలో పూజారి కాశీనాథ్‌శర్మతో పూజలు జరిపించుకున్న సినీనటులు వేణుమాధవ్,వారి మిత్రులు

**1.మొక్కపాటి బాల భవాని రేణుక, తణుకు**

**ప్రశ్న: వివాహము మరియు ఉద్యోగము గురించి**

**జవాబు:** జాతకురాలు ఆర్ద్ర నక్షత్రం 4వ పాదం, మిథున రాశి, తులాలగ్నంలో జన్మించినది. శని మహర్దశ 2010 జూన్ 3వ తేదీ నుండి ప్రారంభమైనది. ప్రస్తుతం శని మహాదశలో బుధ అంతర్దశ 2016, ఫిబ్రవరి వరకు జరుగును. జాతకంలో కుజ, శుక్ర, రాహు. కేతు గ్రహాలు స్థానసంచారం. కావున గ్రహశాంతి జరిపించిన యెడల 2016 మే నెల శుభదాయకం, ప్రతి మంగళ, శని, ఆది వారములలో కుజ అష్టోత్త, శని అష్టోత్తర శతనామావళి చదువుకున్న సంబధములు కుదురును.

**2. యం.రామన్, పుట్టినతేదీ: 15-4-1984, రాత్రి 10.10 ని॥లకు, పుట్టిన స్థలము: నెల్లూరు, చిత్తా నక్షత్రము 3వ పాదం, వృత్తి క్లర్క్ ,భార్య పేరు: రాజేశ్వరి, పుట్టిన తేదీ: 13-5-1987, 2.04 మధ్యాహ్నం, విశాఖ నక్షత్రం 2వ పాదం, పుట్టిన స్థం శ్రీకాకుళం, వృత్తి:లేదు. ప్రశ్న: నాతో గొడవలుపడి భార్య వెళ్ళిపోయినది. ఆ అమ్మాయి తల్లి దండ్రులు, నన్ను విడిచిపెట్టి వచ్చేయమనిరి. మీ తల్లితండ్రుల ప్రమేయం నా జీవితంలో ఉండకూడదని గొడవలు పెట్టి వెళ్ళిపోయినది. ఇప్పటికి 5 నెలలు గడిచిపోయినవి. నా భవిష్యత్తు తెలియ జేయవలసినది. భార్యతో డైవర్స్ అగునా? తన తప్పును తెలుసుకొని తిరిగి వచ్చునా?**

**జవాబు:** జాతకుడు చిత్తా నక్షత్రం 3వ పాదం, జాతకురాలు విశాఖా నక్షత్రం 2వ పాదంలో జన్మించారు. ఇరువురు జాతకములు పరిశీలించిన 2016 నవంబరు నెల నుండి మంచి రోజులు రాబోవుచున్నవి. ఇద్దరు విడివిడిగా ఉండడం తాత్కాలికమే. ఒకరినొకరు అర్థం చేసుకోవటం కొరకు ఈ క్రింది శ్లోకములను ప్రతిరోజు వీలైనంత జపం చేసుకోవలెను. జగదంబ ప్రార్థన.

**శ్లో॥ రౌద్రాయై నమో నిత్యాయై గౌర్యై ధాత్రై నమోనః।**
**జ్యోత్స్నాయై నేందురూపిణ్యై సుఖాయై సతతం నమః॥**

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.............................................
పుట్టిన తేదీ..................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం..................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి..............................
ఫోన్/సెల్ నెం...............................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................
...............................................................
...............................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:.............................................
ఊరు:.............................................
మీప్రశ్న:.............................................
...............................................................
...............................................................
...............................................................

పంపినవారి సంతకము.



## శ్రీ అనతంపద్మనాభా టూర్స్ & ట్రావెల్స్ ఉత్తరభారత (కాశి,బదరి) యాత్ర

తేదీ 1-5-2015 నుండి 27-5-2015 వరకు 5-6-2015 నుండి 31-6-2015 వరకు

ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.

***యాత్రాస్థలములు:*** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాథ, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జీ రూ.17,700/-**

**సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.** కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. ***వ్యవస్థాపకులు:*** **- డి.విజయేంద్ర చార్య, ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, సెల్:09440702447, 9866305191**

***సూచన:*** నేపాల్(ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఎప్రిల్ 9 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జీ రూ.13,500/-



లక్ష్యం కోసం పాటుపడని జీవితం వాసన లేని పువ్వు లాంటిది.

# హనుమంతుని తోకనెందుకు పూజించాలి

రచన: లక్కరాజు శ్రీనివాసరావు, అద్దంకి.



<u>**ప్రార్థనా శ్లోకం:**</u>

*మనోజవం మారుతతుల్యవేగం*
*- జితేంద్రియం బుద్ధిమతాం వరిష్టం।*
*వాతాత్మజం వానరయూధ ముఖ్యం*
*- శ్రీరామదూతం శివరసానమామి॥*

**భ**క్తి నవవిధములు అని శ్రవణం కీర్తనం, స్మరణం, పాదసేవనల, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మ నివేదనములు, నదులు ఎంతదూరం ప్రవహించినా సాగరం చేరకతప్పదు. భక్తులు ఏ రీతిన పూజించినా ఆ దేవ దేవుని సన్నిధికి చేరటం తుది లక్ష్యము. పసువులు రంగులు వేరు, పాలు రంగు ఒకటే,పూలు వాటి పరిమాణాలు వేర్వేరుగా యున్నా.నివేదన ఆ పరాత్పరునికి ఒకటే!

వాల్మీకి మహర్షికి **"కవికోకిల"** అను బిరుదము గలదు. కౌంచ పక్షుల జంటలో నొకదానిని నిషాదుడు తన నిశశరముతో కూల్చి వేయటమనే సంఘన బలమైనదిగా మహర్షి మనసున శోకముగా నాటుకొనిపోయి **"మానిషాదా"** అనే స్ఫూర్తిదాయక శ్లోకముదయించెను. ఆ శ్లోకమే జగత్కొణగుణధాముడు, జగదానంద కారకుడగు శ్రీరామచంద్రుని పయనమగు **"రామాయణం"** అను మహత్ గ్రంథ రచనకు బీజమైంది.

## భక్తి - విధానం

శ్రీరామ అను తారక నామమును నిరంతరం భజించిన హనుమంతుని జీవిత చరిత్రకు ఆధ్యమయ్యెను. దాస్యము అనే భక్తి మార్గమున హనుమంతుడు లోక పూజితుడైయ్యెను. భృత్యుడై, సదా శ్రీరామనామ సంకీర్తనామృతధారలను నిరంతరం తన హృదయాంక సీమ నందు నిల్పుకొని నిలిచిన భక్త శ్రేష్టుడు. గుడ్డిగా తన స్వామిని ఆరాధించలేదు. అవసరమైతే తన ప్రాణ సమానుడు, నిరంతరం భజించు ప్రభావగు రఘువంశ తిలకుడు, కౌసల్య నందనుడు, దశరథ తనుజుడిని, సీతామనోహరుడిని సైతము నెదించుటకు వెనుకాడని ధీరుడు –

రుద్రుని అవతారాలలో హనుమదవతారం ఎంతో ప్రశస్తమైనది. సమస్త దేవతలను పూజించిన ఫలం ఆంజనేయుని పూజించిన కల్గును. భోగము, యోగము, పరస్పరములు, వైరుధ్యసాధనములు. మానవ జీవితంలో ఏదో ఒక దానికే చోటుండును. కాని హనుమత్పూజ, ఆంజనే యుని ఆరాధన వలన పై రెండు లాభములు చేకూరునని పరాశర సంహితలో చెప్పబడినది.

## <u>కలుగుశుభాలు:</u>

*బుద్ధిర్బలం యశోధైర్యం, నిర్భయత్వ మరోగతా।*
*అజాడ్యం వాక్పటుత్వంచ హనుమత్స్మరణాత్ భవేత్॥*

శ్రీహనుమంతుని తలచినంతనే నిశ్చలబుద్ధి, జ్ఞానము, ధైర్యము, అజాడ్యం, వాక్ శక్తి కలుగును, ఆరోగ్యం చేకూరును. దుష్ట గ్రహ పీడనాశనము జరుగును. హనుమంతునికి మంగళవారం, శనివారములు ఇష్టమైనవి. ఎందుకనగా మంగళవారం నాడు రావణుని చెరలో అశోకవనిలో రాక్షస స్త్రీ పరుషోక్తుల నడుమ, భర్తచే విడబడి, గ్రహణము పట్టిన పున్నమి నాటి చంద్రబింబం వలె, మాసిపోయిన దుస్తులతో మలినమగు దేహంతోనున్న సీతాదేవిని కనుగొన్న గొప్పదినం. ఆయన జన్మదినం శనివారం. దీనినే మంద వాస రం అని సంస్కృతంలో అంటారు.

<u>**జననం:**</u> వైశాఖ మాసం కృష్ణ పక్షము, దశమితిథి, శనివారము పూర్వాభాద్ర నక్షత్రయుత, వైధృతీనామయోగముతో మధ్యాహ్న సమయాన సూర్యాది నవగ్రహములు దివ్య స్థితిలలో నుండగా కేసరీ ఆంజనీదేవుల సంతానమై కౌండిన్య వంశమునందు జన్మించెను. భరద్వాజ మహర్షి **"ఆంజనేయుడని"** నామకరణం చేసెను. మహాబలసంపన్నుడు, కపిశ్రేష్టుడు, వానరయోధ ముఖ్యుడు, కుంజరయూధముఖ్యుడు, వాయు నందనుడు, సుగ్రీవ మంత్రిగా రాక్షస సంహారిగా,అభయ హస్తుడుగా,మనోజ వంగలవాడిగా కీర్తిని పొందెను.

<u>**హనుమతుడెట్లయ్యెను:**</u> ఇంద్ర, అగ్ని, వరుణ, బ్రహ్మ రుద్రాది దేవతల వరప్రసాద్‌గా, రామాయణమహాగ్రంథానికి, మాలకు అలంకారణ భూషితుడగు **"మణిగా"** రామభక్తుడిగా, సమయోజితంగా ప్రవర్తించు బుద్ధిశాలిగా, ధైర్యవంతుడుగా, పట్టుకొన్న కార్యము ఎంత కష్టముతో కూడినదైనా నెరవేర్చగల పట్టుదలగలవాడిగా, వ్యాకరణ దోషములేకుండా మాట్లాడే భాషాకోవిధుడిగా, విషయమును సూటిగా, నిర్భయముగా చెప్పగల ధీయుతుడిగా, వేలాది రాక్షసులను అవలీలగా సంహరించిన పరాక్రమ వంతుడిగా కీర్తిని పొందెను.నాటి నుండి **"హనుమంతుని"**గా పేరు కలిగెను.

బాల్యంలో అలరిపిల్లవాడుగా వెంకటాచల పర్వతప్రాంతంలోనివశించెను. సూర్యుడిని పండుగా భావించి మింగబోయి ఇంద్రుని వజ్రాయుధ ఘాతమునకు మూర్ఛిల్లెను. అందులకు వాయుదేవుడు కినుక వహించగా, బ్రహ్మాదేవతలు, దిగివచ్చి అతనిని మూర్ఛనుండి పునరుజ్జీవితుడ్ని చేసి, చిరంజీవికమ్మని ఆశీర్వదించి, పలు శాస్త్రాస్త్రములతో అగ్ని వాయువు, యముడివలన ఎలాంటి బాధలకు గురి కాకుండునట్లు వరములను ప్రసాదించిరి. మునివాటికలల్లో అల్లరి పనులకు మునులు కోపించి శాపం పెట్టిరి. ఫలితంగా తన శక్తి, యుక్తులు, ధైర్యసాహసాలు తాత్కాలికంగా మరచి, విద్యాభ్యాసము కొనసాగించెను.

## విద్యాభ్యాసం - ఉద్యోగధర్మం

సూర్యుడు గురుదేవునిగా చేసుకొని సకల శాస్త్రములను నవ వ్యాకరణాంశములను అభ్యసించెను. భానుడికి ప్రియశిష్యుడైయ్యెను. **"భానుప్రియ"** అను నామము కలిగెను. తదుపరి ఋష్యమూక పర్వతంపైనున్న సుగ్రీవుడికి మంత్రిగా పనిచేసెను. వాలి సుగ్రీవులు కిష్కింధ రాజ్యానికి వారసులు. వాలి పెద్ద వాడగుటచే అధికారం చేపట్టెను. మాయావి యని రాక్షసుని చంపుటకై వెళ్ళిన వాలి ఎంతకూ తిరిగి రాక పోవడంతో, తప్పని పరిస్థితుల్లో సుగ్రీవుడు రాజ్యభారం వహించెను. రాక్షస మాయను అంతం చేసిన వాలి తిరిగి రాజ్యానికి వచ్చి పెద్దలు వారించిన వినక తమ్ముడితో తగువు పెట్టుకొని తన్ని, అతని భార్యను గూడా చేపట్టి అన్యాయంగా కిష్కింధను పాలించుచుండెను. సుగ్రీవుడితో పాటు, హనుమంతుడు, జాంబవంతుడు, నలుడు, అనువారలు ఋష్యమూక పర్వతంపై నివసించసాగిరి. శ్రీరాముడు సీతా వియోగంతో దండకారణ్యం నుండి జానకిని వెదుకును ఋష్యమూక పర్వతారణ్యములలోనికి వచ్చెను. ఈ మనుషులు, వారి వేషధారణ చూసి తనను చంపమని అన్నగారు పంపిన శత్రువులని భావించి భయపడి ఆందోళన పడసాగెను. హనుమంతుడు తన ధీశక్తితో రామ, సుగ్రీవ మైత్రిని చేసెను. వాలి సంహారం, సుగ్రీవునికి కిష్కింధ రాజ్యపట్టాభిషేకం, సీతమ్మను వెదుకుట మొ॥ అంశాలు వెగంగా జరిగిపోయెను.

మిగతా ప్రక్క పేజీలో . . .

ఏ సందర్భంలో వాడాల్సిన పదాలను ఆ సందర్భంలో వాడడమే శైలి అంటే.

32వ పేజీ తరువాయి . . .

**కర్తవ్యపరాయణుడిగా:** దక్షిణదిక్కుగా వెళ్ళిన జట్టుకు నాయకుడిగా జాంబవంతుడు, అంగదుడు, హనుమంతుడు గలరు. లంకలో ప్రవేశించటం, రాముని సందేశం విన్పించి, లంకాదహనం చేసి, సీతజాడవార్తను ప్రభువుకి నివేదించెను మరుతి. ఇలా కిష్కింద తరువాత లంకకు అపారసేన వాహినితో పయనం, రామసేతువు నిర్మాణం, అంగద రాయబారం, యుద్ధం, రావణుడు అంతం కావటం జరిగెను. ఈ విధంగా హనుమంతుడు కిష్కింధకాండలో పరిచయం కాబడి యుద్ధపరిసమాప్తి వరకు ప్రముఖ పాత్రను వహించెను. ఉత్తరరామాయణంలో లవకుశలను తిరిగి రాముడి వద్దకు చేర్చెను. రామాయణంలో హనుమంతుడి పాత్ర అపూర్వము, అత్యంతావశ్యముగా చిత్రీకరింపబడెను.

**ఇష్టమైనవి:** ఆంజనేయుడు సింధూరప్రియుడు, నాగవల్లీ ప్రేమికుడు, శ్రీ రామనామ బద్ధుడు. అయితే అతని వాలము ఎందుకు పూజించాలనే అనుమానం కొంతమందికి కలుగకపోదు. హనుమంతుడు కపి రూపము, కపి అనగా కోతి – కోతులకిష్టమైనది వాటి వాలనము. దాని సహాయముతో శాఖాచరులై వృక్షములపైకి, శాఖలపైకి లంఘించి జీవించును. లంకలో రావణుడు (హనుమంతుడని) దూతగా వచ్చినవాడిని భయంకరకారుడైన కపీంద్రుని సంహరించబోగా, విభీషనుడు వారించి తోకకు నిప్పు పెట్టించమని సలహానిచ్చెను.

## వాల(తోక)పూజనెందుకు చేయాలి? అంతరార్థమేమిటి? (గార్ధభనిస్వనుడిగాధ)

**పూ**ర్వం ఆర్ధభనిశ్వనుడు అను రాక్షసుడు శంకరుని గురించి ఘోర తపస్సు పొంది "**మృత్యుంజయుడనే**" వరం కోరుకొనెను. మెలుకువ ఉన్నంత కాలం నన్ను ఎవరూ చంపరాదనే ఆంక్షగూడా పెట్టెను."**తథాస్తు**" అనెను పరమేశ్వరుడు. వరబలగర్వం చేత ముల్లోకములను అల్లాడించ సాగెను. లోకకంతకుడైయ్యెను. ప్రజలకు సుఖశాంతులు కరువయ్యెను. దేవతలు అజ్ఞాత వాసమునకు పోయిరి. అంతట ఇంద్రుడు తన అష్టదిక్పాలకులతో బ్రహ్మ, విష్ణువులు సాయం కోరిరి. విష్ణువు దేవతలకు అభయప్రధానం చేసెను. త్వరలో సుఖశాంతులు చేకూరునని చెప్పి పంపెను.

శ్రీమహావిష్ణువు పరమేశ్వరుని వద్దకేగెను. ఓ మహానుభావా! నీవు దైత్యుడగు గార్ధభస్వనుడికి అమేదు వరాలిచ్చితివి. వాడు వరబలగర్వితుడై లోకాలను బాధలకు గురి చేయుచుండెను. అతని సంహారానికి అనుమతి నివ్వమని కోరెను. అంతట శివుడు చిద్విలాసుడై విషవక్షమును నాటినా, దానికి నీరు పోసినవాడు చూస్తూ సంహరించలేడు. అది నా తరం కాదనెను. శ్రీ మహావిష్ణువు లోకాలు కాపాడుట నావిది. నీ శక్తిని ఎదిరించకతప్పదని, అతడు నీ భక్తుడనీ, నీ అనుమతితో సంహరించాలనుకొన్నాను. అయినా తమరు నా కోర్కెను తిరస్కరించారు. నీ శక్తి గొప్పదో, నా శక్తి గొప్పదో తేల్చు సమయము వచ్చెనని పలికెను. శంకరుడు కోపితుడై వాదమునకు దిగెను. శివకేశువులు వాదన పెరిగి, పందెముకు పోయిరి. శివుడు ఓటమి పాలైన విష్ణుమూర్తికి దాస్యము చేయుదునని పలికెను.

అయినా లోకక్షేమము కోరువాడు శ్రీమహావిష్ణువు కనుక మారు మాట్లాడక కైలాసం వీడెను. పాపం పండెంతవరకు నెదురుచూచెను. జగన్మోహినీ రూపం ధరించి, ఆ రాక్షసుడి నివాసమునకు వెళ్ళి తన అందచందాలు, ఆట పాలతో వాడిని మోహితుడ్నిచేసెను. అంతట అతడు కామమోమితుడై, ఆమె రూపు రేఖా విలాసమునకు లొంగిపోయెను. మధుపానమత్తుడై, బలములలో నిర్వీర్యుడై ఆమె పొందుకై తహతహలాడుతూ పేలుచుండెను. అదను చూచి శ్రీమహావిష్ణువు వాడి రొమ్ముపై నొక్క పిడికిలి గుద్దు గుద్ది నేలపై పడవేసెను. వెంటనే భీకరాకారమగు తోడేలుగా మారి వాడిని



సంహరించెను. పందెంలో శంకరుడు పరాజయం చెందెను. కనుక తన పందెము ప్రకారం శివుడు మహావిష్ణువుకి దాస్యము చేయదలిచెను. తన రుద్రాంశలలో హనుమంతుడిగా ఆవిర్భవించెను. శ్రీరాముడు విష్ణుమూర్తి అంశలో కౌసల్య దశరధులకు అయోధ్యా నగరంలో రాజకుమారు డిగా జన్మించెను.నారదుని శాపం వలన శ్రీమహావిష్ణువు రామావతారం భూలోకాన అవతరించవలసి వచ్చెను. ఇవన్నీ రావణ సంహారానికి దేవతాలోకంలో జరిగిన పెద్ద ప్రణాళిక.

## ఆదిదంపతులుగా పార్వతీపరమేశ్వరుడులెందుకయ్యారు?

శంకరుడు పార్వతీదేవితో నొకనాడు భూలోకవన విహారానికి వెంకటాచల పర్వతంపై సంచరించుచుండగా, అక్కడ ప్రకృతి, నదీనదాలు, తరుల లతలు, పుష్పాలు, అందచందాలకు, పక్షులు, జంతువులు, సహజ సౌందర్యానికి ముచ్చటబడిరి. ఒకచోట వానర మిథునం రతిక్రీడలలో సుఖించడం చూసిరి. వారిరువురు దానిని చూసి రతియందనురాగం కల్గి వెయ్యి సంవత్సరములు క్రీడించగా, రుద్రుని వీర్యము మహాతేజస్సుతో పార్వతియందు ప్రవేశపెట్టి, దాని వేడిని తాళలేక ఆమె అగ్నికి అప్పగించెను. అగ్ని దానిని తనకన్నా బలవంతుడగ వాయుదేవునికి ప్రసాదించెను. వాయుదేవుడు దానిని అంజనా దేవి గర్భమున ప్రక్షేపించెను. ఇలా దశలు వారిగా రుద్రుడు హనుమదవతారం దాల్చెను. కనుక అతనిని రుద్ర వీర్య సంభూతుడనియు, వాయు పుత్రుడనియు, అంజనానందుడని, కేసరి తనయుడని, వివిధ నామాలు వివిధనామాలతో ప్రసిద్దమయ్యెను. ఆదిదంపతులగు పార్వతీదేవి తన భర్తను విడలేక "**వాలము**" రూపంలో సదా తన వెంట వుండునట్లు అనుమతికోరెను. అర్ధనారీశ్వరుడగు శంకరుడు తన భార్య కోర్కెను దీర్చెను. భార్య భర్తకు శక్తి స్వరూపము ఈ సంసారంలో ఆ పైలోకంలోను శివుడు కరుణామయుడు అతని శక్తి, శక్తి స్వరూపియగు పార్వతిలో గలదు. వారిద్దరూ భార్యాభర్తలు అనురాగానికి, చక్కని సంసారానికి ప్రేమ దాంపత్యానికి చిహ్నాలు. వసుధైకకుటుంబంవారిది. పార్వతీదేవి రూపం "వాలము" (తోక). కనుక మనుమంతుడితో పాటు "**వాలపూజ**" ప్రసిద్ధములైనవి.

***హనుమంతుని చరిత్ర తెలుసుకోవాలంటే...*** హనుమంతుని చరిత్ర వాల్మీకి రామాయణము, ఆధ్యాత్మిక రామాయణం, ఆనందరామాయణం, కంబణవరాయశాఖలు, తులసీదాసుదామాయులు, కన్నడ, తమిళ, తెలుగు, హిందీ, మొ॥ భాషలలో ఎన్నో రామాయణాలు కలవు. ఆకాశంలో ఎన్ని చుక్కలు గలవో రామాయణ సాహిత్యమును సృష్టించిన రచనలు గలవు. రఘునాధ రామాయణం, మెల్లరామాయణం, రామాయణకల్పవృక్షము, మొ॥ ఉత్తర రామాయణం,నిర్వచనోత్తర రామాయణం, ఇలా ఎన్నో గలవు. అయితే పరాశర సంహిత, సూత సంహిత, బ్రహ్మపురాణం, నారద, లింగ పురాణాలలో గూడా హనుమంతుని జీవిత చరిత్ర సంఘటనలు పెక్కు గలవు.

## హనుమంతుని ద్వారా మనం ఏమి తెలుసుకోవాలి...

హనుమంతుడు అశ్వత్థామ, బలి, వ్యాసుడు, భీష్ముడు, ధర్మ రాజుల వలె చిరంజీవత్వం గల్గిన గొప్ప పాత్ర. పౌరాణికంగాను, సాంఘికంగాను తీసుకుని పాత్ర చిత్రణా విధానమును నిశితముగా పరిశీలించిన ఎన్నో నిత్యావసర సూత్రాలు, వ్యక్తిత్వ వికాసం, నేటికి సమాజంలో యువకులు ఎలా మెలగాలో, వక్తృత్వపు పోటీలలో ఎలా పై చేయిగా ఉండాలో, పది మందిలో ఎలా జీవించాలో మనకు విశదమగును. పౌరాణిక, ఆధ్యాత్మిక, యోగ, ఆరోగ్య శాస్త్రాలలో మనం గొప్ప వ్యక్తిత్వము, గుణ సంపదలు గలిగిన వాడు హనుమంతుడు.

సమాప్తం.

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ఐఆర్ సిఐ ఎన్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు

ఐఆర్‌సిఓఎన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఢిల్లీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

**మొత్తం ఖాళీలు:** 38,**విద్యార్హత: ఇంజనీరింగ్‌లో సంబంధిత విభాగాల్లో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి,వయోపరిమితి: 31.3.2015 తేదీ నాటికి అభ్యర్థి 33 సం॥ల గరిష్టవయోపరి మితిని కలిగి ఉండాలి.**దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి

**దరఖాస్తు రుసుము:** ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులు రూ.100/-,ఇతర అభ్యర్థులు రూ.500 దరఖాస్తు రుసుము చెల్లించాలి.

### స్కూటర్స్ ఇండియా లిమిటెడ్‌లో ట్రేడ్ అప్రెంటీస్ పోస్టులు:

భారత ప్రభుత్వ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్‌లో ట్రేడ్ అప్రెంటీస్ పోస్టుల భర్తీకి అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. **మొత్తం ఖాళీలు:146,విద్యార్హత: ఐటిఐ ఉత్తీర్ణులై ఉండాలి,**ఎంపిక ప్రక్రియ: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది,దరఖాస్తు విధానం: అభ్యర్థి పూర్తి వివరాలతో కూడి దరఖాస్తు ఫారాన్ని సంబంధిత అడ్రసుకు పోస్టు ద్వారా పంపించాలి.**దరఖాస్తు చివరి తేదీ: నోటిఫికేషన్ వెలువడిన 4.3.2015 తేదీ నుంచి 21 రోజుల లోపు దరఖాస్తు చేయాలి.**

### యుపిఎస్సీ ద్వారా ఇంజనీరింగ్ పోస్టుల భర్తీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇంజనీరింగ్ సర్వీస్ ఎగ్జామినేషన్ – 2015 ద్వారా సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్ ఇంజనిరింగ్ ఖాళీల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. **మొత్తం ఖాళీలు: 475,వయోపరిమితి: 1.1.2015 తేదీ నాటికి అభ్యర్థి 21 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.**దరఖాస్తు రుసుము: ఎస్సీ, ఎస్టీ, పి.హెచ్, మహిళా కేటగిరి అభ్యర్థులు మినహా ఇతర అభ్యర్థులు రూ.200 దరఖాస్తు రుసుము చెల్లించాలి. **పరీక్ష తేదీ: 12.6.2015**, పూర్తి వివరాలకు చూడవలసిన వెబ్‌సైట్:www.upsconline.nic.in

### అన్నా యూనివర్సిటీలో 280 ఉద్యోగాలు:

చెన్నై అన్నా యూనివర్సిటీ (ఏయూ) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టుల వివరాలు: ప్రొఫెసర్ 102 పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్ 178 పోస్టులు**

విభాగాలు: సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, ఏరోనాటికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, పెట్రోకెమికల్ టెక్నాలజీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, కంప్యూర్ అప్లికేషన్స్.

**అర్హతలు: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, పిహెచ్‌డి ఉండాలి. టీచింగ్/రిసెర్చ్‌లో ప్రొఫెసర్‌కు పదేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి.** ఎంపిక: రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ద్వారా,దరఖాస్తూ: వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులను పూర్తి చేసి పంపాలి. రిజిస్ట్రేషన్ ఫీజు: The Registrar, Anna University, Chennai పేరుతో రూ.100 డీ.డీ.ని బ్యాక్‌లో చెల్లించాలి. **చివరి తేదీ: ఏప్రిల్ 10, 2015,**చిరునామ: The Registrar, Anna University, Chennai, Tamil Nadu-600025.

### యూపిఎస్‌సి ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ – 2015

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వేలు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటి టెలికామ్ డిపార్ట్‌మెంట్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ అండ్ హైవేస్‌లో ఇంజనీర్ పోస్టుల భర్తీకి నిర్వహించే ఇంజనీర్గిం సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2015కు యూనియన్ పబ్లిక్ సర్వీస్ (యుపిఎస్సీ) దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య: 475,**విభాగాలు: సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

**అర్హతలు: సివిల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ (ఇంజనీరింగ్)/ఏఎంఐ ఉండాలి**

వయసు: 21 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి, ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ధరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా,రిజిస్ట్రేషన్ ప్రారంభం: మార్చి 14, 2015,చివరి తేదీ: ఏప్రిల్ 10,**రాతపరీక్ష తేదీ: జూన్ 12, 2015,**వెబ్ సైట్www.upsconline.nic.in

**ఎయిమ్స్‌లో 441 నర్సు ఉద్యోగాలు.**పాట్నాలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఖాళీగానున్న 441 స్టాఫ్ నర్స్ ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతోంది. పోస్టు పేరు: **స్టాఫ్ నర్సులు (గ్రేడ్ 2),మొత్తం ఖాళీలు:441(ఓబీసి-112, ఎస్సీ-69, ఎస్టీ 31, జనరల్-229),అర్హతలు: గుర్తింపు పొందిన విద్యాసంస్థ నుంచి బీఎస్సీ నర్సింగ్/బీఎస్సీ (హానర్స్ నర్సింగ్/ పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్,అనుభవం: సంబంధిత విభాగంలో కనీసం 6 నెలలు,**వయసు: 30 సంవత్సరాలు, జీతం:9300–34800 (గ్రేడ్ పే-రూ.4600),దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా,ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: మార్చి 20, 2015 **దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 19, 2015,**వెబ్‌సైట్:www.aiimspatna.org

# ఏకచక్రపుర ఒక వధ

శ్రీమహాభారతములోని కథ.




## చిన్నారుల పేజి



**"అమ్మా! ఎందులకు నీవు పుత్రత్యాగము చేయుచున్నావు? ఎవ్వని బహుబలము వలన మనము లక్షాగృహము నుండి బయపడ్డామో ఎవ్వని శక్తి సామర్థ్యాల వల్ల దుష్టుడైన పురోచనుడు నశించాడో ఎవ్వని బలపరాక్రమాలు మనల్ని ఎల్లవేళలా దుర్యోధనుని బారి నుండి కాపాడుతున్నాయో ఏ వీరుని అండ చూసుకుని మనము సుఖముగా జీవిస్తున్నామో ఏ మహాబలశాలి కౌరవాదులకు గుండె దిగులు అయ్యాడో ఎవ్వన పై భారం మోపి పోగొట్టుకున్న రాజ్యక్ష్మిని మరల పొందుదామనుకుంటున్నామో అట్టి నాగాయుధ బలసంపన్నుడైన భీమసేనుని ఎందులకు త్యాగము చేస్తున్నావు తల్లీ!"** అని బకాసురునికి ఆహారముగా వెళుతున్న తమ్ముని చూసి తల్లి అయిన కుంతీదేవిని అడిగాడు ధర్మరాజు.

**"నాయనా! ప్రస్తుతము మనము ఈ విప్రోత్తముని ఇంటిలో ఆశ్రయము తీసుకుంటున్నాము. ఆ విప్రుని కుమారుడు బకాసురునకు ఆహారము కాకుండా కాపాడి ఆయన మనపై చూపిన వాత్సల్యానికి కృతజ్ఞను చూపించాలి. ప్రత్యుపకారం మన కనీస కర్తవ్యం. సాటి వారు బాధలలో ఉన్నప్పుడు ఆదుకోవటం మానవతాధర్మం. అదీ కాక ఇటువంటి పండితోత్తముని రక్షించటం మహాపుణ్యదాయకం. లోభం వల్లకానీ తెలియక గానీ మోహము వల్లకానీ నేనీ నిర్ణయము తీసుకోలేదు.**

**వెయ్యి ఏనుగుల బలమున్న భీమసేనుని పరాక్రమము మనకు తెలియనిది కాదు. హిడింబాసురుని వధించినప్పుడు మనకి అతని శక్తి ఎంతటిదో తెలిసిపోయింది. ఆ భీమసేనుడు పుట్టిన రోజే నా చేయిజారి క్రింద పడినప్పుడు అతని క్రింద ఉన్న రాయి నుగ్గునుగ్గైపోయింది! యుద్ధములో వజ్రిని కూడా ఢీకొనే బలమున్నది భీమునికి. కనుక ఇతడు నిస్సందేహముగా బకాసురుని వధించి ఈ ఊరికి ఉపకారం చేస్తాడనే నా నమ్మం. ఆపైన శ్రీకృష్ణుని దయ"** అని హితబోధ చేసింది మహాసాధ్వి అయిన కుంతీదేవి.

ధర్మజుడు తల్లి మాటలు విని ఎంతో సంతోషించి పుత్రవాత్సల్యంతో తమ్ముని మనసారా దీవించి పంపినాడు. అనుకున్న ప్రకారం భీమసేనుడు ఒక బండిలో అన్నం నింపుకుని ఆ రాక్షసుని స్థావరమునకు వెళ్ళి అతనిని పిలిచి తానే ఆ ఆహారమంతా తినసాగాడు. బకాసురుడు నరార్భకుడు తన భోజనం తినేస్తున్నాడని కుపితుడై గట్టిగా భీమునివీపుపై గుద్దాడు. చలించిన భీమసేనుడు ఆహారం తీసుకుంటూనే ఉన్నాడు. మహాక్రోధముతో బకుడు ఒక పెద్ద వృక్షమును పెకలించి భీమునిపైకి విసరబోయాడు,

ఇంతో భీముడు భోజనము ముగించి కాళ్ళూ చేతులూ కడుక్కొని ఆచమించి శుచి అయ్యి రాక్షసుడు విసిరిన చెట్టుని పట్టుకుని తిప్పికొట్టాడు! అలా కొంత సేపు వారు రాళ్ళతో చెట్లతో భీకర యుద్ధం చేసి చివరికి ముష్టియుద్ధము చేయసాగారు. అలసిపోయిన రాక్షసుని బోర్లదోసి తన మోకాలిని బకుని వీపుపైన ఉంచి బలముగా ఒక్క ముష్టిఘాతం ఇచ్చాడు భీముడు. బకుడు ఆర్తనాదాలు చేస్తూ అసువులు బాసినాడు.

ఆ కేకలు విని బకుని బంధువులు బైటికి వచ్చారు. భయకంపితుడైన వారితో భీముడు "ఇకనుంచీ మీరు మనుషులను హింసించటం మానకపోతే మీకు ఈ బకునికి పట్టిన గతే పడుతుంది" అని హెచ్చరించాడు. వారందరూ అలాగే ప్రతిజ్ఞ చేసి వెళ్ళిపోయారు. ఆ రోజు నుండీ ఏకచక్రపురంలోని ప్రజలు హాయిగా జీవించడం మొదలుపెట్టారు.

**పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కమారు చూద్దాం:–**

–కుంతీదేవి ధర్మరాజుకు చేసిన హితబోధ మనమెన్నడూ మరువరాదు. కృతజ్ఞత ఆత్మరక్షణ కనీస కర్తవ్యాలని మనకు ఈ కథద్వారా తెలిసినవి.

–ఒక సజ్జనుడు తన బలాన్ని పరోపకారానికి ఎలా ఉపయోగిస్తాడో మనకు ఈ కథలో భీమసేనుని ద్వారా తెలిసింది. అదే దుష్టులైన కౌరవులు తమ బలాన్ని యుక్తిని ప్రజాశ్రేయస్సుకు వాడకుండా మత్సరముతో పాండవులను మట్టుపెట్టడానికి ఉపయోగించారు.

**సుఖ దు:ఖాలను, రాగద్వేషాలనూ ఒకేవిధంగా చూడగలిగిన వాడే స్థితప్రజ్ఞుడు – భగవద్గీత.**



# ఏప్రిల్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

**శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,**

సెల్ : **9848520336.**

**మేషం :**



శుక్రుడు బాగా ఉన్న కారణంగా కుటుంబ విషయముల యందు యిబ్బందులు సరిచేయుస్థితిగా ముందుకు వెళతారు. విచిత్ర మయిన కాలము అనే చెప్పాలి. ఎవరినీ నమ్మి ముందుకు వెళ్ళరాదు. షేర్ వ్యాపారులు బహు జాగ్రత్తగా మెలగవలసిన కాలము. వాహన చికాకులు మాత్రం తొలగిపోతాయి. వస్త్ర దాన లాభం చేకూరుతుంది. వృత్తి విషయంగా యిబ్బందులు తప్పవు. కోర్టు చికాకులు తీరవు. ఆర్థిక విషయాలయందు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. మీ యొక్క ఋణ విషయములయందు చికాకులుంటాయి. ఆరోగ్యం విషయంలో బహు జాగ్రత్తలు పాటించాలి. రక్త సంబంధ, జ్వర సంబంధ యిబ్బందులు రాగలవు.

**వృషభం:**




శుభాశుభ మిశ్రమంగా ఫలితాలు ఉంటాయి. బంధువులతో కలహాలు రాగలవు. అయితే 5వ తేదీ వరకు ఉద్యోగం విషయంగా బాగా ఉంటుంది. మీకు నిరుత్సాహంగా, బద్ధకం బాగా పెరుగుతాయి. అంతేకాకుండా ఓర్పు, సహనం చాలా అవసరం. ఎవరివిషయాలలోనూ కలుగచేసుకోకండి. ప్రయాణములు అవసరం కొద్ది చేయండి. అధిక ప్రయాణాలు, వాహనాలు, పనిముట్లు మీకు యిబ్బందికరము. అంతేకాక ఆర్థిక విషయములయందు విశేషం ఉండదు. చికాకులు వుంటాయి. అన్ని విషయాలలోను ఖర్చులు అధికం. ఆరోగ్యం విషయంలో రోజూ జాగ్రత్తగానే ఉండాలి. నరాల బాధ ఉన్నవారికి సమస్య ఎక్కువ.

**మిధునం:**



కాలం బహు అనుకూలం. అన్ని విషయాలలోను మంచి ఫలితాలు అందుతాయి. రోజూ శ్రమచేసిన కొద్దీ మంచి ఫలితాలు అందుతాయి. ఉద్యోగ వ్యాపార విషయాలయందు మంచి ఫలితాలు అందుతాయి. అయితే ఎవరి విషయంలోనూ ఎక్కువగా కలుగచేసుకోవద్దు. మీ యొక్క విషయములు అన్నింటిలోను కూడా అందరిసహకారము బాగా లభిస్తుంది. కోర్టు విషయములు లాభదాయకం. ఆర్థిక విషయములయందు ఎక్కడా యిబ్బందులు రావు. ఋణ విషయాల యందు కూడా మంచి ఫలితాలుంటాయి. ఆరోగ్యం విషయంలో బహుజాగ్రత్తలు పాటిస్తారు. సమస్యలు లేకుండా సాగిపోతారు. విద్యార్థులకు అనుకూలము.

**కర్కాటకం:**



మంచి కాలమే. రోజూ వారీ కార్యక్రమములు అనుకూలముగా సాగిపోతాయి. సమస్యలు లేని మంచి జీవనం చేస్తారు. కుటుంబ విషయంలో అందరూ సహకరిస్తారు. అలాగే శుభకార్యము, పుణ్యకార్యము విషయంగా మంచి ఆలోచనలు చేఆస్తరు. ఉద్యోగ వ్యాపార విధి నిర్వహణలు మీరు లాభదాయకంగా నెరవేరుస్తారు. అందరితోనూ మంచి ఫలితాలు సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయములయందు మీ యొక్క తెలివి బాగా పనిచేసి మీకు లాభాలు చేకూరుస్తుంది. ఆరోగ్య విషయంలో బహుశ్రద్ధ తీసుకుంటారు. విద్యార్థులకు ఈ నెల కాలము అనుకూలము.

**సింహం :**



మితిమీరిన విశ్వాసము పనికిరాదు. అలాగని నిరుత్సాహము పనికిరాదు. ఎవరి వ్యవహారముల యందు కలుగ చేసుకోవద్దు. ఎవరినీ మీ వ్యవహారములలో కలుగచేసుకొనీయవద్దు. ప్రతిపనీ స్వయంగా చేసుకోవాలి. ఋణవిషయాలలో కొత్తవి సమయానికి అందవు. మార్కెట్‌లో టార్గెట్‌తో ఉన్న వ్యాపారులు, ఉద్యోగులకు ఈ నెల శ్రమ తప్పదు. అన్నవస్త్రములు సమయానికి అందని స్థితి. భోజన యిబ్బంది తప్పదు. ఆర్థిక విషయములయందు ఆదాయం సరిపడా అందదు. అలాగే ఖర్చులు అదుపు చేయలేరనే చెప్పాలి. ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్తలు అధికంగా పాటించకపోతే చికాకు తప్పదు. విద్యార్థులకు సాధారణం.


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



పనిచేయు ఉత్సాహం ఉన్నా,కాలం, సందర్భం సరిగా కలసిరావు. ఒక విధమయిన భయం మిమ్మల్ని ఆవహిస్తుంది. అయితే ఉద్యోగ వ్యాపార విషయాలయందు సానుకూల స్థితి ఉండదు. అధికారుల ద్వారా మీకు ఏదో అవమానం జరుగుతోంది అని భావిస్తారు. దేశాంతర వాసం మీద కోరిక పెరుగుతుంది. ఆర్థిక విషయములయందు ఆదాయం బాగా ఉన్ననూ, ఖర్చులు అధికంగా ఉంటాయి. ఋణ చికాకులుంటాయి. ఆరోగ్య విషయంలో మీరు బహు జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక విచిత్ర కాలమే నడుచును.

**తుల :**



అంతా ఏదో వింతగా కాలం నడుచును. విజ్ఞాన, వినోద కార్యక్రమముల యందు ఎక్కువ దృష్టి ఉంచుతారు. రోజూవారి కార్యముల యందు అడ్డంకులు ఉంటాయి. అనవసర విషయాలయందు కల్పించుకుని అవమానాలు పొందుతారు. అంతేకాకుండా ఋణ విషయాలలో ఒక విధంగా జాగ్రత్తలు అధికంగా పాటించవలసిన కాలము. వుద్యోగ వ్యాపారం అనుకూలంగానే ఉండును, ఆర్థిక విషయాలయందు ఆదాయం యిబ్బంది ఉండదు. కాని ఖర్చులు నియంత్రించలేని స్థితి ఉంటుంది. ఆరోగ్యం విషయాలలో శుక్ర కుజ సంచారం బాగా లేదు. శాంతి చేయించడం శ్రేయస్కరం. విద్యార్థులకు అనుకూలము.

**వృశ్చికం:**



ఒక పక్కన మనో ధైర్యము, తెలివి ప్రదర్శన, మరొక వైపు ప్రతిపనీ ఆలస్యం అవడం ఈ కారణం చేత ఎంతో మిశ్రమ ఫలితాలతో కాలక్షేపం అవుతుంది. ఎవరూ సహకరించరు. కొన్ని సందర్భాలలో భార్య తరపు బంధువులతో కలహములు రాగలవు. అంతేకాకుండా సంతానం మీ క్రింద పనిచేయు వారు మీ మాట సరిగా లెక్కచేయక పోవడం సమస్యలకు దారి తీస్తుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం సరిగా లేకపోవడం అలాగే ఋణ సమస్యలు పెరుగుతాయి. ధైర్యంగానే ఉంటారు. ఆరోగ్య విషయాలలో యిబ్బంది ఉండదు. విద్యార్థులు మంచి జీవనం చేస్తారు.

**ధనుస్సు :**



అకాలంలో భోజనాదులు చేయవలసి ఉంటుంది. కొన్ని అనవసర విషయాలయందు మానసిక ఆందోళనలు అధికం అవుతాయి. అయితే ఈనెల అంతా వర్కర్స్ సహకారం చాలా బాగుంటుంది. అందరితో సహకారం పొందుతూ, ఉద్యోగ, వ్యాపార కుటుంబ విషయాలలో యిబ్బందులు తెలివిగా సరిచేస్తారు. కుటుంబంలో పెద్దలకు ఆరోగ్య విషయంగా ఖర్చు పెరుగుతుంది. అసంతృప్తి అధికముగా ఉంటుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం సకాలంలో అందకపోవడం, ఖర్చులు అధికస్థాయిలో రావడం జరుగుతాయి. ఆరోగ్య విషయంలో పెద్ద యిబ్బందులు ఉండవు. కాని అవయవ ప్రతికూలతలు ఎక్కువ. విద్యార్థులకు చికాకులు.

**మకరం :**



స్వేచ్ఛా ప్రవర్తనకు అనుకూలమయిన కాలము. ముఖ్యంగా ఉద్యోగంలో చాలా చక్కటి వార్తలు వింటారు. కోర్టు వ్యవహారముల వంటి వాటిలో అనుకూల స్థితి ఉంటుంది. సంఘ కార్యక్రమములు, పుణ్య కార్యక్రమముల యందు దృష్టి అధికంగా ఉంచుతారు. అంతేకాక కుటుంబవిషయాల యందు మీకు ప్రతిబంధకాలు లేకపోవడం చాలా అనుకూలము. ఆర్థిక విషయాలయందు ఆదాయము బాగుండి, ఖర్చులు కూడా అధికంగా వస్తాయి. కానీ ఆరోగ్య విషయంలో కూడా సమస్యలు లేని జీవనమే. విద్యార్థులకు శ్రమ ఎక్కువ.

**కుంభం :**



ఉద్యోగ విషయంలో తెలివి, ధైర్యం ప్రదర్శించి మంచి జీవనం సాగిస్తారు. నూతన ప్రయత్నాలకు అనుకూల మయిన కాలం మాత్రం కాదు. ఫైనాన్స్ షేర్ వ్యాపారులు ఈ నెల దూకుడు తగ్గించి వ్యాపారం చేయాలి. ఇక కుటుంబం విషయంలో చిన్న చిన్న కలహములకు అవకాశం ఉన్నది. వ్యాపారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ధైర్యయుక్తమయిన బుద్ధి ప్రదర్శిస్తారు. ఆర్థిక విషయములయందు ఆదాయం సరిగా అందకపోయినా, ఖర్చులు అదుపు చేయగలుగుతారు. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు పాటిస్తారు. చికాకులు ఉండవు. విద్యార్థులకు గురు శుక్ర బలం లేదు.


**మీనం :**



అంతా శుభమే. కాని ప్రతి పనీ అధిక శ్రమ, ఒత్తిడి చికాకులు కలుగచేసి పూర్తి చేస్తుంది. గురు శుక్ర సంచారం అనుకూలం. అందువలన తెలివిగా కుటుంబ విషయముల యందు ప్రవర్తించి మంచి జీవనం సాగిస్తారు. వాహనం, వర్కర్స్, కుటుంబంలో పెద్దలు, మనం వాడుకునే పనిముట్లు చికాకులు సృష్టిస్తాయి. అన్నీ ఓర్పుగా, నేర్పుగా సాధిస్తారు కానీ ఆర్థిక విషయములయందు సానుకూలత తక్కువ. మితిమీరిన ఖర్చులు ఉంటాయి. అందరితో ఖర్చు, ఆరోగ్య విషయములో సానుకూలత ఉండదు. అయితే ముందుగా గుర్తించి పరిష్కారం వెదుకుతారు.

## వరులు:

1.ఆ.ని,హరితస, నీలంరాజు హరిబాబు, పుతే:15-6-1978, ఎత్తు:5.6, విద్య: ఎం.ఎ (సంస్కృతం), ఉద్యోగం:సంస్కృతం లెక్చరర్ (శ్రీచైతన్య, ఒంగోలు), జీతం: నెలకు 20వేలు, కావి:మంచి సంప్రదాయం కలిగిన కుటుంబము, 10వ తరగతి లేదా ఇంటర్ మీడియట్, శాఖా బేధం లేదు, **కాంటాక్టు:**నీలంరాజు హరిబాబు, ఒంగోలు, సెల్:94403 63583.



2.కౌండిన్యస, చంద్రపాటి హృషీకేశవరావు, పుతే:2-10-1980, నక్షత్రం:పుష్యమి 2వ పాదం, రాశి:కర్కాటక రాశి, ఎత్తు:5.6, విద్య:ఎం.ఎ (తెలుగు), ఎం.ఎ (సంస్కృతం), బిఇడి, ఉద్యోగం:తెలుగు టీచర్, శ్రీచైతన్య టెక్నో స్కూల్, జీతం:నెలకు 10వేలు, కావి: టిటిసి లేదా బిఇడి, లేదా ఏదైనా డిగ్రీ, శాఖాబేధం లేదు,**కాం టాక్టు:**చంద్రపాటి వెంకటసత్యనారాయణమూర్తి, మెయిన్‌రోడ్డు, అద్దంకి, ప్రకాశంజిల్లా, సెల్:9676005234, 9948033795.



3.ఆ.ని., అగస్త్య, దోసపాటి ఫణికుమార్, పుతే:18-8-1982, సమయం:ఉదయం 5.00, నక్షత్రం:పుష్యమి, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:డిప్లమో (ఎలక్ట్రికల్), ఉద్యోగం:బిఎస్ఎన్ఎల్ (ఇ), కాంట్రాక్ట్ బేసిక్, జీతం:నెలకు 12వేలు, ఆస్తి వివ రాలు, ఒంగోలులో సొంత ఇల్లు, చందలూరులో పొలం, కావి:ఇంటర్‌లేదా డిగ్రీ, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**దోసపాటి నాగలక్ష్మి, డోర్‌నెం.10-1-30 (2), బాలాజీరావుపేట, రంగారాయుడు చెరువు దగ్గర, ఒంగోలు, సెల్:8179967299, 9441522734.



4.ఆ.ని., కాశ్యపస,జిల్లెళ్లమూడి రాధాకృష్ణ,పుతే:24-6-1981, నక్షత్రం: పూర్వాభాద్ర 2వ పాదం, ఎత్తు:5.6, విద్య:ఎం.ఎ (ఇంగ్లిష్), బిఎస్సీ, బిఇడి, ఉద్యోగం:డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎపి ఐసిసి కార్పోరేషన్ (ఎపి గవర్నమెంట్ అండర్‌టేకింగ్), జీతం:నెలకు 15వేలు, **కావి:**ఇంటర్,డిగ్రీ, లేదా ఉద్యోగస్థు రాలుండవలయును, ఉద్యోగం లేకపోయినా ఫరవాలేదు, **కాంటాక్టు:**జిల్లెళ్ల మూడి చంద్రశేఖర్‌రావు, 16-3-920, ముత్యాలపాలెం బ్యాంక్ కాలనీ, రామలింగాపురం (ఎక్‌టెన్షన్), నెల్లూరు, సెల్:8500533015, 9494292770.

5. మధ్వ,కౌశికస, ముప్పవరపు సుధీర్, పుతే:29-5-1977, ఉ॥ గం॥5. 58 ని॥, అద్దంకి, ఎత్తు:5.2, నక్షత్రం:హస్తా 4వ పాదం, విద్య : బి.టెక్, ఉద్యోగం: సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (ఇమ్యూలెక్స్) నెలకు జీతం:3లక్షలు, ఎడమ మోకాలి క్రింద జైపూర్ కాలు కలిగి ఉన్నాడు. కావి:మంచి సాంప్రదాయం, పి.జి. ఉంటేచాలు, శాఖాబేధం లేదు, కాంటాక్టు:యం.లక్ష్మీనరసింహ రాఘ వేంద్రరావు, ఇం.నెం.3-92-ఐ. యల్.టి.డి.కాలని, కొత్తపేట, చీరాల, ప్రకాశంజిల్లా, సెల్: 9849806827. (6-6)



### సింహాచలంలో వివాహ పరిచయ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికల సంఘముల అసోసియేషన్ అధ్యక్షులు యం. కామేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో సింహాచలం శ్రీవిద్య కేంద్రం వారు మే 28వ తేదీ ఆదివారం 1 నుండి 4 గంటల వరకు సింహాచలం లోని శ్రీనివాస కళ్యాణమండపంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించనున్నారు. మరిన్ని వివరాల కొరకు పాకల జగన్నాథరావు, ఆర్గనైజర్, విశాఖపట్నం, ఫోన్:0891-2591806, సెల్:9347540184 ను సంప్రదించ గలరు.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువులు

1.ద్రావిడ, శ్రీవత్సస యం.లక్ష్మీ భవాని, పుతే:27-10-1987, నక్షత్రం:మూల 4వపాదం, ఎత్తు: 5.1, రంగు:చామనఛాయ, విద్య: యం. యస్.సి, ఉద్యోగం:ల్యాబ్ టెక్నీషియన్, జీతం:నెలకు 16 వేలు, కావి:పర్మి నెంట్ జాబ్, బ్యాంక్, రైల్వే, టీచర్, లెక్చరర్స్, ఎత్తు 5.6 ఉండాలి, నెల్లూరుకు దరిదాపులలో నివాసి, **కాంటాక్టు:**యం.ప్రసాద్, క్వార్టర్ నెం.553, ఫెస్ 2, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఫోన్:08623-215693, సెల్:9492691035.

2.ఆరామద్రావిడ, కౌండిన్యస,కూచిబొట్ల సాయిమానస, పుతే:19-4-1992, రంగు:తెలుపు, ఎత్తు: 5.8, విద్య:బి.టెక్ (సిఎస్‌సి),ఎంబిఏ (2వ సంవత్సరం), కావి:ఎత్తు 5.10 ఉండాలి, 4 సంవత్సరాల వయసు తేడా ఉండాలి, సాఫ్ట్‌వేర్/సిఎ/స్టేట్ లేదా సెంట్రల్ ఆఫీసర్, **కాంటాక్టు:**కూచిభొట్ల జనార్ధన స్వామి, టీచర్,3-7- బ్యాంక్ స్ట్రీట్, ముంగడ, పి.గన్నవరం మండలం, తూ॥గో॥ జిల్లా, సెల్:88 86867939.



### నెల్లూరులో వివాహ పరిచయ వేదిక

ఏప్రిల్ 26వ తేదీ నెల్లూరులోని స్టౌన్ హౌస్ పేటలోని పప్పుల వీధిలో గల శ్రీసుమంగళీ కళ్యాణ మండపం నందు రాష్ట్రస్థాయి 13వ బ్రాహ్మణ వధూ వరుల పరిచయ వేదిక ఉ॥ 9గం॥ నుండి సా॥ 5గం॥ల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకొరకు జి.వి.శివ నారాయణ,సెల్:944189 5595,యం.కామేశ్వర ప్రసాద్, సెల్:998502517ను సంప్రదించగలరు.


**యజ్ఞోపవీతం వివాహబంధం-3 విడుదలయ్యింది.**

**500మంది వధువులు + 300మంది వరుల జాబిత తెలుగులో అన్ని తెగలవారికి ఉపయోగపడేరీతిలో,చిరునామా,సెల్‌ల తోసహా కలదు.వెల.రూ.200/- పంపిన కొరియర్‌లో పంపగలం.**

**వివరాలకు: 9966250595,సంప్రదించండి!**

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

క్రోధం, అసహనం అన్నవి అవగాహనకు అడ్డొచ్చే జంట శత్రువులు.



# ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



ఎ. సుదర్శనరావు, మియాపూర్, హైదరాబాద్, ఫోన్: 040-23046192, సెల్:9963203924.

## వరులు:

**1.**ఆ.ని, భారద్వాజస, వుండవల్లి నవీన్ కుమార్, తండ్రి శేష ప్రసాద్, పుతే:20-6-1985, సాయంత్రం 9.30, గుంటూర్, ఎత్తు:5.9, నక్షత్రం:పునర్వసు 4వ పాదం. రంగు:ఎరుపు, విద్య:బి.టెక్, మెకానికల్, ఉద్యోగం:విప్రోలో సాఫ్ట్వేర్ ఇంజనీర్, హైదరాబాద్, టీమ్‌లీడర్, జీతం:జీతం:సంవత్సరానికి 8.5లక్షలు, కావి:23 నుండి 27 సంవత్సరాల లోపు ఉండాలి, ఎత్తు 5.3 నుండి 5.6 ఉండాలి, అదేశాఖ, డిగ్రీ నుండి పీజీ, **కాంటాక్టు:**ఉండవల్లి, తాడేపల్లి మండలం, ఫోన్:08645-272312.

**2.**ఆ.ని., కౌడిన్యస, పొత్తూరు మహేష్, తండ్రి:కీ.శే॥ మధుసూధన రావు, పుతే:30-7-1989, రాత్రి 12.10, ఎత్తు:5.8, నక్షత్రం:ఆరుద్ర 3వ పాదం, విద్య:బి.టెక్, ఉద్యోగం:టెక్ మహేంద్ర, హైదరాబాద్, జీతం:నెలకు 3.5లక్షలు, కావి:3 నుండి 4 సంవత్సరాలు వయసు తేడా, అదేశాఖ, బిటెక్, ఎత్తు 5.4 నుండి, **కాంటాక్టు:**హైదరాబాద్, సెల్:9949754188.

**3.**ఆ.ని., కణ్వస, మునిపల్లి శ్రీకాంత్, తండ్రి నాగభూషణం, పుతే: 12-5-1979, సమయం:రాత్రి 7.45, విజయవాడ, ఎత్తు:5.2, నక్షత్రం: అనూరాధ 1వ పాదం, మంచి అందం, విద్య:ఎంబిఏ, ఉద్యోగం:ఐబిఎం, బెంగళూర్, జీతం:సంవత్సరానికి 5.5 లక్షలు, కావి:అదేశాఖ/ఉపశాఖలు, 1 నుండి 7 సంవత్సరాలు వయసు తేడా, ఎత్తు 5.1 లోపల ఉండాలి, పిజి,డిగ్రీ, **కాంటాక్టు:**బెంగళూర్, ఫోన్:040-23343018, సెల్: 88979069215.

**4.**వై.వె., భారద్వాజస, వద్ది లక్ష్మీనారాయణ, పుతే:9-2-1982, ఎత్తు:5.6, నక్షత్రం:మఖ,విద్య:ఎం.ఎస్.సి, కంప్యూటర్స్, ఉద్యోగం:సాఫ్ట్వేర్ ఇంజనీర్, టిసియస్, హైదరాబాద్, మంచి అందం, కావి:అదేశాఖ, పి.జి నుండి డిగ్రీ, ఎత్తు 5.2 నుండి, **కాంటాక్టు:**ఈశ్వరపద్మ, సెల్:967 6401212, 9642102122, హైదరాబాద్, సెల్:8790366239.

**5.**వై.తె., కౌండిన్యస, రాయూరి వెంకటరమణ, పుతే:13-3-1981, సమయం:మధ్యాహ్నం 1.00, హైదరాబాద్, ఎత్తు:5.9, రంగు:చామన ఛాయ, విద్య: డిప్లమో, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఉద్యోగం:సత్యం అడ్మినిస్ట్రేషన్, వడోదర (బరోడ), కావి:తగిన సంబంధం, శాఖలు/ఉపశాఖలు, **కాంటాక్టు:**తండ్రి లక్ష్మీనారాయణ, బరోడ, గుజరాత్, ఫోన్:0265-2531087, సెల్:09724023562, 09662488492.

**6.**ప్ర.శా.ని., కాశ్యపస, ఘట్రాజు శేఖర్, తండ్రి: భాపూజీ, పుతే:3-7-1985, సమయం:ఉదయం 9.00, నక్షత్రం:పూర్వాషాఢ 4వ పాదం, ఎత్తు:5.8, మంచి అందం, విద్య:బి,టెక్, ఉద్యోగం:సాఫ్ట్వేర్ ఇంజనీర్, జీతం:5లక్షలు, మూడు సొంత ఇళ్ళు, కావి:శాఖ/ఉపశాఖలు, సాఫ్ట్వేర్ ఉద్యోగం, ఎత్తు 5.3 నుండి, మంచి అందం, **కాంటాక్టు:**అప్పారు, హైదరాబాద్, సెల్:9989977633.

**7.**ఆ.ని., భారద్వాజస, బందానాగ బాలసుబ్రహ్మణ్యం, పుతే:3-9-1990, నక్షత్రం:అనూరాధ, అభయసాయిబాబా మందిరంలో పూజారి, నెలకు 10వేలు ఆదాయం, కావి:శాఖ/ఉపశాఖలు, గృహిణి, **కాంటాక్టు:** తండ్రి బందా కోదండరామయ్య, ఒంగోలు, సెల్:9676345022, 986630 5846, 9676800167.

**8.**ఆ.ని., భారద్వాజస, కసుబు కిషోర్ కుమార్, తండ్రి తిరుమల రావు, పుతే:9-7-1980, నక్షత్రం:రోహిణి 2వ పాదం, ఎత్తు:5.8, విద్య:బి.యస్.సి., సొంత వ్యాపారం, హైదరాబాద్, జీతం:నెలకు 20వేలు, + వ్యాపారం క్రింద 20వేలు, కావి:18 సంవత్సరాల నుండి హైదరాబాద్‌లో స్థిరపడినారు, స్వగ్రామము అచ్చంపేట, మహబూబ్‌నగర్, కావి:శాఖలు/ఉపశాఖలు/డిగ్రీ, అందం, **కాంటాక్టు:**హైదరాబాద్, సెల్:94922767461, 9640419085, 9440210962.

**9.**ఆ.ని., కౌశికస, తురగా సుధాకర అనంతరామ సుబ్రహ్మణేశ్వరరావు, తండ్రి: నారాయణమూర్తి, పుతే:28-2-1968, నక్షత్రం:శతభిషం, ఎత్తు:5.4, విద్య:బి.ఎ., బిఇడి, ఉద్యోగం:ఎంపి స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్, మంచి ఆస్తిపాస్తులు, కావి:అదేశాఖ/ఉపశాఖలు, గృహిణి,**కాంటాక్టు:**తండ్రి టి.యల్. నారాయణమూర్తి, దుగ్గిరాల, గుంటూర్ జిల్లా, సెల్:9502889221.

**10.**ప్ర.శా.ని., కౌడిన్యస, తెనాలి కృష్ణ నిరిణ్, పుతే:27-8-1986, ఉదయం 6.51, కాకినాడ, నక్షరం:కృత్తిక, ఎత్తు:5.10, విద్య:బి.టెక్, సియస్, యఫ్.యం.యస్. ఉద్యోగం:యుయస్.ఎ, లో సాఫ్ట్వేర్ ఇంజనీర్, కావి:శాఖ/ఉపశాఖలు, తగిన సంబంధం, మంచి ఆందం ఉండాలి, **కాంటాక్టు:**తండ్రి టి.జి.భాస్కర్, యం.ఇ, హైదరాబాద్, ఫోన్:040-27100425, సెల్:9704322252.

**11.**ఆ.ని., కౌడిన్యస **(డైవర్సీ),** వేములపాటి ఉమాపతి, పుతే:11-6-1971, నక్షత్రం:పూర్వాషాఢ, ఎత్తు:5.5, విద్య:బి.కాం., యల్.యల్.బి., ఉద్యోగం: అడ్వకేటుగా ప్రాక్టీసు, సొంతిల్లు, మంచి ఆస్తిపాస్తులు, కావి:శాఖ/ఉపశాఖలు,. పిల్లలు లేకుండా ద్వితీయం, డిగ్రీ, గృహిణి, శాఖబేధం లేదు, **కాంటాక్టు:** ఉమాపతిశర్మ, హైదరాబాద్, ఫోన్:040-23046192, సెల్:9963203924.

**12.**వై.కాసులనాడు, కౌశికస, కాసావజ్ఝల వెంకట లక్ష్మీనరసింహమూర్తి, పుతే:7-12-1979, సమయం:ఉదయం 7.15 నక్షత్రం:పునర్వసు 4వ పాదం, ఎత్తు:5.4, విద్య:ఎం.కాం., ఐసిడబ్ల్యూఎ, ఇంటర్, ఉద్యోగం:అకౌంట్స్ ఆఫీసర్, భారతీసిమెంట్, హైదరాబాద్, జీతం:నెలకు 40 వేలు, సొంతిల్లు, నల్గొండ, కావి:డిగ్రీ, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**తండ్రి ఆంజనేయులు, నల్గొండ, సెల్:9160042991.

**13.**ఆ.ని., శ్రీవత్సస, కావూరి రామకృష్ణ, పుతే:2-12-1981, నక్షత్రం:శ్రవణం 1వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.కాం., ఉద్యోగం:టాక్స్ కన్సల్‌టెంట్, సొంత వ్యాపారం, సొంత ఇళ్ళు, ఆస్తిపాస్తులు, కావి:డిగ్రీ, గృహిణి, అదేశాఖ, కాంటాక్టు:తండ్రి నరసింహారావు, జీడిమెట్ల, ఫోన్:040-32499750, సెల్:8500884455, 9700884455.

## వధువులు:

**1.**వై.మూ., భారద్వాజస, డాక్టర్ బోయనపల్లి కౌముది, పుతే:16-9-1987, సమయం:రాత్రి 2.10, కర్నూలు, నక్షత్రం:ఆరుద్ర 3వ పాదం, విద్య: ఎం.బి.బి.ఎస్ యం.డి, అనస్థీషియా, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కావి: డాక్టర్, పిజి., శాఖబేధం లేదు, **కాంటాక్టు:**తండ్రి రాఘవశర్మ, కర్నూలు,

మిగతా 37వ పేజీలో . . .

37వ పేజీ తరువాయి . . .

సెల్:9490552488, 8008959269.

**2.**వై.మూ., హరితస, స్మార్త, పి.నాగప్రవల్లిక, పుతే:12-9-1988, నక్షత్రం:ఉత్తర 3వ పాదం, ఎత్తు:5.5, విద్య:ఎం.టెక్, ఉద్యోగం:హైదరాబాద్, కావి:శాఖ/ఉపశాఖలు, పిజి, తగిన సంబంధం, **కాంటాక్టు:**తండ్రి రామమోహనశాస్త్రి, అనంతపురం, సెల్:7032731920.

**3.**వై.వె., భారాద్వాజస, స్మార్త, తంగెళ్ళ శ్రీవిద్య, పుతే:24-8-1989, సాయంత్రం 4.35, నక్షత్రం:రోహిణి, విద్య:బి.టెక్ (ఇసిఇ), ఎత్తు:5.6, రంగు:ఎరుపు, కావి:అదేశాఖ, బి,టెక్, పిజి, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి సూరిబాబు, కె.శివరామ్ సిమెంట్, కరీంనగర్, ఫోన్: 08728-228866 సెల్:97004318198,

**4.**వై.వె., **(విడో, పిల్లలు లేరు)** భారద్వాజస, కరుణాకరం వాణి, పుతే:13-6-1971, రాత్రి 12.30, జెమిషెడ్పూర్, నక్షత్రం:శ్రవణం,కావి:శాఖ/ఉపశాఖలు/మంచి ఉద్యోగం, ద్వితీయం అయినా ఫరవాలేదు, **కాంటాక్టు:** తండ్రి రామమూర్తి, జీడిమెట్ల, సెల్:8978198305, 9441578292.

**5.**వై.వె., కాశ్యపస, జ్యోస్యుల ప్రశాంతి, పుతే:3-6-1979, సమయం: రాత్రి 12.10, అమలాపురం, నక్షత్రం:పుబ్బ 1వ పాదం, ఎత్తు:5.3, విద్య: బి.ఎ., బి.కాం., కావి:1 రోజు తేడా అయినా ఫరవాలేదు, డిగ్రీ, పీ.జీ, మంచి ఉద్యోగం, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**తండ్రి జి.వి.యస్.యస్. మూర్తి, హైదరాబాద్, ఫోన్:08455-244212, సెల్:9177378876

**6.**ప్ర.శా.ని., కౌశికస, ఉల్లగంట నాగ ఐశ్వర్య, పుతే:1-9-1990, సమయం:ఉదయం 3.15, అద్దంకి, ఎత్తు:5.5, నక్షత్రం:పూర్వాషాఢ 4వ పాదం, రంగు:ఎరుపు, విద్య:బి.టెక్ (ఐటి), ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:నెలకు 30వేలు, కావి: శాఖ/ఉపశాఖలు, సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి నాగేశ్వరరావు, హైదరాబాద్, సెల్:9010157330.

**7.**ప్ర.శా.ని., హరితస, మద్దూరి హరిప్రియ, పుతే:23-1-1991, నక్షత్రం: భరణి, ఎత్తు:5.1, రంగు:ఎరుపు, విద్య:బి.టెక్, జీతం:నెలకు 25వేలు, కావి:శాఖ/ఉపశాఖలు, సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి శ్రీనివాసరావు, బెంగళూరు, తాత: టియస్.మూర్తి, హైదరాబాద్, సెల్:9866902910.

**8.**ఆరామద్రావిడ, కౌండిన్యస, కూచిబొట్ల సాయి మానస, పుతే:19-4-1992, ఎత్తు:5.8, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, సియస్ఇ, యంబిఏ, కావి:పిజి, సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి జి.స్వామి, మునగానంద, సెల్:888 6867939.





**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.**1050/-**మాత్రమే.**3**నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో **3**నెలలు పత్రిక లోను ప్రచురించి,**3**నెలలు పత్రిక పంపబడును.సెల్:**9966250595**

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:......................................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:...................................

చదువు:.........................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:...................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.......................................................................

..................................................................................................................................

పూర్తి చిరునామా::-.......................................................................................................

..................................................................................................................................

ఫోన్:............................సెల్:...................................మీరు యం.ఓ.చేసినతేది:...................

**<u>గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595**,
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325**,**Editor:Oruganti Mallik**



శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆర్యవైశ్య నిత్య అన్న సత్ర బ్రహ్మోత్సవ ఆహ్వానము
H.O. : మార్కాపురం-523 316. Cell : 9440596263, 9440202098
10671001 1604715
Rs. 10,001/-
మీకు సంపూర్ణ జాతకం కావాలా ?
అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316, ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966
యజుర్వేద సంధ్యా వందన సి.డి. లు లభించును.
=130/-
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316, ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/DLGS/2012-2015 Despatch Date : every Month 4th
April 2015 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YVNDL-2/1-1-2014 to 31-12-2016



# శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామివారి దేవస్థానం

## మార్కాపురం. ప్రకాశం జిల్లా.

## దేవస్థాన ఆర్జిత సేవల వివరాలు

| | |
|---|---|
| 1) శాశ్వత పంచామృతాభిషేకము | రూ. 1,516/- |
| 2) శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ఉత్సవము | రూ. 1,516/- |
| 3) శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకం | రూ. 60/- |
| 4) శ్రీ స్వామివారికి సహస్రనామార్చన | రూ. 25/- |
| 5) శ్రీ స్వామివారికి అష్టోత్తర నామార్చన | రూ. 10/- |
| 6) శ్రీ స్వామివారికి కర్పూర హారతి | రూ. 05/- |
| 7) కేశఖండన | రూ. 10/- |
| 8) అన్నప్రాసన, విద్యాభ్యాసము | రూ. 25/- |
| 9) పర్వదినములలో దర్శనము | రూ. 05/- |
| 10) పర్వదినములలో ప్రత్యేక స్పెషల్ దర్శనము | రూ. 10/- |
| 11) వివాహము | రూ. 2500/- |
| 12) విందు కార్యక్రమమునకు (ఒక వైపు) | రూ. 1200/- |

ప్రతి దినము ఉదయం 6 గం॥ల నుండి 12 గం॥ల వరకు, సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు భక్తులకు దర్శన వసతి కలదు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామివారి బ్రహ్మోత్సవములు

**03-04-2015 నుండి 21-4-2015 వరకు**

09-4-2015 గురువారం పొన్న వాహనం 11-4-2015 శనివారం గరుడ వాహనం
10-4-2015 శుక్రవారం హనుమంత వాహనం 12-4-2015 ఆదివారం గజోత్సవం

**13-4-2015 సోమవారం రథోత్సవము**

ఈ బ్రహ్మోత్సవములను భక్తులెల్లరు దర్శించి, ధన్యులు కండి !!

A.V. నారాయణరెడ్డి, B.A.,
మేనేజర్

Edited, Printed, Published & Owned by: Oruganti Mallik 5/57 Sivalayam Street Markapur-523316. Prakasam Dt. Cell: 9440458986
Printed at: Sai sannidhi offset, 5/57 Sivalayam Street Markapur Ph:08596-222325 Editor: ORUGANTI MALLIK